


visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

శుక్రవారం | 12 సెప్టెంబర్ 2025 | విజయవాడ



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.



సంపుటి 18 | సంచిక 322

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం పంచమి మ.1.45 వరకు, భరణి సా.4.33 వరకు, వర్జ్యం తె.3.42 నుంచి 5.12 వరకు
రాహుకాలం మ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.06 వరకు తిరిగి మ.12.23 నుంచి 1.12 వరకు

## భారత్, మారిషస్
# ఒకే కుటుంబం

● ఇకపై లోకల్ కరెన్సీలో వాణిజ్యం ● త్వరలోనే రెండు దేశాల మధ్య వాణిజ్య చర్చలు ● మారిషస్ ప్రధాని నవీన్ చంద్ర రామ్ గులాంతో ప్రధాని మోడీ భేటీ ● వారణాశిలో ఇరు దేశాల ప్రధానులు ద్వైపాక్షిక చర్చలు ● పలు కీలక రంగాల్లో ఇరుదేశాల మధ్య ఒప్పందాలు ● సంపన్నమైన హిందూ మహాసముద్రంకు ఉమ్మడి ప్రాధాన్యం



6లో

భారత్, మారిషస్ రెండు దేశాలే కానీ- వాటి కలలు, గమ్యాలు ఒకటేనని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఇరు దేశాలు కేవలం భాగస్వామ్యులు మాత్రమే కాదని ఒక కుటుంబమని వ్యాఖ్యానించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో మారిషన్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాంతో భేటీ అయిన ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశంలో పలు కీలక రంగాల్లో ఇరుదేశాల మధ్య ఒప్పందాలు జరిగాయి. అనంతరం మాట్లాడిన ప్రధాని మోడీ, మారిషస్ ప్రత్యేక ఆర్థిక మండలి భద్రత, సముద్ర సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి భారత్ కట్టుబడి ఉందని తెలిపారు. స్థానిక కరెన్సీలో వాణిజ్యం చేసేందుకు ఇరుదేశాలు నిర్ణయించాయని చెప్పారు.



6లో

## నేడు సీపీ రాధాకృష్ణన్.. ప్రమాణస్వీకారం

● ఇటీవలి భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నిక ● హాజరు కానున్న ప్రధాని మోడీ ఎన్‌డిఏ పక్ష ముఖ్యనేతలు

ఇటీవల జరిగిన భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారానికి సర్వం సిద్ధమైంది. శుక్రవారం ఉదయం ఉదయం 9.30గంటలకు సీపీ రాధాకృష్ణన్ భారత 15వ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## సమర్ధ నీటి నిర్వహణతోనే
# నీటి భద్రత

● ఈ ఏడాది వర్షాలు తగ్గినా నీటి సమస్య రానివ్వలేదు
● 2 ఏళ్లలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తికావాలి
● ప్రాధాన్యంతో శ్రీశైలం డ్యామ్ రక్షణ పనులు
● భూగర్భ జలాల నమోదుకు 3 నెలల్లో కొత్త సెన్సార్లు
● జలవనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



2లో

రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనూ నీటి ఎద్దడి అనేది తలెత్తకూడదని... అన్ని కాలాల్లోనూ జల వనరులు సమృద్ధిగా లభించేలా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు జలవనరుల శాఖ అధికారులను ఆదేశిం చారు. ఒక ఏడాది వర్షాలు సరిగ్గా లేకపోయినా, ఎగువ రాష్ట్రాల నుంచి వరద జలాలు రాకున్నా ఎలాంటి ఇబ్బంది రాకుండా నీటి నిర్వహణ చేపట్టాలని స్పష్టం చేశారు. గతేడాది ఇదే సమయంతో పోల్చుకుంటే ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదైందని, అయినప్పటికీ ఎక్కడా నీటి సమ్యస్య ఉత్పన్నం కానివ్వలేదని సీఎం అన్నారు. ఇది కేవలం సమర్థ నీటి నిర్వహణతోనే సాధ్యమైందని చెప్పారు.



6లో

## పెండింగ్ బిల్లులపై సుప్రీం తీర్పు రిజర్వ్

గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయంలోపు ఆమోదం తెలపాలనే అంశం



5లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు

డాలర్‌తో పోలిస్తే 33 పైసలు తగ్గి 88.44 వద్ద రూపాయి విలువ

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## హామీలన్నింటిని
# అమలు చేస్తున్నాం

● సూపర్ సిక్స్ సూపర్ హిట్‌గా అమలు ● అనంతపురంలో నిర్వహించిన సభ విజయవంతం ● అక్కసుతో ప్రతి పక్ష పార్టీ విమర్శలు ● ఆపార్టీ కరపత్రాలు వ్రాస్తున్న కథనాల్లో ఏమాత్రం నిజం లేదు ● రాష్ట సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారధి

ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అన్నింటినీ అధికారంలోకి వచ్చిన 16 మాసాల కాల వ్యవధిలోనే సూపర్ హిట్ గా కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరిగిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు.



వివరాలు-2లో

## ఫలించిన మంత్రి
# లోకేశ్ కృషి



2లో

● నేపాల్ నుంచి - ప్రత్యేక విమానంలో సురక్షితంగా రాష్టానికి 144 మంది
● పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ● ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్న కుటుంబాలు

## సూపర్ 6 సూపర్ హిట్‌తో
# జగన్‌కి భయం పట్టుకుంది

● ప్రజలు బుద్ధి చెప్పినా సైకోయిజం మార్చుకోని జగన్ ● యూరియాను బ్లాక్‌లో అమ్మేసిన ఘనత వైసీపీది ● రాజకీయ లబ్ధి కోసమే యూరియాపై అసత్య ప్రచారాలు ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



3లో

సూపర్ హిట్ సభకు అనంతపురానికి వచ్చిన లక్షలాది ప్రజానీకాన్నిచూసి జగన్మోహన్ రెడ్డికి భయం పట్టుకుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎద్దేవా చేశారు. అనంతపురం సభ విజయవంతం అవడంతో అసహనానికి గురైన జగన్ రెడ్డి త్వరలోనే వైసీపీని మూసేయడం ఖాయమని విమర్శించారు. ఈ మేరకు గురువారం నాడు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. యూరియా కొరతపై వైసీపీ నాయకులు హడావిడి చేయడం హాస్యాస్పదమని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

## అంతా ఇంతే!




చెప్పకూడని అంశాలున్నాయేమో సార్

## రేషన్ కార్డుల్లో మార్పులకు
# అక్టోబర్ 31 వరకు గడువు

● రాష్ట్రంలో 96 శాతం కుటుంబాల కార్డులకు ఈకేవైసీ పూర్తి చేశాం ● స్మార్ట్ రేషన్ కార్డులు రానివారికి డిసెంబర్‌లో రిజిస్టర్ పోస్టు ద్వారా అందజేత ● పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



2లో

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెలా 29,796 రేషన్ షాపుల ద్వారా తెల్లరేషన్ కార్డులదారులకు పారదర్శకంగా బియ్యం, తదితర సరుకుల పంపిణీ చేయడం జరుగుతుందని వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ దివ్యాంగుల చట్టాలపై
# అవగాహన కల్పించాలి

● ఆరోగ్య బీమా పథకాలలో వయస్సు పరిమితి తొలగించాలి ● వృద్ధ మహిళలకు ప్రత్యేక రాయితీలు కల్పించి సులభ వడ్డీతో రుణాలు ఇవ్వాలి ● మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



## వాటర్ మేనేజ్‌మెంట్ విధానం
# సత్ఫలితాలను ఇచ్చింది

● ఏపీలో కరువు లేకుండా చేయడమే ప్రభుత్వ ఆశయం ● భూగర్భజలాలు పెరిగాయి ● రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు



3లో

దార్శనికుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాటర్ సెక్యూరిటీ, మేనజ్మెంట్ ఆలోచనవిధానం మంచి సత్ఫలితాలను ఇచ్చిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టుకుని రాష్ట్రంలో కరువు లేకుండా చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుకు అడుగులు వేస్తున్నారన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ జలవనరుల శాఖకు సంబందించిన పలు ప్రాజక్టుల ప్రగతిపై రాష్ట్ర ముఖ్యమంత్రి సమగ్రంగా సమీక్షించి పలు ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు.

“ఏదైనా ముఖ్యమైనది అయినప్పుడు, అవకాశాలు మీకు అనుకూలంగా లేకపోయినా మీరు దానిని చేస్తారు.”

- ఎలోన్ మస్క్



“నాయకత్వాన్ని నిర్వచించడం కష్టం, మరియు మంచి నాయకత్వం మరింత కష్టం. కానీ మీరు భూమి చివరల వరకు ప్రజలు మిమ్మల్ని అనుసరించేలా చేయగలిగితే, మీరు గొప్ప నాయకుడు.”

- ఇంద్రా నూయి



“జీవితం ఎంత కష్టతరంగా అనిపించినా, మీరు చేయగలిగేది మరియు విజయం సాధించడం ఎల్లప్పుడూ ఉంటుంది.”

- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్





# సమర్ధ నీటి నిర్వహణతోనే నీటి భద్రత

● ఈ ఏడాది వర్షాలు తగ్గినా నీటి సమస్య రానివ్వలేదు ● 2 ఏళ్లలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తికావాలి ● ప్రాధాన్యంతో శ్రీశైలం డ్యామ్ రక్షణ పనులు ● భూగర్భ జలాల నమోదుకు 3 నెలల్లో కొత్త సెన్సార్లు ● జలవనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనూ నీటి ఎద్దడి అనేది తలెత్తకూడదని... అన్ని కాలాల్లోనూ జల వనరులు సమృద్ధిగా లభించేలా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ఒక ఏడాది వర్షాలు సరిగ్గా లేకపోయినా, ఎగువ రాష్ట్రాల నుంచి వరద జలాలు రాకున్నా ఎలాంటి ఇబ్బంది రాకుండా నీటి నిర్వహణ చేపట్టాలని స్పష్టం చేశారు. గతేడాది ఇదే సమయంతో పోల్చుకుంటే ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదైందని, అయినప్పటికీ ఎక్కడా నీటి సమస్య ఉత్పన్నం కానివ్వలేదని సీఎం అన్నారు. ఇది కేవలం సమర్ధ నీటి నిర్వహణతోనే సాధ్యమైందని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుత జలాశయాల నిల్వలు, నీటి నిర్వహణ, ప్రాజెక్టుల పురోగతి, భూగర్భజలాలు...తదితర అంశాలపై గురువారం ముఖ్య మంత్రి తన క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

**ప్రస్తుతం 1,031 టీఎంసీల నీటి నిల్వలు :** రాష్ట్రంలో మేజర్, మీడియం, మైనర్ ప్రాజెక్టుల్లో మొత్తం 1,313 టీఎంసీల నీటిని నిల్వ చేసేందుకు వీలుండగా ఇప్పటి వరకు 1,031 టీఎంసీల నీటిని నిల్వ చేయగలిగామని అధికా రులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలోని భారీ, మధ్య, చిన్న తరహా ప్రాజెక్టుల్లో 79 శాతం నీరు నిల్వ ఉందని అన్నారు. సెప్టెంబర్ మొదటివారానికే ఈ స్థాయికి నిండాయని వివరించారు. ఇందులో శ్రీశైలం సహా మేజర్ ప్రాజెక్టుల్లో 89 శాతం మేర, మీడియం జలాశయాలు 57 శాతం, మైనర్ ప్రాజెక్టుల్లో 39 శాతం మేర నీటి నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. సోమశిల, కండలేరు, బ్రహ్మంసాగర్ నింపే విషయంలో సమస్యలను పరిష్కరించాలని సీఎం అన్నారు.

**38,457 చెరువులు నింపేలా చర్యలు :** రాష్ట్రంలో 38,457 చెరువులకు గాను...32,642 చెరు వులను ఇంకా పూర్తిగా నింపాల్సి ఉందని అధికారులు ముఖ్య మంత్రికి వివరించారు. హెచ్ఎన్ఎస్ఎస్ పరిధిలోని 497 చెరువులకు గాను 51 చెరువులు పూర్తిగా నిండాయని అధికారులు తెలిపారు. అన్ని చెరువులు వీలైనంత త్వరగా నింపగలిగితే హెచ్ఎన్ఎస్ఎస్ పరిధిలోని 89,117 ఎకరాలకు సాగునీరు అందించే అవ కాశం ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే రూ.6,518 కోట్ల వ్యయ మయ్యే ప్రాధాన్య ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. దీనిద్వారా 2,81,139 ఎకరాలకు కొత్తగా సాగునీరు ఇవ్వడంతో పాటు, 3,38,326 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం సాధ్యపడు తుందన్నారు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు, బొడ్డేపల్లి రాజగోపాల రావు వంశధార ప్రాజెక్ట్, సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్ట్, తారకరామ తీర్థ సాగరం రిజర్వాయర్ ప్రాజెక్ట్, గాలేరు నగరి సుజల స్రవంతి పనుల పురోగతిపైనా ముఖ్య మంత్రి సమీక్షించారు. గాలేరు నగరి సుజల స్రవంతి 108 కి.మీ. మేర పూర్తి చేసి కడప వరకు నీటిని తీసుకు వెళ్లేలా, పనులు నిలిచిన చోట్ల మళ్లీ టెండర్లు పిలిచి యుద్ధప్రాతిపదికన చేపట్టాలన్నారు. రూ.1,686 కోట్లతో చేపట్టిన శ్రీశైలం డ్యామ్ రక్షణ పనులు, ఎస్కేప్ చానల్ పనులు శరవేగంగా పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలనీ సూచించారు.

**ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి రూ. 2 వేల కోట్లు :** ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ‘ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయండి. ఇందుకోసం ఈ ఏడాది వెయ్యి కోట్లు, వచ్చే ఏడాది మరో వెయ్యి కోట్లు ఇస్తాం. అటు పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్... ఇటు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి.. ఇలా రెండు వైపులా పంపులతో విశాఖ నగ రానికి ఈ ప్రాజెక్టులు విస్తరించాలి. వంశధార, నాగావళి, చంపావతి అనుసంధానం చేస్తూ ఈ ప్రాంతంలోని అన్ని రిజర్వాయర్లు నింపడం ద్వారా ఉత్తరాంధ్రలో వాటర్ నెట్వర్క్ ఏర్పాటు చేయాలి. ఇది ఉత్తరాంధ్ర నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తుంది. ఏలేరు పూర్తిగా నింపాలి.

పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ నుంచి ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి నీటిని తరలించడానికి ఏలేరు ఎంతో కీలకం.’ అని అన్నారు.

**ముందుగా వరికపూడిసేల ఫేజ్ 1 పనులు :** హెడ్ వర్క్స్ మినహా వరికపూడిసెల ఫేజ్ 1లో మిగిలిన అన్ని పనులు పూర్తి చేసి 24,900 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరిచ్చేందుకు సిద్ధం చేయాలని సీఎం అధికారులకు చెప్పారు. అలాగే ఫేజ్ 2 పనులకు సంబంధించి అటవీ, పర్యావరణ అనుమతులు వచ్చే ఏడాది జనవరి నాటికల్లా సాధించాలని ఆదేశించారు. రెండు దశలు పూర్తి చేయడానికి రూ.1,925 కోట్లు వ్యయం కానుండగా, 84,281 ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. గతేడాదికన్నా ఈ ఏడాది రాష్ట్రంలో 1.25 మీటర్ల మేర భూగర్భజలాలు పెరిగాయి.

సెప్టెంబర్ 1వ తేదీ నాటికి సగటు భూగర్భజలాలు 8.43 మీటర్లుగా ఉన్నాయి. భూగర్భజలాలు 8 మీటర్ల కంటే దిగవకు ఉన్న 7,762 గ్రామాల్లో వాటి పెంపునకు ఫామ్ పాండ్స్, చెక్ డ్యామ్‌ల నిర్మాణం వంటి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అలాగే భూగర్భ జలాల సమాచారం రియల్ టైమ్‌లో స్పష్టంగా తెలుసుకునేందుకు వచ్చే 3 నెలల్లో కొత్త సెన్సర్ల ఏర్పాటు పూర్తి చేయాలని నిర్దేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానా యుడుతో పాటు, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఢిల్లీ వెళ్లిన సిఎం చంద్రబాబు

**ఉప రాష్ట్రపతి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొననున్న సిఎం**



అమరావతి:– ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. గన్నవరం విమానాశ్రయం నుంచి గురువారం సాయంత్రం 6.30 గంటలకు ఢిల్లీ వెళ్లారు. నేడు ఢిల్లీలో ఉప రాష్ట్రపతిగా సిపి రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షంగా ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతికి తిరుగు ప్రయాణం అవుతారు.

## భారతదేశపు మొదటి క్వాంటమ్ క్రయోజెనిక్ కంపోనెంట్స్ ఫెసిలిటీ సెంటర్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న అమరావతి క్వాంటమ్ వ్యాలీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక కీలక పెట్టుబడిని ప్రకటించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో జరిగిన సమావేశంలో అంబర్ ఎంటర్‌ప్రైజెస్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ జస్‌బీర్ సింగ్ అమరావతిలో భారతదేశపు మొదటి క్వాంటమ్ క్రయోజెనిక్ కంపోనెంట్స్ సౌకర్యం ఏర్పాటుకు దశలవారీగా ?200 కోట్లు పెట్టుబడి పెట్టడానికి కంపెనీ నిబద్ధత వ్యక్తం చేశారు. అధునాతన క్రయోజెనిక్ పరిష్కారాల అభివృద్ధిని సులభతరం చేయడం ద్వారా భారతదేశపు దేశీయ క్వాంటమ్ హార్డ్‌వేర్ వ్యవస్థను బలపరచడంలో ఈ ప్రతిపాదిత ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది సూపర్ కండక్టింగ్ క్వాంటమ్ కంప్యూటర్‌లకు అవసరమైన సాంకేతికత మరియు భారత ప్రభుత్వ జాతీయ క్వాంటమ్ మిషన్‌లో కీలక ప్రాధాన్యతగా ఉంది. ఈ వ్యూహాత్మక కార్యక్రమం అమరావతిని సాంకేతిక ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మార్చాలన్న లక్ష్యానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ అడుగులు వేస్తుంది. ఈ సందర్భంగా జస్‌బీర్ సింగ్ మాట్లాడుతూ “ఈ ప్రాజెక్ట్ క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యవస్థను నిర్మించే భారతదేశ ప్రయాణంలో పెద్ద ముందడుగుగా నిలుస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఈ లక్ష్యంలో భాగస్వామ్యం అవ్వడం గర్వం మరియు మరింత ఉత్సాహాన్ని ఇస్తుంది. తరువాతి తరం సాంకేతిక పరిజ్ఞానాలలో భారతదేశ నాయకత్వానికి మా వంతు సహకారం అందించడానికి ఎదురుచూస్తున్నాం.” అంబర్ ఎంటర్‌ప్రైజెస్ పెట్టుబడిని స్వాగతిస్తూ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఈ మైలురాయి భవిష్యత్ పరిశ్రమలకు ఆంధ్రప్రదేశ్ ప్రాధాన్య గమ్యస్థానంగా మారడాన్ని మరింత బలపరుస్తుందని పేర్కొన్నారు. జాతీయ క్వాంటమ్ మిషన్ మిషన్ డైరెక్టర్ డాక్టర్ జె.బి.వి. రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొని క్వాంటమ్ సాంకేతిక పరిజ్ఞానాలకు బలమైన దేశీయ సరఫరా గొలుసు నిర్మాణంలో ఈ ముఖ్యమైన అడుగుకు మద్దతు ప్రకటించారు. ఈ ప్రకటనతో యాంబర్ ఎంటర్‌ప్రైజెస్ ఆంధ్రప్రదేశ్ క్వాంటమ్ వ్యాలీ లక్ష్యాలకు మద్దతు ఇస్తున్న ప్రముఖ భాగస్వాముల జాబితాలో చేరింది. ప్రపంచ వేదికపై క్వాంటమ్ రంగంలో భారతదేశ ప్రాధాన్యతను పెంచడం మరియు క్వాంటమ్ సాంకేతిక విప్లవంలో రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలిపింది.

# హామీలన్నింటిని అమలు చేస్తున్నాం

● సూపర్ సిక్స్ సూపర్ హిట్‌గా అమలు ● అనంతపురంలో నిర్వహించిన సభ విజయవంతం ● అక్కసుతో ప్రతి పక్ష పార్టీ విమర్శలు ● ఆపార్టీ కరపత్రాలు వ్రాస్తున్న కథనాల్లో ఏమాత్రం నిజం లేదు ● రాష్ట సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్ధసారథి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అన్నింటినీ అధికారంలోకి వచ్చిన 16 మాసాల కాల వ్యవధిలోనే సూపర్ హిట్ గా కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరిగిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. బుధవారం అనంతపురంలో నిర్వహించిన “సూపర్ సిక్స్ %–% సూపర్ హిట్” సభ విజయవంతం అవ్వడమే కాకుండా సభా ప్రాంగణాన్ని దాటిపోయి దాదాపు 12 కి.మి. వరకు ప్రజలు బారులు తీరి నిల్చుండిపోవడమే ఇందుకు నిదర్శన మన్నారు. అత్యల్ప కావలవ్యవధిలోనే తమ కూటమి ప్రభుత్వం మోగించే విజయదుందుభిని తట్టుకోలేక ప్రధాన ప్రతిపక్ష నాయకులు అక్కస్సుతో చేసే విమర్శలలో ఏమాత్రం నిజం లేదని ఆయన తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉన్న వయస్సును, అనుభవాన్ని గౌరవించకపోగా, వారిపై శాప నార్థాలు పెట్టే విధంగా ప్రధాన ప్రతిపక్ష నాయకులు మాట్లా డటం వారి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని గత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు పర్చకపోగా, అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేయడమే కాకుండా రాష్ట్రం అప్పుల ఊబిలో దింపడం జరిగిందన్నారు. అయితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దడంలోనే నాలుగైదు మాసాలు గడిచిపోయాయని, మిగిలిన ఏడాది కాలంలోనే తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్నింటినీ విజయ వంతంగా అమలు చేయడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం ఏ ఒక్క పింఛన్ ను తొలగించలేదని, గతంలో ఉన్న పింఛన్లనే కొనసాగించిందన్నారు. పింఛన్ల రూపేణా గత ప్రభుత్వం మాసానికి రూ.1400 కోట్లు వెచ్చిస్తే తమ ప్రభుత్వం రూ.2,746 కోట్లను వెచ్చిస్తున్నట్లు తెలిపారు. పింఛన్లు పొందుతూ భర్తను కోల్పోయిన వితంతువులకు వితంతు పింఛ న్లు తమ ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. రైతు భరోసా పథకం క్రింద ప్రతి రైతుకు రూ.13 వేలు ఇస్తామన్న గత ప్రభుత్వం కేవలం రూ.7 వేలు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. అయితే తమ ప్రభుత్వం అన్నదాతా సుఖీభవ పథకం క్రింద ఏడాదికి మూడు విడతల్లో రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని చెప్పి తొలి విడత సొమ్మును దాదాపు 47 లక్షల మంది రైతుల ఖాతాలకు జమచేయడం జరిగిందన్నారు. ఈ రూ.20 వేలులో రూ.14 వేలు రాష్ట్ర వాటాగా ఇస్తుందని, మిగిలిన రూ.6 వేలను కేంద్ర వాటాగా అందజేయడం జరుగుతుందని స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. అమ్మఒడి పథకం క్రింద గత ప్రభుత్వం కుటుంబంలో ఒక్క విద్యార్థికి మాత్రమే ఆర్థిక సహాయాన్ని అందజేస్తే తమ ప్రభుత్వం తల్లికి వందనం పథకం క్రింద కుటుంబంలోని విద్యార్థులు అందరికీ ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుచున్నదన్నారు. ఈ పథకం క్రింద తమ ప్రభుత్వం దాదాపు 67 లక్షల మంది విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందన్నారు. హామీ ఇచ్చిన విధంగా దీపం-2 పథకం క్రింద దాదాపు కోటి మందికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. స్త్రీ శక్తి పథకం క్రింద దాదాపు 2.6 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఈ పథకం క్రింద ప్రతి రోజూ దాదాపు 25 లక్షల మంది మహిళలు ఉచితంగా ఆర్టీసి బస్సుల్లో ప్రయాణం చేయడం జరుగుచున్నదన్నారు. ఇందుకై దాదాపు రూ.2 వేల కోట్లను ప్రభుత్వం భరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పటికే దాదాపు ఆరేడు లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కలిగే పరిస్థితులను కల్పించడం జరిగిందన్నారు. మెగా డిఎస్సీ ద్వారా 16,672 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందన్నారు. అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి ఇప్పటికే దాదాపు 5.50 కోట్ల మంది కి ఆకలి తీర్చడం జరిగిందన్నారు. 2022 లో 17 వైద్య కళాశాలల నిర్మాణాలను రూ.8,480 కోట్లతో ప్రారంభించామని చెప్పు కున్న గత ప్రభుత్వం కేవలం 7 వైద్య కళాశాలల నిర్మాణాలకు సంబందించి మాత్రమే కాంట్రాక్టను కుదుర్చుకోవడం జరిగిందన్నారు. రెండు సంవత్సరాల కాలవ్యవదిలో కేవలం రూ.1282 కోట్లను మాత్రమే ఖర్చు చేయడం జరిగిందని, అందులో కూడా రూ.689 కోట్లను బకాయిలు పెట్టడం జరిగిందన్నారు. ఈ సొమ్మును కూడా నాబార్డు నుండి అప్పుగా పొంది ప్రభుత్వం పై వడ్డీబారాన్ని మోపడం జరిగిందన్నారు. అయితే తమ ప్రభుత్వం 1990 నాటి ఆర్థిక సరళీ కరణ విధానాన్ని అనుసరిస్తూ ప్రభుత్వంపై, ప్రజలపై, విద్యార్థులపై ఎటు వంటి వడ్డీ బారం లేకుండా పిపిపి విధానంలో ఈ వైద్య కళాశాలల నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం క్రింద కేవలం 4.50 కోట్లకు మాత్రమే ఆరోగ్య సేవలు అందజేస్తే తమ ప్రభుత్వం ఎన్.టి.ఆర్.వైద్య సేవ పథకం క్రింద దాదాపు 5.10 కోట్లుకు పైబడి ఉచితంగా వైద్య సేవలను అందజేయడం జరుగుచున్నదన్నారు. అదే విధంగా వేట నిషేదిత సమయంలో మత్స్యకారులకు గత ప్రభుత్వం రూ.10 వేలు ఇస్తే తమ ప్రభుత్వం రూ.20 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం నాయీ బ్రహ్మణులకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేస్తే తమ ప్రభుత్వం రూ.25 వేలుతో పాటు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను అందజేయడం జరుగుచున్నదన్నారు. నేతన్న నేస్తం క్రింద చేనేత కార్మికులకు గత ప్రభుత్వం రూ.20 వేలు ఇస్తే తమ ప్రభుత్వం రూ.24 వేలు ఇవ్వడమే కాకుండా చేతి మగ్గాలకు 200 యూనిట్లు, పవర్ లూమ్ లకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందజేయడం జరుగుచున్నదన్నారు. గౌడ కులస్తులకు బార్స్, వైన్ షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని మంత్రి తెలిపారు.

## ఫలించిన మంత్రి లోకేశ్ కృషి



విశాఖపట్నం బ్యూరో ప్రతినిధి : నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు మంత్రి నారా లోకేశ్ చేస్తున్న కృషి ఫలించింది. నేపాల్ నుంచి పలువురు యాత్రికులను సురక్షితంగా రాష్ట్రానికి తరలించారు. ఈ రోజు ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానం 144 మందిని తీసుకుని నేపాల్ నుంచి ఏపీకీ చేరుకుంది. ఆ విమానం విశాఖలో 104 మందిని దించి, ఆ తర్వాత మిగిలిన 40 మందిని తిరుపతి విమానాశ్రయానికి చేర్చనున్నట్లు అధికారులు తెలిపారు. అందుబాటులో ఉన్న కూటమి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా విమానాశ్రయాలకు వెళ్లి రాష్ట్ర వాసులకు స్వాగతం పలకాలని మంత్రి లోకేశ్ సూచించారు. విశాఖ, తిరుపతి చేరుకున్న యాత్రికులను వారి స్వస్థలాలకు చేర్చే బాధ్యతను కూటమి ఎమ్మెల్యేలకు అప్పగించారు. వాహనాలు, ఇతర సదుపాయాలను సమకూర్చాలని మంత్రి ఆదేశించారు. సిమికోట్‌లో చిక్కుకున్న 12 మందిని ప్రత్యేక విమానంలో అధికారులు ఉత్తర్‌ప్రదేశ్ సరిహద్దు సమీపంలో ఉన్న నేపాల్ గంజ్ ఎయిర్‌పోర్ట్‌కు తరలించారు. అక్కడి నుంచి ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల్లో లఖ్‌నవూ చేరుకోనున్నారు. లఖ్‌నవూ నుంచి హైదరాబాద్‌కు విమానంలో తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మంత్రి నారా లోకేశ్ చొరవతో నేపాల్లోని పోఖ్రాలో చిక్కుకున్న 10 మంది తెలుగు పౌరులు ప్రత్యేక విమానంలో కాఠ్‌మాండూ బయలుదేరినట్లు అధికారులు తెలిపారు. వారంతా కాఠ్‌మాండూ నుంచి విశాఖ బయలుదేరే ఇండిగో విమానంలో రాష్ట్రానికి చేరుకున్నారు. నేపాల్ నుంచి సురక్షితంగా స్వరాష్ట్రానికి - 144 మందితో ఏపీకి చేరుకోనున్న విమానం కాఠ్‌మండూ సమీపంలో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడానికి అధికారులతో సమన్వయం చేసి లోకేశ్ ప్రత్యేక విమానం ఏర్పాటు చేశారు. నేపాల్‌లో చిక్కుకున్న వారు రాష్ట్రానికి సురక్షితంగా తిరిగివచ్చి ఇళ్లకు చేరే వరకూ సంబంధిత అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించిన విషయం తెలిసిందే. నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై మంత్రి నారా లోకేశ్ రెండో రోజులు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్ నుంచి సహచర మంత్రులు వంగలపూడి అనిత, కందుల దుర్గేష్‌తో కలిసి అధికారులతో వివిధ అంశాలపై చర్చించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని లోకేశ్ మంత్రులను, సంబంధిత అధికారులను ఆదేశించారు. సీఎం అభినందనలు : నేపాల్లో చిక్కుకున్న తెలుగు ప్రజలను రక్షించే పని విజయవంతంగా పూర్తయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. వారిని వారి కుటుంబాలతో క్షేమంగా కలిపారని తెలిసి సంతోషంగా ఉందన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం సత్వర వేగవంతమైన సహాయాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నారా లోకేశ్ నేతృత్వంలో అనిత, దుర్గేష్లతో కూడిన బృందం ఆర్టీజీఎస్ కేంద్రంగా ఏపీ భవన్ను సమన్వయం చేస్తూ చేసిన కృషిని అభినందించారు. మన ప్రజలు సురక్షితంగా తిరిగి వచ్చేలా చూడటంలో వారి అవిశ్రాంత ప్రయత్నం, సత్వర స్పందన ప్రశంసనీయమని అన్నారు.

# రేషన్ కార్డుల్లో మార్పులకు అక్టోబర్ 31 వరకు అవకాశం

● రాష్ట్రంలో 96 శాతం కుటుంబాల కార్డులకు ఈకేవైసీ పూర్తి చేశాం ● స్మార్ట్ రేషన్ కార్డులు రానివారికి డిసెంబర్‌లో రిజిస్టర్ పోస్టు ద్వారా అందజేత ● నాదెండ్ల మనోహర్, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెలా 29,796 రేషన్ షాపుల ద్వారా తెల్లరేషన్ కార్డులదారులకు పారదర్శకంగా బియ్యం, తదితర సరుకుల పంపిణీ చేయడం జరుగుతుందని వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కానూరులోని సివిల్ సప్లైస్ భవన్ లో గురువారం పాత్రికేయుల సమావేశంలో వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ నూతన సాంకేతికతతో క్యూర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులను కొన్ని చోట్ల 85 శాతం, మరికొన్ని చోట్ల 95 శాతం షెడ్యూల్ లో పేర్కొన్న ఆయా జిల్లాల్లో రేషన్ షాపులు వద్ద, గ్రామ, వార్డు సచివాలయాల్లో అంది ంచడం జరిగిందన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా వృద్ధులకు ఇళ్లకు వెళ్లి ఇస్తున్నామన్నారు. నాలుగు దశల్లో 1 కోటీ 45 లక్షల స్మార్ట్ కార్డుల పంపిణీ ఆయా రేషన్ కార్డుల దుకాణాల వద్ద, గ్రామ, వార్డు సచివాలయాల వద్ద పంపిణీ చేస్తున్నా మన్నారు. రెండు విడతలుగా ప్రజలకు ఈకెవైసీ ఆధారంగా ఈ కార్డులు అందిస్తు న్నామన్నారు. దేశంలోనే 96.5 శాతం ఈకైవైసి చేసిన ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. ఈనెల 15 నుంచి అన్ని జిల్లాల్లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ జరుగు తుందన్నారు. స్మార్ట్ కార్డుల్లో కొన్ని చోట్ల తప్పులు ఉన్నట్లు మా దృష్టికి వచ్చాయని, అయితే ఈకెవైసీ, ఆధార్ ఆధారంగా మేము కార్డులను ముద్రించామని, పేర్ల మార్పు, చిరునామాల మార్పులు చేసుకోకపోవడం వల్లే ఈ తప్పులు జరిగినట్లు సమాచారం ఉందన్నారు. పోర్టబులిటీ ఉన్నందున సరుకులు ఏ రేషన్ షాపు నుంచైనా తీసుకునే అవకాశం ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటిం టికీ వెళ్లి ఇప్పుడు కార్డులు ప్రజలకు అందిస్తున్నారన్నారు. రేషన్ కార్డులో మార్పులు చేయాల్సి వస్తే.. సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందన్నారు. అక్టోబర్ 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ సదుపాయం అందుబాటులో ఉంటుం దన్నారు. వచ్చే వారం నుంచి మన మిత్ర యాప్‌లో కూడా కార్డులో మార్పులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రేషన్ షాపులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయనుకుంటే ఆయా షాపు వద్ద ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ ను మీ ఫోన్ లో స్కాన్ చేసి, అక్కడ మీకు కలిగిన ఇబ్బందిని తెలియచేయవచ్చన్నారు. నవంబర్ 1 వ తేదీ నుంచి నామినల్ ఫీజు రూ. 35 చెల్లిస్తే కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పోస్టల్ శాఖ ద్వారా రిజిస్టర్ పోస్టులోఇంటికి పంపిస్తున్నామన్నారు. మూడు నెలలు వరుసగా రేషన్ తీసుకోకుంటే రేషన్ కార్డు రద్దు అవుతుందని కాని ఆ తర్వాత సచివాలయాలకు వెళ్లి సరైన సమాచారం ఇస్తే... మళ్లీ రేషన్ కార్డు యాక్టివేట్ అవుతుం దన్నారు. 890 కార్డులు రద్దుకు సంబంధించి మాకు దరఖాస్తులు వచ్చాయని, స్థానిక తహశీల్దారు దీనిపై పరిశీలన చేసిన తర్వాత అర్హత ఉంటే మళ్లీ కార్డులు పునరుద్దరిస్తామన్నారు. రాష్ట్రంలో 4.42 కోట్ల మందికి ప్రతి నెలా రేషన్ ను సరఫరా చేస్తున్నామన్నారు. ఉచిత గ్యాస్ మూడో విడతలో ఉన్నామన్నారు. 97.59 లక్షల మందికి తొలి విడతలో దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్లు అందించామన్నారు. రైస్ కార్డు ఉన్న అందరినీ అనుసంధానం చేసి.. దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ అందించామన్నారు. గిరిజన ప్రాంతాల్లో 5 కేజీల సిలిండర్ నుంచి 14.5 కేజీల సిలిండర్లను అందిస్తున్నామన్నారు. మొదటి, రెండో విడతకు మనకు కొత్తగా రెండు లక్షల గ్యాస్ కనెక్షన్ లు పెరిగాయన్నారు. స్మార్ట్ కార్డులో ఉన్న క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే వారి వివరాలు వస్తాయన్నారు. వైట్ కార్డు ఉన్న అందరికీ ప్రభుత్వం అమలు చేసే పథకాలు స్మార్ట్ రేషన్ కార్డుకు కూడా వర్తిస్తాయన్నారు. సామాన్యుడిని ఆదుకునే విధంగా నిజాయితీతో పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలియజేసిన విధంగా పనిచేస్తున్నామన్నారు.

## ఏపీలో 11 మంది ఐఎఫ్‌ఎస్ అధికారుల బదిలీలు

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : రాష్ట్రంలో 11 మంది ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ అయ్యాయి. వివరాలు అధికారులు వెల్లడించారు.

పర్యావరణ అభివృద్ధి కార్పొరేషన్ ఎండీగా రాజేంద్రప్రసాద్ ను. నియమించారు.

అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఎండీగా ఎస్.ఎస్.శ్రీధర్,

ఏపీ కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శిగా శర్వణన్,

అటవీ అభివృద్ధి కార్పొరేషన్ రీజనల్ మేనేజర్‌గా శ్రీకాంతనాథరెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీశైలం ప్రాజెక్ట్ టైగర్ సర్కిల్ ఫీల్డ్ డైరెక్టర్‌గా విజయ్‌కుమార్, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ కర్నూలు సర్కిల్‌గా బి.వి.ఎ.కృష్ణమూర్తి ని నియమించారు. సిల్వి కల్చరిస్ట్ బయోటెక్నాలజీ రీసెర్చ్ సెంటర్ అధికారిణిగా బబితడిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్గా జి.జి.నరేంద్రన్,

తిరుపతి డీఎఫ్‌వోగా వి.సాయిబాబా – ఆత్మకూరు అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా విఘ్నేష్‌అప్పావో – నెల్లూరు అభివృద్ధి కార్పొరేషన్ రీజనల్ మేనేజర్‌గా పి.వివేక్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తరం జారీ చేసింది. ఈ ఉత్తర్వులు వెంటనే అమల్లోకి వస్తాయని అధికారులు తెలిపారు. కొత్త నియామకాలతో అటవీ శాఖ పనితీరులో మరింత చురుకుదనం రావచ్చని అధికారులు భావిస్తున్నారు.

# ఎస్సీ, ఎస్టీ దివ్యాంగుల చట్టాలపై అన్ని విద్యాసంస్థల్లో అవగాహన కల్పించాలి



● ఆరోగ్య బీమా పథకాలలో వయస్సు పరిమితి తొలగించాలి ● వృద్ధ మహిళలకు ప్రత్యేక రాయితీలు కల్పించి సులభ వడ్డీతో రుణాలు ఇవ్వాలి ● మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

అమరావతి, సెప్టెంబర్ 11 :లి కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ మంత్రి డా.వీరేంద్ర కుమార్ అధ్యక్షతన వికసిత్ భారత్ 2027 వీడియో కాన్ఫరెన్స్ సమావేశం గురువారం జరిగింది. వెలగపూడి సచివాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్వామి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి స్వామి ఈ క్రింది అంశాలు ప్రస్తావించారు. ఎస్సీ, ఎస్టీ దివ్యాంగుల చట్టాలపై దేశంలోని అన్ని విద్యాసంస్థల్లో అవగాహన కల్పించాలి. ఆరోగ్య బీమా పథకాలలో వయస్సు పరిమితి తొలగించాలి, వయో వందన హెల్త్ ఇన్సూరెన్స్ అర్హత వయస్సును 70 ఏళ్ల నుండి 60 ఏళ్లకు తగ్గించాలి.మహిళా వృద్ధులకు ప్రత్యేక రాయితీలు కల్పించి సులభ వడ్డీతో రుణాలు ఇవ్వాలి. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై పాఠశాలలు, కళాశాలల స్థాయిల్లో విద్యార్థులకు పాఠ్యాంశం ప్రవేశపెట్టాలి.డీ–అడిక్షన్ సెంటర్ల సిబ్బందికి వేతనాలు నేషనల్ హెల్త్ మిషన్ సిబ్బందితో సమానంగా పెంచాలి. పాఠశాలలు, కళాశాలల్లో జెండర్ సెన్సిటైజేషన్ మాడ్యూల్స్ ప్రవేశపెట్టాలి.విద్య, ఉపాధి, వ్యాపారరంగంలో ట్రాన్స్‌జెండర్స్ కి సహాయం అందించాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సమావేశంలో సూచించారు. ఈ సమావేశంలో అన్ని రాష్ట్రాల సాంఘిక సంక్షేమశాఖ మంత్రులు పాల్గొన్నారు.



ఎక్కడో, నమ్మశక్యం కానిది తెలుసుకోవడానికి వేచి ఉంది."
కార్ల్ సాగన్



"ఒకరి మనస్సు దృఢంగా నిర్ణయించబడినప్పుడు, అది భయాన్ని తగ్గిస్తుందని నేను సంవత్సరాలుగా నేర్చుకున్నాను."
రోసా పార్క్స్



"దాన్ని చేయడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గం, దానిని చేయడం."
అమేలియా ఇయర్‌హార్ట్

# ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు

- కేవలం 15 మాసాల్లో రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు ఖరారు
- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్రంలోని ప్రధాన ప్రతి పక్షం ఎన్ని అడ్డంకులు సృష్టించినా సరే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగ అవకాశాలను కల్పించి తీరుతామని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి చెందుచున్నదన్నారు. గత ప్రభుత్వ హయాంలో తిరోగమనంలో ఉన్న పారిశ్రామిక అభివృద్ధి నేడు రాష్ట్ర ముఖ్యమం%తీఅ% నారా చంద్రబాబు నేతృత్వంలో పురోగమనంలో ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రే మన రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్నందున, ఆయన మీద ఉన్న విశ్వాసంతో ప్రభుత్వం ఏర్పడి కేవలం 15 మాసాల కాల వ్యవధిలోనే దాదాపు రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు ఖరారు అయ్యాయన్నారు. అయితే రాష్ట్రంలో జరుగుచున్న పారిశ్రామిక పురోగమనాన్ని ఓర్వలేని ప్రధాన ప్రతి పక్షం తప్పుడు కథనాలతో విషం చిమ్ముతున్నదన్నారు. ఏ పరిశ్రమకు అయినా భూమిని కేటాయించే విషయంలో ప్రభుత్వం ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ ఎన్నో స్థాయిల్లో వెరిఫికేషన్లు అయిన తదుపరి మాత్రమే ఆ భూమికి సేల్ అగ్రిమెంట్ చేయడం జరుగుతుందన్నారు. పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన విషయంలో ప్రభుత్వం నిర్ధేశించిన నిబంధలను నెరవేర్చిన తదుపరే సేల్ డీడ్ చేయడం జరుగుతుందన్నారు. అయితే ఈ ప్రక్రియపై ప్రధాన ప్రతిపక్షానికి ఎటు వంటి అవగాహన లేకుండా ఇపో్కొ, హెచ్.ఎఫ్.సి.ఎల్., ఎలీప్, వారాహి ఆక్వా ఫార్మ మరియు జై కుమార్ సంస్థలకు అడ్డగోలుగా భూములు ఇవ్వడం జరిగిందనే తప్పుడు కథనంతో విషం జిమ్మడం జరిగిందన్నారు. ఇపో్కొ, హెచ్.ఎఫ్.సి.ఎల్., ఎలీప్ సంస్థలకు గతంలోని ఒప్పందాల మేరకే భూములను కేటాయించడం జరిగిందని, వారాహి ఆక్వా ఫార్మ మరియు జై కుమార్ సంస్థలు వారి సొంత



స్థలాల్లో ప్రైవేట్ పార్కుల అభివృద్ధికి అనుమతించడం జరిగిందన్నారు. ఈ భూములతో ఏపిఐఐసి కి ఏమాత్రం సంబంధం లేదన్నారు. ప్రధాన ప్రతి పక్షం అనేది నిర్మాణాత్మకమైన పాత్రను పోషిస్తూ రాష్ట్రాభివృద్ధికి సహకరించాలే కానీ, ఇటు వంటి తప్పుడు కథనాలతో రాష్ట్ర పురోభివృద్ధిని అడ్డుకోవడం సరికాదన్నారు. ప్రధాన ప్రతి పక్షం తమ ప్రవర్తనను మార్చుకోకుండా ఇదే పంధాలో ప్రవర్తిస్తే వచ్చే ఎన్నికల్లో మరింత ఘోర పరాభవానికి గురి కాక తప్పదనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## సూపర్ 6 సూపర్ హిట్‌తో జగన్ రెడ్డికి భయం పట్టుకుంది

- ప్రజలు బుద్ధి చెప్పినా సైకోయిజం మార్చుకోని జగన్
- యూరియాను బ్లాక్‌లో అమ్మేసిన ఘనత వైసీపీది
- రాజకీయ లబ్ధి కోసమే యూరియాపై అసత్య ప్రచారాలు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



అమరావతి: సూపర్ 6 – సూపర్ హిట్ సభకు అనంతపురానికి వచ్చిన లక్షలాది ప్రజానీకాన్నిచూసి జగన్మోహన్ రెడ్డికి భయం పట్టుకుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎద్దేవా చేశారు. అనంతపురం సభ విజయవంతం అవడంతో అసహనానికి గురైన జగన్ రెడ్డి త్వరలోనే వైసీపీని మూసేయడం ఖాయమని విమర్శించారు. ఈ మేరకు గురువారం నాడు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. యూరియా కొరతపై వైసీపీ నాయకులు హడావిడి చేయడం హాస్యాస్పదమని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క అభివృద్ధి పనీ చేయలేదని, ఎవరైనా చేస్తే ఓర్చుకోలేరని తెలిపారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమ దోపిడీ చేయడమే జగన్ లక్ష్యమని, ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించడమే చంద్రబాబు ధ్యేయమని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని జగన్ రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేశారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆరోపించారు. యూరియా కొరత లేకపోయినా వైసీపీ నాయకులు అనవసర రాద్ధాంతాలతో రైతుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. టన్నుల కొద్ది యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్మేసిన చరిత్ర వైకాపా వాళ్లదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను అడ్డుకునేందుకే వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు, డ్రామాలకు తెరలేపారని మంత్రి మండిపడ్డారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని పేర్కొన్నారు.



ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో ఎరువులు,పురుగుల మందులు అమ్మే వ్యాపారస్తులు నిబంధనలు పాటించాలని, వాటిని అతిక్రమిస్తే షాపులు లైసెన్స్ లు రద్దు చేస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరించారు. గురువారం రామచంద్రపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఇటీవల కాలంలో గడ్డి మందు తీసుకుని చనిపోయేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో మంత్రి సుభాష్ ఆందోళన వ్యక్తం చేశారు. పురుగుమందుల చట్టం 1968 ప్రకారం పురుగుల మందు, గడ్డి మందులు కొనుగోలు చేసే రైతులకు బిల్లులు ఇవ్వాలని, అలాగే రైతుల పాసు పుస్తకాలు చూసి మాత్రమే అమ్మకాలు జరపాలని ఆదేశించారు. ఇప్పటికే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్, కాకినాడ జిల్లా కలెక్టర్ లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. గడచిన ఏడాది కాలంలో రామచంద్రపురం నియోజవర్గంలోనూ, ఇతర ప్రాంతాల్లోనూ గడ్డి మందు సేవించి సుమారు 35 మంది మృత్యువాత పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ

# ప్రజల మధ్య .. ప్రజలతోనే ఉంటాం

- ఎరువుల వ్యాపారులు నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించం
- నిబంధనలు అతిక్రమిస్తే షాపులు లైసెన్స్ రద్దు ఖాయం
- దసరాకు ఆటో కార్మికులకు రూ.15 వేలు
- అధికారులకు మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాలు

పరిణామాల వల్ల విలువైన మనిషి ప్రాణాలతో పాటు, ఆయా కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని ఉదహరించారు. పాసు బుక్కులు, బిల్లులు లేకుండా అమ్మకాలు చేసిన షాపులపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాపారస్తులు వ్యవసాయ శాఖ అధికారులతో సహకరించాలని కోరారు. వైసీపీ చేస్తున్న ఎరువులు కొరత అంశంపై మంత్రి సుభాష్ స్పందిస్తూ వైసిపి కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ, అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేని తనంతో విష ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గత వైసిపి ప్రభుత్వం కంటే మెరుగ్గా రైతుల కోసం 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంచామన్నారు. వైసీపీలో ఉన్న పేటీఎం బ్యాచ్ సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు గమనించాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సంపూర్ణంగా అమలు చేయడంతో జగన్కు నిద్ర పట్టట్లేదు అని అందుకే అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని దుయ్యబడ్డారు. అధికారం లేదని బెంగతో డీలా పడ్డారని జగన్ కు సానుభూతి వ్యక్తం చేశారు.

**సూపర్ సిక్స్ .. బంపర్ హిట్ :** రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని మంత్రి సుభాష్ ఆనందం వ్యక్తం చేశారు. స్త్రీ శక్తి పథకం అమలు పట్ల మహిళా లోకం సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అనంతపురం జిల్లాలో జరిగిన సభకు విచ్చేసి కూటమి ప్రభుత్వానికి జేజేలు పలికారు అన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా సంక్షేమం,అభివృద్ధి విషయంలో ప్రభుత్వం రాజీ లేకుండా ముందుకు దూసుకుపోతున్నా మన్నారు .

**ఆటో కార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం**

స్త్రీ శక్తి పథకం వల్ల ఇబ్బందులు పడుతున్నామని బాధపడుతున్న ఆటో కార్మికులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. అనంతపురం జిల్లాలో జరిగిన సభలో విజినరీ నాయకుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దసరా పండుగ నాడు ఆటో కార్మికులకు రూ.15 వేలు చొప్పున ఇవ్వనున్నట్టు ప్రకటించారన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని గుర్తు చేశారు. ఈ నిర్ణయంతో ఆటో కార్మికులు కూడా తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.

**సీఎం అంటే.. కామన్‌మ్యాన్‌** సీఎం అంటే గొప్ప పదవి కాదని కామన్ మ్యాన్ ( ఒక సాధారణ మనిషి)లా ఉండాలనే ఆశయంతో సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు మంత్రి సుభాష్. ఒక సాధారణ మనిషిలా ప్రజలతోనే.. ప్రజల మధ్యనే ఉండాలనే ఆయన బాటలో మేమంతా నడుస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో భేరీజు వేసుకుంటూ సువర్ణాంధ్రప్రదేశ్ సాధన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో రేయింబవళ్లు కష్టపడుతున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ కు ప్రజల సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు బొండా వెంకన్న, కొత్తపల్లి మురర్జీ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు భీమవరంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సారధ్యం యాత్ర

- జయప్రదం చేయాలని కేంద్ర మంత్రి వర్మ పిలుపు
- భారీగా బీజేపీ జెండాలు, ఫ్లెక్సీలతో అలంకరణ చేసిన బీజేపీ శ్రేణులు



ఏలూరు, ఉమ్మడి ప.గో. జిల్లా సూర్య బ్యూరో : గోదావరి జిల్లా కేంద్రమైన భీమవరంలో 12వ తేదీ శుక్రవారం జరిగే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సారధ్యం యాత్రను విజయవంతం చేయాలని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భీమవరంలో సారధ్యం యాత్ర ఏర్పాట్ల పైన జిల్లా బిజెపి కార్యాలయంలో నాయకులతో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ చర్చించి పలు సూచనలు ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి మాధవ్ జిల్లా పర్యటనకు వస్తున్నందున పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలివచ్చి ఈ యాత్రను విజయవంతం చేయాలని, ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చూడాలని నాయకులను శ్రీనివాస వర్మ ఆదేశించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, మాజీ అధ్యక్షులు నార్ని తాతాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శలు కలిదిండి వినోద్ వర్మ, తోట గంగరాజు, జిల్లా కోశాధికారి కురెళ్ళ నరసింహారావు, బిజెపి సీనియర్ నాయకులు అల్లూరి సాయి దుర్గరాజు, కాయిత సురేంద్ర, షేక్ మొహద్దిన్ రాజు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.మాధవ్ పర్యటన వివరాలు ు శుక్రవారం ఉదయం 6:30 నుండి 7:30 వరకు ఎస్ సి హెచ్ బి ఆర్ ఎం హైస్కూల్ లో జరుగుతున్న సంఘ శాఖ లో పాల్గొంటారు.

ఉదయం 7:45 నుండి 8:45 వరకు డిఎన్ఆర్ కాలేజీ గ్రౌండ్లో ఛాయ్ పై చర్చ ఉదయం 8:50 నుండి 9:00 వరకు యూత్ క్లబ్ లో పత్రిక విలేకరుల సమావేశం,ఉదయం 9.30 గంటలకు స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసే కార్యక్రమం ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి వెంకట్రామ థియేటర్ రోడ్డు, ప్రకాశం చౌక్, నటరాజ్ థియేటర్ మీదుగా ఆనంద ఇన్ ఫంక్షన్ హాల్ వరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఆధ్వర్యంలో జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చే బిజెపి కార్యకర్తలు, నాయకులతో పాదయాత్రగా భారీ శోభాయాత్ర ఉదయం 11గంటలకు ఆనంద ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం లో పాల్గొంటారు.

# అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన నాగార్జున వర్సిటీ

- స్వర్ణోత్సవ లోగో ఆవిష్కరణ
- ఘనంగా జరిగిన 49వ వ్యవస్థాపక దినోత్సవం

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిశోధనలో అగ్రగామిగా, అత్యుత్తమ మౌళిక సదుపాయాలతో అంతర్జాతీయంగా గుర్తింపు పొందడంలో మాజీ ఉపకులపతుల కృషి ఫలించింది. 49 వ వ్యవస్థాపన దినోత్సవ వేడుకకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన మాజీ ఉపకులపతుల మధుర అనుభవాలను పంచుకున్నారు. వర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం అనిప్రొఫెసర్ డి రామకోటయ్య అన్నారు.విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ప్రభుత్వాల ప్రోత్సాహం అవసరం. ఉప కులపతి పదవి ఎన్నో సవాళ్లతో కూడుకొని ఉన్నది. అది అలంకారప్రాయం కాదు. తాను తీసుకువచ్చిన ఆర్థిక స్థిరత్వం ఫలితాలు నేడు కనిపిస్తున్నాయి. తన హయాంలో పెన్షన్ నిధి రూ 10 కోట్ల నుండి రూ 50 కోట్లకు పెరిగిందని వెల్లడించారు.యూనివర్సిటీ సొంత భూమిని కాపాడేందుకు తాను కృషి చేశాననిప్రొఫెసర్ సివి రాఘవులు చెప్పారు యూనివర్సిటీ సొంత భూమిని కాపాడటానికి తగిన చర్యలు తీసుకున్నాను. సంబంధిత డాక్యుమెంట్లను తెప్పించి వాటి ఆధారంగా, ప్రాంగణం చుట్టూ రక్షణ గోడను ఏర్పాటు చేశామన్నారు. గో గ్రీన్ మూమెంట్ ద్వారా 180 ఎకరాలలో మొక్కలు నటించినట్లు చెప్పారు. ప్రభుత్వం నుండి రూ 30 లక్షలు గ్రాంట్ తెచ్చి మొక్కలు నాటినట్లు వెల్లడించారు తన హయాంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చాం. దూరవిద్య కేంద్రం ఏర్పాటు ద్వారా వర్సిటీ ఆర్థిక పరిపుష్టికి దోహద పడింది. విద్యా విధానంలో వార్షిక పరీక్షల నుండి సెమిస్టర్ పరీక్షల విధానం ఆనాడే ప్రారంభమైంది. మొదటిసారిగా నాక్ బి ప్లస్ ప్లస్ గ్రేడ్ సాధించాం. అని ప్రొఫెసర్ ఎల్ వేణుగోపాల్ రెడ్డి చెప్పారు.జాతీయ అత్యుత్తమ విశ్వవిద్యాలయాల సరసన నాగార్జున వర్సిటీ చేరిందనిప్రొఫెసర్ వి బాల మోహన్ దాస్ అన్నారు దేశంలో 400 యూనివర్సిటీలు సందర్శించాను. అందమైన కట్టడాలు, రూపకల్పన అంశంలో జాతీయ అత్యుత్తమ విశ్వవిద్యాలయాల సరసన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నిలిచింది. విశ్వవిద్యాలయాల లో రాజకీయాలకు ఎట్టి పరిస్థితులలో తావు ఉండకూడదు.తన హయాంలో అవినీతికి తావు లేకుండా నాణ్యమైన భవన నిర్మాణాలు జరిగాయని చెప్పారు సంపద సృష్టికి దూర విద్య కేంద్రం ప్రయోజనకరంగా ఉందని-ప్రొఫెసర్ వై ఆర్ హరగోపాల్ రెడ్డి అన్నారు వర్సిటీ ఆర్థిక స్వయం సమృద్ధికి, సంపద సృష్టికి దూరవిద్య కేంద్రం ఎంతో ఉపయోగపడింది. తన హయాంలో దూరవిద్య కోర్సులకు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఆమోదం లభించింది. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో అనుబంధ కళాశాలల సహకారం విలువైనది. మెగా డీఎస్సీ మాదిరిగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న



బోధన పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.నోబెల్ గ్రహీతలను విద్యార్థులకు పరిచయం చేయాలని ప్రొఫెసర్ ఏ రాజేంద్రప్రసాద్ సూచించారు విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవాలలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న నోబెల్ అవార్డు గ్రహీతలను పిలిపించి విద్యార్థులకు పరిచయం చేయాలి. తన హయాంలో క్రీడలకు పెద్ద పేట వేసాం. రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహంతో ససింథటిక్ ట్రాక్ నిర్మాణం ద్వారా క్రీడాకారులకు అంతర్జాతీయ సదుపాయాలు కల్పించినట్లు అయింది. క్రీడారంగా ప్రముఖులు పి టి ఉష, కరణం మల్లేశ్వరి, గోపీచంద్ లాంటి విశ్వవిద్యాలయం సందర్శించి విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు.

## రాష్ట్రంలో 12 మంది కలెక్టర్ల బదిలీ

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ రాష్ట్రంలో 12 జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం బదిలీ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలం నుండి కలెక్టర్లను బదిలీ చేస్తారని విషయం తెరపైకి వచ్చింది. సుదీర్ఘ కసరత్తు చేసిన అనంతరం ప్రభుత్వం 12 మందిని బదిలీ చేసింది వివరాల్లో ఉన్నాయి పార్వతీపురంమన్యం – ప్రభాకర్ రెడ్డి.,విజయనగరం – రామసుందర్ రెడ్డి.ఈస్ట్ గోదావరి – కీర్తి చేకూరి గుంటూరు – తమీమ్ అన్సారియా,పల్నాడు – కృతిక శుక్లా,బాపట్ల – వినోద్ కుమార్ప్రకాశం – రాజా బాబునెల్లూరు – హిమాన్షు శుక్లాఅన్నమయ్య – నిషాంత్ కుమార్కర్నూలు – డాక్టర్ ఎ సిరిఅనంతపురం –ఓ.ఆనంద్.సత్య సాయి – శ్యాంప్రసాద్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిపై వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం.నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2019–24 మధ్య ఐదేళ్ల పాలనలో రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరిలా తయారైందని, ఈ దుస్థితిని ప్రజలు అనుభవించారని వ్యాఖ్యానించారు. జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు ప్రతిపక్ష హోదా ఇవ్వమని అడుగుతున్నారని, కానీ ఆ హోదా తాము ఇచ్చేది కాదని, అది ప్రజలు ఇచ్చేదని స్పష్టం చేశారు. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీ డిపాజిట్లు కోల్పోయిన తర్వాత జగన్ పిచ్చి మరింత ముదిరిందని, అందుకే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. వారంలో ఒకరోజు వచ్చి పూర్తిగా అబద్ధాలు చెప్పి, మళ్లీ బెంగళూరు వెళ్లిపోతున్నారని, 16 నెలలుగా ఇదే కొనసాగుతోందని అన్నారు. ఈ అబద్ధాలను నమ్మి ప్రజలు మళ్లీ మోసపోకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం తరపున వాస్తవాలను తెలియజేస్తున్నామని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి నిన్న మీడియా సమావేశంలో వైద్య కళాశాలలు, రైతుల సమస్యలపై మాట్లాడారని అయితే ఈ రెండింటిపైనా ఆయనకు కనీస అవగాహన లేదని మండిపడ్డారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్కు లేదని, ఆయన పాలనలో ఎవరైనా బయటికి వచ్చి మాట్లాడే అవకాశం ఇచ్చారా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం వచ్చాక ఒక్క రైతు కూడా రోడ్లమీదికి రాలేదని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని, ఇది విడ్డూరంగా ఉందని అన్నారు. యూరియా సమస్యపై జగన్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని తీవ్రంగా ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం యూరియా వాడకాన్ని తగ్గించాలని నిర్ణయించిన తర్వాత రైతులు ఆందోళన చెందారని దీనికి తోడు కొన్ని ఫేక్ మీడియా ఛానెళ్లు, పత్రికలు యూరియా దొరకడం లేదని దుష్ప్రచారం చేశాయని అన్నారు. అలాగే కొన్ని జిల్లాల్లో అకాల వర్షాల వల్ల, మరికొన్ని జిల్లాల్లో ముందుగా వర్షాలు రావడంతో యూరియాకు డిమాండ్ పెరిగిందని, దీనివల్లే ఒకటి రెండు వారాలు సమస్య ఏర్పడిందని వివరించారు. ఈ సమస్యను భూతద్దంలో చూపించి రైతులు అల్లాడిపోతున్నారని జగన్

# అన్నదాతను నిండా ముంచి... నేడు నీతులా?

- ప్రతిపక్ష హోదా కూడా లేని జగనా మాట్లాడేది
- నీ అబద్ధాలను నమ్మి ఎవరూ మోసపోరు
- నైతిక హక్కు గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శ

నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని విమర్శించారు.జగన్ సాక్షి పత్రికలో ప్రచురించిన తప్పుడు ఫోటోలు, వీడియోలు చూపిస్తూ రాష్ట్ర రైతులను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఈ ప్రయత్నాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఖరీఫ్ సీజన్కు 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ప్రభుత్వం ముందు జాగ్రత్తగా 7.19 లక్షల మెట్రిక్ టన్నులు నిల్వ చేసిందని తెలిపారు. ఇప్పటివరకు 6.41 లక్షల మెట్రిక్ టన్నులు రైతులకు సరఫరా చేశామని ఇంకా 78 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ ఉందని చెప్పారు. సెప్టెంబర్ 22 నాటికి మరో 55,115 మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి వస్తున్నాయని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి బతుకే అవినీతి, నీ పార్టీ అవినీతి అంటూ విమర్శలు గుప్పించారు. యూరియాలో రూ.250 కోట్ల అవినీతి జరిగిందని జగన్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని, రైతులకు ఇచ్చే దానిపై ఎవరైనా అవినీతి చేస్తారా అని ప్రశ్నించారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 70% యూరియా మార్క్ఫెడ్ ద్వారా, 30% ప్రైవేటు డీలర్ల ద్వారా పంపిణీ చేస్తున్నామని, ఎక్కడా అధిక ధరలు వసూలు చేయడం లేదని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం అనేక సమస్యలను ఎదుర్కొంటోందని, అయినప్పటికీ తమ ప్రభుత్వం వాటిని అధిగమించడానికి కృషి చేస్తోందని వివరించారు. మిర్చి, కొబ్బరి, నల్లబార్లీ, టమోటా, ఉల్లి వంటి పంటలకు ధరలు తగ్గినప్పుడు తమ ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో మామిడి ధర తగ్గితే ఒక్క మామిడి కాయైనా కొన్నావా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ఉండి కూడా ఉల్లి ధరలు పడిపోయినప్పుడు కనీసం సమీక్ష కూడా చేయని జగన్, నిత్యం ప్రజల గురించి, రైతుల గురించి పనిచేస్తున్న తమ ప్రభుత్వాన్ని విమర్శించడం దౌర్భాగ్యమని అన్నారు.జగన్ మెడికల్ కాలేజీలకు పునాదులు వేసి వెళ్లారని, కానీ వాటి నిర్మాణాలు పూర్తి చేయలేదని విమర్శించారు. ఇప్పుడు తాము పీపీపీ (పబ్లిక్–ప్రైవేట్ పార్ట్నర్షిప్) మోడల్లో వాటిని పూర్తి చేయాలని ప్రయత్నిస్తే అధికారంలోకి వస్తే రద్దు చేస్తానని జగన్ బెదిరిస్తున్నారని అన్నారు. పీపీపీ మోడల్లో 50% సీట్లు ప్రభుత్వానికి ఉంటాయని, అయినా జగన్కు ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు. అలాగే నేపాల్లో చిక్కుకున్న తెలుగువారిని రక్షించడానికి యువ నాయకుడు నారా లోకేష్ చేస్తున్న కృషిని అచ్చెన్నాయుడు అభినందించారు. సూపర్ సిక్స్ సభకు ముఖ్య అతిథిగా వెళ్లాల్సిన లోకేష్, తెలుగువారిని రక్షించడమే తన బాధ్యతగా భావించి ఇక్కడే ఉండి నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. ఇదే నిజమైన నాయకత్వమని, కేవలం అధికారం ఉంటేనే పనిచేస్తాననే ఆలోచన సరైంది కాదని జగన్ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఉత్తరాఖండ్లో వరదల సమయంలో నాటి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారు మానవతా దృక్పథంతో వ్యవహరించిన తీరును ప్రశంసించారు. అయితే ఈ రెండింటిపైనా ఆయనకు కనీస అవగాహన లేదని మండిపడ్డారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్కు లేదని, ఆయన పాలనలో ఎవరైనా బయటికి వచ్చి మాట్లాడే అవకాశం ఇచ్చారా అని ప్రశ్నించారు. చేయడం లేదని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం అనేక సమస్యలను ఎదుర్కొంటోందని, అయినప్పటికీ తమ ప్రభుత్వం వాటిని అధిగమించడానికి కృషి చేస్తోందని వివరించారు. మిర్చి, కొబ్బరి, నల్లబార్లీ, టమోటా, ఉల్లి వంటి పంటలకు ధరలు తగ్గినప్పుడు తమ ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని తెలిపారు.మా ప్రభుత్వం వచ్చాక ఒక్క రైతు కూడా రోడ్లమీదికి రాలేదని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని, ఇది విడ్డూరంగా ఉందని అన్నారు.ఆ సమయంలో చంద్రబాబు గారు తమ చేతిలో ఒక్క పైసా కూడా లేకపోయినా ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఉత్తరాఖండ్లో చిక్కుకుపోయిన తెలుగువారిని రక్షించాలని దృఢ సంకల్పం తీసుకున్నారని తెలిపారు.ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ఉండి కూడా ఉల్లి ధరలు పడిపోయినప్పుడు కనీసం సమీక్ష కూడా చేయని జగన్, నిత్యం ప్రజల గురించి, రైతుల గురించి పనిచేస్తున్న తమ ప్రభుత్వాన్ని విమర్శించడం దౌర్భాగ్యమని అన్నారు.జగన్ మెడికల్ కాలేజీలకు పునాదులు వేసి వెళ్లారని, కానీ వాటి నిర్మాణాలు పూర్తి చేయలేదని విమర్శించారు. ఇప్పుడు తాము పీపీపీ (పబ్లిక్–ప్రైవేట్ పార్ట్నర్షిప్) మోడల్లో వాటిని పూర్తి చేయాలని ప్రయత్నిస్తే అధికారంలోకి వస్తే రద్దు చేస్తానని జగన్ బెదిరిస్తున్నారని అన్నారు. పీపీపీ మోడల్లో 50% సీట్లు ప్రభుత్వానికి ఉంటాయని, అయినా జగన్కు ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు. అలాగే నేపాల్లో చిక్కుకున్న తెలుగువారిని రక్షించడానికి యువ నాయకుడు నారా లోకేష్ చేస్తున్న కృషిని అచ్చెన్నాయుడు అభినందించారు. సూపర్ సిక్స్ సభకు పది మందితో కూడిన బృందాన్ని ఏర్పాటు చేసి వారిని ఉత్తరాఖండ్కు పంపి, అక్కడ చిక్కుకున్న తెలుగువారిని సొంత డబ్బులతో విమానాల్లో సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఇది నాయకత్వానికి అసలైన నిదర్శనం అని కేవలం అధికారం ఉన్నప్పుడే కాకుండా, ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడమే నిజమైన నాయకుడి లక్షణమని అన్నారు. గత ఎన్నికల్లో 11 ఎమ్మెల్యేలు మాత్రమే గెలిచి ప్రజలు ఇచ్చిన తీర్పును జగన్ గౌరవించకుండా, ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని అసెంబ్లీకి రానని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. సెప్టెంబర్ 18 నుంచి అసెంబ్లీ ప్రారంభమవుతుందని, జగన్ వచ్చే ప్రతి మాటకు తాను సమాధానం ఇస్తానని సవాల్ విసిరారు. రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవాలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.

## ఏపీ మద్యం కేసులో సిట్ దర్యాప్తు ముమ్మరం

**జగన్ సన్నిహితుడి కంపెనీల్లో సోదాలు!**



విశాఖపట్నం బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి సన్నిహితుడిగా భావించే నర్రెడ్డి సునీల్ రెడ్డికి చెందిన పది కంపెనీల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. హైదరాబాద్, విశాఖపట్నంలోని ఐదు కార్యాలయాలపై సిట్ బృందాలు విస్తృత తనిఖీలు చేపట్టాయి.హైదరాబాద్లోని బంజారా హిల్స్ రోడ్ నంబర్ 3లోని స్నేహ హౌస్లో సిట్ ప్రధానంగా సోదాలు నిర్వహించింది. అదేవిధంగా బంజారా హిల్స్ రోడ్ నంబర్ 2లోని సాగర్ సొసైటీ, కాటేదాన్–రాజేంద్రనగర్, ఖైరతాబాద్–కమలాపురి కాలనీ ఫేజ్ 1లోని కార్యాలయాల్లో కూడా తనిఖీలు చేపట్టారు.

సూర్య
విజయవాడ
శుక్రవారం
12 సెప్టెంబర్ 2025


## కొత్త ఆర్థిక దిశ!

భారత ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు అన్ని రంగాలలో వేగంగా ముందుకు సాగుతోంది. తాజాగా నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (ఎన్ఎస్ఓ ) విడుదల చేసిన 2025-26 ఆర్థిక సంవత్సరపు తొలి త్రైమాసిక (ఏప్రిల్ – జూన్) జీడిపి గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. కేవలం అంచనాలను దాటడమే కాకుండా, భారతదేశం 7.8% వృద్ధిని నమోదు చేసింది. ఇది గత ఐదు క్వార్టర్స్‌నే అత్యధిక వృద్ధిగా నిలిచింది. ఫిచ్ అనే గ్లోబల్ క్రెడిట్ రేటింగ్ సంస్థ కూడా ఇటీవల తన అంచనాను సవరించింది. ముందుగా 6.5% అని చెప్పినా, ఇప్పుడు 6.9% వృద్ధి ఉంటుందని అంచనా వేసింది. ఇది భారత ఆర్థిక వ్యవస్థ బలాన్ని, వేగాన్ని ప్రపంచానికి చూపిస్తుంది. భారత జీడిపి ప్రస్తుత ధరల వద్ద మొదటి క్వార్టర్ లో లో ?47.89 లక్షల కోట్లు కాగా, గత ఏడాది ఇదే సమయంలో ఇది ?44.42 లక్షల కోట్లు మాత్రమే. అంటే ఒక సంవత్సరంలోనే 7.8% పెరుగుదల సాధించాం. నామినల్ జీడిపి 8.8% పెరిగి ?86.05 లక్షల కోట్లకు చేరింది. ఇదే సమయంలో గ్రాస్ వ్యాల్యూ యాడెడ్ 7.6% పెరిగి ?44.64 లక్షల కోట్లకు చేరింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మొదటి త్రైమాసికం బలమైన వృద్ధిని చూపింది. రెండవ త్రైమాసికం (జూలై %–% సెప్టెంబర్)లో కూడా ఈ ఉత్సాహం కొనసాగుతుందని భావిస్తున్నారు. రెండవ త్రైమాసికంలో వృద్ధి 7%కు సమీపంగా ఉండే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు. సేవల రంగం, తయారీ రంగం, ప్రభుత్వ మౌలిక సదుపాయాల ఖర్చులు ప్రధానంగా వృద్ధిని నడిపిస్తున్నాయి. మూడో త్రైమాసికం (అక్టోబర్ %–% డిసెంబర్)లో పండుగల సీజన్ వినియోగాన్ని మరింత పెంచుతుంది. దీనివల్ల రిటైల్, రవాణా, హాస్పిటాలిటీ రంగాలు పెద్ద ఎత్తున లాభపడతాయి. నాలుగో త్రైమాసికం (జనవరి – మార్చి)లో పెట్టుబడులు, ఎగుమతులు, సర్వీసులు మరింత ఉత్సాహంగా ఉండి, ఆర్థిక వృద్ధి మరింత వేగంగా కొనసాగుతుందని అంచనా. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరం చివరికి 7%కు పైగా వృద్ధి రేటు సాధించే అవకాశం ఉంది. నిపుణుల అంచనా ప్రకారం, 2026-27 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం వృద్ధి రేటు 7.5% నుండి 7.9% వరకు ఉండే అవకాశం ఉంది. ప్రభుత్వం చేస్తున్న మౌలిక సదుపాయాల పెట్టుబడులు, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ ఐ) పథకం వల్ల తయారీ రంగం బలపడుతుంది. డిజిటల్ ఎకానమీ, స్టార్టప్స్, గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ రంగాలు కొత్త శక్తిని అందిస్తాయి. భారత ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు గ్లోబల్ స్థాయిలో ఒక బలమైన శక్తిగా మారుతోంది. గత రెండు క్వార్టర్స్‌లో వృద్ధి శక్తివంతంగా కొనసాగింది. తర్వాతి రెండు క్వార్టర్స్‌లో కూడా ఇదే వేగం ఉంటుందని అంచనా. వచ్చే సంవత్సరం 7.9% వరకు వృద్ధి సాధించే అవకాశం ఉంది. సరైన విధానాలు, పెట్టుబడులు, సంస్కరణలు కొనసాగితే, 2030 నాటికి భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడం ఖాయం. భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం బలంగా ముందుకు సాగుతోంది. జీడిపి వృద్ధి రేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉంది. కానీ ఈ వేగాన్ని నిలుపుకోవడం, మరింతగా పెంచుకోవడం కోసం కొన్ని ప్రధాన రంగాల్లో కృషి చేయాలి. మొదటగా, వ్యవసాయంపై ఎక్కువ దృష్టి పెట్టాలి. మన దేశ జనాభాలో చాలా మంది ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. కాబట్టి రైతులకు ఆధునిక సాంకేతిక పద్ధతులు, నీటి వనరులు, మార్కెట్ సౌకర్యాలు అందించాలి. వాతావరణ మార్పుల ప్రభావం తగ్గించేలా ప్రభుత్వ విధానాలు ఉండాలి. రైతు ఆదాయం పెరిగితే గ్రామీణ వినియోగం కూడా పెరుగుతుంది. తయారీ రంగంలో మరింత బలపడాలి. "మేక్ ఇన్ ఇండియా" పథకం కింద పెట్టుబడులను పెంచాలి. ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్ వంటి రంగాల్లో ఉత్పత్తి పెరిగితే ఉద్యోగాలు కూడా పెరుగుతాయి. అదే సమయంలో ఎంఎస్ఎంఈలు (చిన్న, మధ్య తరహా పరిశ్రమలు)కి రుణ సౌకర్యాలు, పన్ను రాయితీలు ఇవ్వాలి. సేవల రంగం మన వృద్ధికి ప్రధాన ఇంధనం. ఐటీ, డిజిటల్ రంగం, ఫిన్టెక్, పర్యాటకం, హెల్త్కేర్ రంగాలను ఇంకా బలోపేతం చేయాలి. గ్రామీణ ప్రాంతాలకూ డిజిటల్ సేవలు అందిస్తే, దేశవ్యాప్తంగా ఆర్థిక సమానత్వం పెరుగుతుంది. మౌలిక సదుపాయాలు లో పెట్టుబడులు పెంచాలి. రహదారులు, రైల్వేలు, పోర్టులు, విమానాశ్రయాలు, డిజిటల్ నెట్వర్క్ – ఇవన్నీ వృద్ధికి వెన్నెముక. ప్రభుత్వం చేసిన పెట్టుబడులు ప్రైవేట్ పెట్టుబడులను కూడా ఆకర్షిస్తాయి. విద్య, నైపుణ్యంలో మార్పు అవసరం. కొత్త తరానికి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు నేర్పాలి. సాంకేతికత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో శిక్షణ ఇవ్వాలి. ఇది యువతకు మంచి ఉద్యోగాలు కల్పిస్తుంది. ఎగుమతులు పెంచుకోవడం కూడా చాలాముఖ్యం. ప్రపంచ మార్కెట్లో భారత ఉత్పత్తులకు ఎక్కువ డిమాండ్ ఉండేలా నాణ్యతను మెరుగుపరచాలి. కొత్తవాణిజ్య ఒప్పందాలు చేసుకోవాలి. సామాజిక సమానత్వం కూడా అవసరం. ఆర్థిక వృద్ధి అందరికీ చేరాలంటే పేదల కోసం సామాజిక భద్రతా పథకాలు, ఆరోగ్య సదుపాయాలు, విద్య అవకాశాలు పెంచాలి. గ్రీన్ ఎకానమీ వైపు దృష్టి పెట్టాలి. పునరుత్పత్తి శక్తి (సోలార్, విండ్ ఎనర్జీ), ఎలక్ట్రిక్ వాహనాలు, గ్రీన్ టెక్నాలజీ రంగాలలో పెట్టుబడులు పెట్టాలి. ఇది పర్యావరణ పరిరక్షణతో పాటు కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుంది. భారత ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు అన్ని రంగాలలో వేగంగా ముందుకు సాగుతోంది. తాజాగా నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (ఎన్ ఎస్ ఓ ) విడుదల చేసిన 2025-26 ఆర్థిక సంవత్సరపు తొలి త్రైమాసిక (ఏప్రిల్ – జూన్) జీడిపి గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. కేవలం అంచనాలను దాటడమే కాకుండా, భారతదేశం 7.8% వృద్ధిని నమోదు చేసింది. ఇది గత ఐదు క్వార్టర్స్‌నే అత్యధిక వృద్ధిగా నిలిచింది. ఫిచ్ అనే గ్లోబల్ క్రెడిట్ రేటింగ్ సంస్థ కూడా ఇటీవల తన అంచనాను సవరించింది. ముందుగా 6.5% అని చెప్పినా, ఇప్పుడు 6.9% వృద్ధి ఉంటుందని అంచనా వేసింది. ఇది భారత ఆర్థిక వ్యవస్థ బలాన్ని, వేగాన్ని ప్రపంచానికి చూపిస్తుంది. భారత జీడిపి ప్రస్తుత ధరల వద్ద మొదటి క్వార్టర్ లో లో ?47.89 లక్షల కోట్లు కాగా, గత ఏడాది ఇదే సమయంలో ఇది ?44.42 లక్షల కోట్లు మాత్రమే. అంటే ఒక సంవత్సరంలోనే 7.8% పెరుగుదల సాధించాం. నామినల్ జీడిపి 8.8% పెరిగి ?86.05 లక్షల కోట్లకు చేరింది. ఇదే సమయంలో గ్రాస్ వ్యాల్యూ యాడెడ్ 7.6% పెరిగి ?44.64 లక్షల కోట్లకు చేరింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మొదటి త్రైమాసికం బలమైన వృద్ధిని చూపింది. రెండవ త్రైమాసికం (జూలై %–% సెప్టెంబర్)లో కూడా ఈ ఉత్సాహం కొనసాగుతుందని భావిస్తున్నారు. రెండవ త్రైమాసికంలో వృద్ధి 7%కు సమీపంగా ఉండే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు. సేవల రంగం, తయారీ రంగం, ప్రభుత్వ మౌలిక సదుపాయాల ఖర్చులు ప్రధానంగా వృద్ధిని నడిపిస్తున్నాయి. మూడో త్రైమాసికం (అక్టోబర్ %–% డిసెంబర్)లో పండుగల సీజన్ వినియోగాన్ని మరింత పెంచుతుంది. దీనివల్ల రిటైల్, రవాణా, హాస్పిటాలిటీ రంగాలు పెద్ద ఎత్తున లాభపడతాయి. నాలుగో త్రైమాసికం (జనవరి %–% మార్చి)లో పెట్టుబడులు, ఎగుమతులు, సర్వీసులు మరింత ఉత్సాహంగా ఉండి, ఆర్థిక వృద్ధి మరింత వేగంగా కొనసాగుతుందని అంచనా. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరం చివరికి 7%కు పైగా వృద్ధి రేటు సాధించే అవకాశం ఉంది. నిపుణుల అంచనా ప్రకారం, 2026-27 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం వృద్ధి రేటు 7.5% నుండి 7.9% వరకు ఉండే అవకాశం ఉంది. ప్రభుత్వం చేస్తున్న మౌలిక సదుపాయాల పెట్టుబడులు, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పి ఎల్ ఐ) పథకం వల్ల తయారీ రంగం బలపడుతుంది. డిజిటల్ ఎకానమీ, స్టార్టప్స్, గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ రంగాలు కొత్త శక్తిని అందిస్తాయి. భారత ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు గ్లోబల్ స్థాయిలో ఒక బలమైన శక్తిగా మారుతోంది. గత రెండు క్వార్టర్స్‌లో వృద్ధి శక్తివంతంగా కొనసాగింది. తర్వాతి రెండు క్వార్టర్స్‌లో కూడా ఇదే వేగం ఉంటుందని అంచనా. వచ్చే సంవత్సరం 7.9% వరకు వృద్ధి సాధించే అవకాశం ఉంది. సరైన విధానాలు, పెట్టుబడులు, సంస్కరణలు కొనసాగితే, 2030 నాటికి భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడం ఖాయం. భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం బలంగా ముందుకు సాగుతోంది. జీడిపి వృద్ధి రేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉంది. కానీ ఈ వేగాన్ని నిలుపుకోవడం, మరింతగా పెంచుకోవడం కోసం కొన్ని ప్రధాన రంగాల్లో కృషి చేయాలి. భారత ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు గ్లోబల్ స్థాయిలో వేగంగా ముందుకు సాగుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరపు తొలి త్రైమాసికంలో 7.8% వృద్ధి నమోదు చేయడం, ఫిచ్ సంస్థ 6.9% వృద్ధి అంచనా వేయడం దేశ ఆర్థిక శక్తిని ప్రతిబింబిస్తుంది. ఈ వృద్ధి కేవలం గణాంకం మాత్రమే కాదుబీ భారతదేశం ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ప్రధాన ఆర్థిక శక్తిగా మారడం సాక్ష్యం. వ్యవసాయం ఇంకా దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రాణవాయువు. జీడిపి లో సుమారు 15%–%18% వాటా కలిగిన వ్యవసాయ రంగం, రైతుల ఆదాయం పెరుగుదల, గ్రామీణ వినియోగం, దేశీయ మార్కెట్ డిమాండ్ పెరుగుదల వంటి అంశాల ద్వారా మొత్తం ఆర్థిక వృద్ధికి బలంగా తోడ్పడుతుంది. పి ఎం కిసాన్ ఎరువుల సబ్సిడీలు, ఎం ఎస్ పి పెంపు, రైతు బీమా వంటి పథకాలు రైతులకు నేరుగా లాభాలు అందిస్తున్నాయి. ఆధునిక సాంకేతికత, డ్రిప్ ఇరిగేషన్, డ్రోన్ వినియోగం, మార్కెట్ డేటా యాక్సెస్ వంటి పద్ధతులు కూడా ఉత్పాదకతను పెంచుతున్నాయి. భవిష్యత్తులో సవాళ్లున్నప్పటికీ, సరైన విధానాలు, పెట్టుబడులు, సంస్కరణలు కొనసాగితే, 2030 నాటికి భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా నిలవడం ఖాయం. ఇది కేవలం గణాంకం కాదుబీ భారతదేశ ప్రజల, వ్యాపారుల, ప్రభుత్వ మరియు యువతా శక్తుల సమ్మేళనం, దేశ భవిష్యత్తు కోసం రూపొందించిన ఒక దృఢమైన ఆర్థిక కథ.

# ఆటోవాలా వెలుగు ప్రకాశకుడు "చంద్రన్న"



● నిత్యం శ్రామిక వర్గాల భవిష్యత్ కు మార్గదర్శి ● వాహన మిత్ర కింద రూ 15 వేలు ఇవ్వాలని నిర్ణయం ● ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలుకు శ్రీకారం ● తాజా నిర్ణయంతో 2.90 లక్షల ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో వెలుగులు ● దాదాపు రూ 435 కోట్ల మేర లబ్ధి చేకూర్చే ఏర్పాట్లు

వాసంశెట్టి సుభాష్
కార్మికశాఖ మంత్రి - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

శ్రామికుల సంక్షేమ వికాస నాయకుడు, ఆటో డ్రైవర్ల జీవితాల్లో వెలుగు ప్రకాశకుడు. రాష్ట్రానికి దిక్సూచి, రాష్ట్రంలోని కార్మికుల భవిష్యత్తుకు మార్గదర్శి... ఆయనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు హామీ ఇచ్చారు. ఇప్పుడా ఆ హామీని అమలు చేశారు. జయహో చంద్రన్న..సాహో చంద్రన్న అంటూ ఆటో వాలలు ఆనందోత్సహాలతో కేరింతలు కొట్టారు. గత వైసీపీ ప్రభుత్వంలో వాహన మిత్ర కింద రూ 10వేలను మాత్రమే అందిస్తే ఆ మొత్తాన్ని రూ 15 వేలకు పెంచిన ధీరోదాత్తుడు చంద్రన్న. ఆటో మిత్ర కింద ఆటో డ్రైవర్లకు రూ 15 వేలు ఆర్థిక సాయం చేస్తామంటూ చంద్రబాబు చేసిన ప్రకటన పేదలపై ఆయనకు ఉన్న ప్రేమకు నిదర్శనం. ఇచ్చిన హామీలే కాదు... ఇవ్వని హామీలను అమలు చేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు. ఎన్ని ఆర్థిక కష్టాలు ఉన్నాగాని ఇచ్చిన మాటకు కట్టుబడి ఆటో డ్రైవర్లకు దసరా కానుకగా "వాహన మిత్ర"నుఅందజేసిన శ్రామికుల సంక్షేమ ప్రధాత చంద్రబాబు నాయుడు. సూపర్ సిక్స్ ..సూపర్ హిట్ బహిరంగ సభ వేదికపై నుంచి చంద్రబాబు తీసుకున్న నిర్ణ యంతో రాష్ట్రంలోని2.90 లక్షల ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో చంద్రో దయ కాంతులతో వెలుగులు నింపారు. ఒక్కొక్క ఆటో డ్రైవర్ కు రూ 15 వేల చొప్పున సాయం అందనుంది. మొత్తంగా ఆటోవాలల కుటుంబాలు రూ 435 కోట్ల మేర లబ్ధి పొందనున్నాయి. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సు ల్లో ఉచితంగా ప్రయాణించే స్త్రీశక్తి పథకాన్ని అమలు చేయగా అది ప్రారంభించే సమయంలోనే ఆటో డ్రైవర్లు అధైర్య పడవద్దని చంద్రబాబు నాయుడు భరోసాఇచ్చారు. పూట గడపడం కష్టంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో వేలాది ఆటో కార్మి కుల జీవితాలకు ఆర్థిక భరోసా నింపిన కంకణబద్ధుడు చంద్రబాబు నాయుడు. వైసీపీ అయిదేళ్ళపాలనలో ఆటో కార్మికులకు ఊరించి ఊరించి అందజేసిన అరకొర సాయంలో ఎడాపెడా కోతలే. ఆటో కార్మికుల బ్యాంకు ఖాతాల్లో రూ10 వేలు జమ అయిన కొన్ని రోజులకే చలాన్ల పేరుతోను రకరకాల ఫైన్ లు విధించి ఆ చేత్తో ఇచ్చి ఈ చేత్తో లాగేసుకున్న సంఘటనలు ఆటో డ్రైవర్ల కళ్ళ ముందు కదులుతూనే ఉన్నాయి. అయినా నాటి దుష్టపాలనలో సాయం తక్కువ వడ్డన ఎక్కువ అన్న చందంగా తయారైంది. కొందరికే సాయం అందించి ముప్పుతిప్పలు పెట్టిన విధానానికి స్వస్తి చెప్పి అర్హులైన ఆటో డ్రైవర్లకు సాయం అందించాలన్నచంద్రన్న విశాల హృదయానికి హ్యాట్సాప్ . కేవలం ఆటో కార్మికులే కాకుండా ఆయా రంగాల్లోని శ్రామికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసింది. సంపద సృష్టికి మూలమైన కార్మికుల క్షేమం, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. కార్మికుల సంక్షేమం విషయంలో పరిశ్రమల యాజమాన్యాలు నిర్దిష్ట ప్రణాళికలతో ముందుకెళ్లాలని భద్రత విషయంలో పరిశ్రమలు రాజీ పడకుడదని, భద్రతా ప్రమాణాలపై థర్డ్ పార్టీ ఆడిట్ తప్పనిసరి చేయాలన్న చంద్రబాబు చేసిన సూచనలతో కార్మిక శాఖ పనితీరులో మార్పులు వచ్చాయి. గత వైసీపీ పాలనలో మాదిరిగా కాకుండా పరిశ్రమల్లో తనిఖీలు అనేవి భద్రత పెంచేలా, తప్పులు సరిదిద్దేలా ఉండాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలతో కార్మికశాఖ పట్ల కార్మికులకు ఒక నమ్మకం ఏర్పడింది.. అంతే కానీ తనిఖీల పేరుతో పరిశ్రమల యాజమాన్యాలను వేధింపులకు గురిచేయడం వంటి వాటికి స్వస్తి పలకారు. ప్రమాదం జరిగినప్పుడు హడావుడి చేసి తరవాత మళ్లీ సేఫ్టీ గురించి పట్టించుకోవడం లేదని%ొ%.ఇలా కాకుండా నిర్దిష్టమైన ప్రణాళికతో భద్రత కోసం పనిస్తూ కార్మికశాఖముఖ్యమంత్రి ఆలోచన విధానాలకనుగుణం గా పని చేస్తున్నది. అధికారులు తరచూ తనిఖీలు చేయడంతో పాటు నిబంధనల అమలుపై నిరంతరం పర్యవేక్షించడం తనిఖీలతో పాటు థర్డ్ పార్టీ ఆడిట్తో ప్రమాదాలకు అడ్డుకట్ట పడింది. యాజమాన్యాల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవడంలో కూటమి సర్కార్ ముందు ఉంది. పరిశ్రమల ఏర్పాటు జరిగితేనే ఉపాధి లభిస్తుందని%ొ%అనుమతుల జారీ విషయంలో పారదర్శకంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది.. రాష్ట్రంలో 24,642 వేల ఫ్యాక్టరీలు ఉన్నాయి. వాటిలో 11.78 లక్షల మంది పనిచేస్తున్నారు. వీరందరి భద్రతకు కూటమి సర్కారు భరోసా కల్పిస్తున్నది. మన రాష్ట్రంలో ఉన్న నాలుగు ఈఎస్ఐ ఆసుపత్రులను బలోపేతం చేయాలన్న దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నది. 2014 నుంచి 2019 మధ్య ఈఎస్ఐ వైద్య సేవలు పొందే వారి సంఖ్య 5 లక్షల నుంచి 11 లక్షలకు పెరిగితే%ొ%.ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల ఈఎస్ఐ సేవలు తగ్గాయి. సీనియర్ డాక్టర్ మాత్రమే ఈఎస్ఐ ఆసుపత్రికి సూపరింటెండెంట్గా ఉండాలని నిబంధనలు ఉన్నా%ొ%గత ప్రభుత్వం దాన్ని తుంగలో తొక్కింది. కార్మికులకు అండగా నిలిచేందుకు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ప్రారంభించిన చంద్రన్న బీమాను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. నాటి తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో అసంఘటిత రంగంలోని కార్మికులకు అందరికీ బీమా వర్తింప చేయగా%ొ%వైసీపీ ప్రభుత్వం లబ్ధిదారుల సంఖ్యను కుదించేసింది. 2014-19 మధ్య బీమా కింద 2.50 కోట్ల మంది లబ్ధిదారులు ఉండగా గత ప్రభుత్వం దాన్ని 1.22 కోట్లకు తగ్గించింది. కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా బీమా పథకం అమలు చేస్తామని చెప్పి మొత్తం కార్యక్రమాన్నే నిర్వీర్యం చేశారు. నాడు సహజ మరణాలకు రూ.2 లక్షలు, ప్రమాద మరణాలకు రూ. 5 లక్షలు ఇచ్చాము. కానీ వైసీపీ ప్రభుత్వం సహజ మరణాలకు కేవలం రూ.1 లక్ష ఇచ్చి చేతులు దులుపుకుంది. టీడీపీ హయాంలో సహజమరణం పొందిన 3,08,440 మందికి బీమా క్లెయిమ్ ద్వారా రూ.3393 కోట్లు చెల్లించగా%ొ%గత ప్రభుత్వం కేవలం 91 వేల మందికి రూ.1025 కోట్లు మాత్రమే చెల్లించింది. నాడు ప్రమాదవశాత్తూ మరణించిన 30,888 మందికి బీమా చెల్లింపుల ద్వారా రూ.1,360 కోట్లు చెల్లించగా, గత వైసీపీ ప్రభుత్వం కేవలం 9,938మందికి రూ.496 కోట్లు నామమాత్రంగా చెల్లించింది. తెలుగుదేశం ప్రభుత్వంలో మూడేళ్లలో చంద్రన్న బీమా ద్వారా రూ.4,753 కోట్లు బాధిత కుటుంబాలకు అందించింది. వైసీపీ ప్రభుత్వం కేవలం రూ. 1,521 కోట్లు మాత్రమే ఇచ్చింది. చంద్రన్న బీమా కింద రూ.10 లక్షలు ఇస్తామనే ఎన్నికల హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉంది. కార్మికులకు బీమా అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. కేవలం కార్మికులే కాకుండా ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కూలీలు, ఇతర వర్గాల వారికి బీమా అందించేలా పథకాన్ని రూపొందించారు. .రాష్ట్రంలో సుమారు 86 లక్షల మంది కార్మికులు వివిధ రంగాలలో పని చేస్తున్నారని, వారి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. కష్టజీవులుగా, నిరంతరం శ్రమిస్తున్న శ్రామిక లోకాన్ని గత ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యం చేసి, అణచివేతకు గురి చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికుల జీవన స్థితిగతులు మెరుగు పడ్డాయి.. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన 12 కార్మిక పథకాలను అమలు చేసే విధంగా ప్రభుత్వం పని చేస్తున్నది. కార్మికుల సంక్షేమం ఆరోగ్య భద్రత కోసం ఇఎస్ఐ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి జరుగుతోంది కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచించే జాతిపిత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కార్మికలోకం కోడై కూస్తున్నది. కూటమిసర్కారు హయాంలో కార్మికులు సంతోషంగా ఉన్నారు., వారికి వైద్య బీమా, జీవిత బీమా వంటి పథకాలు వర్తింపజేస్తూ, కార్పొరేట్ దవాఖానల్లో చికిత్సలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం.. రాష్ట్రంలో కార్మిక సంఘాల సమ్మెలు, గొడవలు లేనేలేవంటే అది చంద్రబాబు పాలనా దక్షతకు నిదర్శనం. కార్మికుల పక్షపాతినని మరోసారి నిరూపించి శ్రామికుల సంక్షేమ సారథి గా నిలిచిన చంద్రన్నకు కార్మికలోకం రెడ్ సెల్యూట్ చెబుతోంది.

# శతాబ్దపు సేవా గాథ- ఆర్ ఎస్ ఎస్!

● సమాజాన్ని ఏకం చేయాలని డాక్టర్ కేశవ బాలిరామ్ హెడ్గేవార్ ● ఐక్యత, క్రమశిక్షణ, దేశభక్తి అవసరం అంటూ సంస్థకు రూపకల్పన ● కోట్లాది మంది సభ్యులు, వేలాది శాఖలు, అనుబంధ సంస్థలతో విశ్వ వ్యాప్తం ● శ్యాం ప్రసాద్ ముఖర్జీ సేవలతో పునీతమై, ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ● 100 ఏళ్లుగా నిరంతరంగా సాగుతున్నమన సంస్కృతి, జాతీయత, సమాజ సేవా భావన

తేజస్విని
హైదరాబాద్



2025 సంవత్సరం భారత చరిత్రలో ఒక మహత్తర ఘట్టానికి సాక్ష్యం అవుతోంది. ఈ సంవత్సరంతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) స్థాపనకు శతాబ్దం పూర్తవుతుంది. 1925లో నాగపూర్ నగరంలోని ఒక చిన్న ఇంటిలో ప్రారంభమైన ఈ సంస్థ, నేడు కోట్లాది మంది సభ్యులు, వేలాది శాఖలు, అనుబంధ సంస్థలతో ప్రపంచవ్యాప్తంగా వ్యాపించి ఉంది. ఒక శతాబ్దం అనేది ఒక సంస్థకు చాలా పెద్ద కాలం. ఆ కాలంలో ఎన్నో సవాళ్లు, విమర్శలు, అడ్డంకులు ఎదురైనా, వాటిని అధిగమించి, సమాజంపై తన ముద్రను వేసిన ఆర్ఎస్ఎస్ నేడు శతాబ్ది ఉత్సవా లను ఘనంగా జరుపుకోబోతుంది. ఈ ఉత్సవాలు కేవలం ఒక వేడుక కాదు. ఇవి ఒక యాత్రకు గుర్తింపు. ఒక శతాబ్దం పాటు కొనసాగిన ఆ యాత్రలో ఎన్నో కష్టాలు ఎదురైనా, సమాజాన్ని మలిచే కృషి ఆగలేదు. 1925లో కొందరు యువకులతో మొదలైన ఒక చిన్న ఉద్యమం, నేడు దేశ రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాలను ప్రభావితం చేసే స్థాయికి చేరడం ఒక అద్భుతం. శతాబ్దం అంటే ఒక చరిత్ర, ఒక స్మృతి, ఒక పాఠం. ఈ ప్రయాణం మనకు గుర్తు చేస్తోంది ఏదైనా పెద్ద మార్పు ఒక్కసారిగా జరగదు, అది క్రమంగా, నిరంతర శ్రమతోనే సాధ్యమ వుతుంది. ఈ శతాబ్ది ఉత్సవాలు భారతీయ సమాజానికి ఒక ప్రత్యేక సందేశాన్ని అందిస్తున్నాయి. ఒకవైపు ఇవి మనకు గర్వాన్ని కలిగిస్తున్నాయి, ఎందుకంటే మన సంస్కృతి, జాతీయత, సమాజ సేవా భావన 100 ఏళ్లుగా నిరంతరంగా కొనసాగుతున్నాయి. మరోవైపు ఇవి మనకు ఒక పాఠాన్ని చెబుతున్నాయి. చిన్న చిన్న అడుగులు వేసినా, అవి సమాజంలో ఎంతటి పెద్ద మార్పులు తీసుకురాగలవో ఈ శతాబ్దపు ప్రయాణం చూపిస్తోంది. అంతేకాదు, ఈ వేడుకలు మనకు భవిష్యత్తు గురించి ఆలోచించే అవకాశం ఇస్తున్నాయి. రాబోయే శతాబ్దంలో భారతదేశం ఏ దిశగా వెళ్ళాలి, దానిలో ఆర్ఎస్ఎస్ ఎలా పాత్ర పోషించాలి అన్న ప్రశ్నలను మన ముందుకు తీసుకొస్తున్నాయి. ఆర్ ఎస్ ఎస్ కేవలం ఒక సంస్థ మాత్రమే కాదు, అది ఒక సంస్కార యాత్ర. ఇది గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల దాకా, విద్యా రంగం నుండి రాజకీయాల దాకా, సాంస్కృతిక వేదికల నుండి అంతర్జాతీయ స్థాయిలో కూడా తన ప్రభావాన్ని చూపించింది. సమాజంలో సేవా భావన, క్రమశిక్షణ, జాతీయతా స్ఫూర్తిని పెంచడంలో ఆర్ఎస్ఎస్ చేసిన కృషి అపారమైనది. ఈ సంస్థలో నేర్చుకున్న విలువలు నరేంద్ర మోడీ వంటి నాయకులను తీర్చిదిద్దాయి. మోడీ గారు దేశ ప్రధాని స్థాయికి ఎదగడం, ఆయన వెనుక ఉన్న సంఘ సంస్కారం అనేది ఈ సంస్థకు ఉన్న ప్రత్యేకతను మరింత బలంగా చూపిస్తుంది.

**ఆర్ఎస్ఎస్ స్థాపన–నాయకుల పాత్ర :** 1900లలో భారతదేశం చాలా కష్టమైన పరిస్థితిలో ఉంది. బ్రిటిష్ పాలకులు దేశాన్ని అణచివేస్తున్నారు. సమాజంలో కుల మత భేదాలు, విభజనలు ఎక్కువ. స్వాతంత్ర్యం కోసం పోరాటం జరుగుతున్నా, ప్రజల మధ్య ఐక్యత తక్కువగా ఉంది. ఈ పరిస్థితుల్లో దేశం నిజంగా బలపడాలంటే ముందుగా సమాజాన్ని ఏకం చేయాలని డాక్టర్ కేశవ బాలిరామ్ హెడ్గేవార్ గారు భావించారు. ఆయన ఎప్పుడూ ఒక ప్రశ్న అడిగేవారు – "మన దేశం స్వాతంత్ర్యం పొందినా, మన సమాజం బలహీనంగానే ఉంటే ఏమవుతుంది? నిజమైన బలం రావాలంటే మనలో ఐక్యత, క్రమశిక్షణ, దేశభక్తి అవసరం కాదా?" అని. చిన్నప్పటి నుంచే ఆయన స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ లో కూడా కొంతకాలం పనిచేశారు. కానీ ఆయనకు అనిపించింది కాంగ్రెస్ ఎక్కువగా రాజకీయంగానే పని చేస్తోందని. సమాజంలో మార్పు తేవడానికి, మనసుల్లో దేశభక్తిని నింపడానికి ఒక ప్రత్యేకమైన సంస్థ అవసరమని ఆయన నిర్ణయించారు. అదే ఆలోచనతో 1925లో విజయదశమి రోజున నాగపూర్ లోని ఒక చిన్న ఇల్లులో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ప్రారంభమైంది. మొదట కొద్దిమంది యువకులతోనే ఈ సంస్థ మొదలైంది. అక్కడ వ్యాయామం, ఆటలు, గీతాలు, చర్చలు జరిగేవి. ప్రతిరోజూ కలుసుకోవడం వల్ల యువకుల్లో దేశభక్తి పెరిగింది, క్రమశిక్షణ అలవాటు అయింది. హెడ్గేవార్ నమ్మకం ఏమిటంటే, చిన్న వయసులోనే యువతలో సేవా భావన, దేశ ప్రేమ నింపితే వారు భవిష్యత్తులో సమాజాన్ని బలంగా మార్చగలరని. ఆయన వేసిన ఆ చిన్న విత్తనం నెమ్మదిగా మొలకెత్తి పెద్ద వృక్షంలా మారింది. ఒక్కో ఊరులో, పట్టణంలో శాఖలు ప్రారంభమవుతూ ఆర్ఎస్ఎస్ విస్తరించింది. ఒక చిన్న సమావేశం తో మొదలైన ఈ సంస్థ, తరువాత కోట్లాది మందిని కలుపుకుని నడిపే శక్తిగా ఎదిగింది. భారత స్వాతంత్ర్య పోరాటం కాలంలో, ఆ తరువాతి సంవత్సరాలలో, శ్యాం ప్రసాద్ ముఖర్జీ పేరు ఎంతో గొప్ప గా నిలిచింది. ఆయన ఒక గొప్ప పండితుడు, విద్యావేత్త, దేశభక్తుడు. 1901లో కలకత్తాలో జన్మించిన ఆయన చిన్న వయసులోనే విద్యలో అద్భుత ప్రతిభ కనబరిచారు. లండన్లో చదువుకుని వచ్చి న్యాయవాదిగా, ప్రొఫెసర్గా, తరువాత కలకత్తా యూనివర్శిటీ వైస్–చాన్సలర్గా పని చేశారు. ఆయన ఒక మేధావి మాత్రమే కాదు, దేశం కోసం ప్రాణం పెట్టిన నాయకుడు. స్వాతంత్ర్యం తరువాత దేశ రాజకీయాల్లో ఆయనకు ముఖ్యమైన స్థానం దక్కింది. జవహర్లాల్ నెహ్రూ ప్రభుత్వం లో ఆయన పరిశ్రమల మంత్రిగా పనిచేశారు. కానీ ఆయనకు కాంగ్రెస్ పార్టీ విధానాలపై అసంతృప్తి పెరిగింది. ముఖ్యంగా దేశంలో మతపరమైన రాజకీయాలకు కాంగ్రెస్ ప్రోత్సాహం ఇస్తోందని, పాకిస్తాన్ తో అనవసరమైన సర్దుబాట్లు చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంలో ఆయనకు ఆర్ఎస్ఎస్, హెడ్గేవార్ ఆలోచనల ప్రభావం బలంగా అనిపించింది.

ఆ సమయంలో దేశానికి ఒక బలమైన జాతీయవాద పార్టీ అవసరమని ఆయన భావించారు. ఈ ఆలోచనతోనే ఆయన 1951లో భారతీయ జనసంఘ్ పార్టీని స్థాపించారు. ఈ జనసంఘ్ తర్వాతి కాలంలో పెద్ద ఉద్యమమై, నేడు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) గా మారింది. అందువల్ల నేడు బీజేపీకి ఉన్న మూలం శ్యాం ప్రసాద్ ముఖర్జీ వేసిన విత్తనం అని చెప్పాలి. శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారి జీవితంలో అత్యంత ప్రాముఖ్యమైన అధ్యాయం కశ్మీర్ కోసం ఆయన చేసిన పోరాటం. అప్పట్లో కశ్మీర్ కు ప్రత్యేక హోదా ఇచ్చే ఆర్టికల్ 370 అమల్లోకి వచ్చింది. దీనికి ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. "ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, రెండు ప్రధాన మంత్రులు ఉండకూడదు" అని ఆయన బలంగా చెప్పారు. 1953లో ఆయన కశ్మీర్ లోకి ప్రవేశించి నిరసన తెలిపినప్పుడు అరెస్టు చేశారు. జైలులో అనుమానాస్పద పరిస్థితుల్లో ఆయన మరణించారు. ఆయన మరణం దేశవ్యాప్తంగా ఆందోళన రేపింది. కానీ ఆయన చేసిన త్యాగం వృథా కాలేదు. ఆయన కల నెరవేరి, 2019లో ఆర్టికల్ 370 రద్దు చేయబడింది. శ్యాం ప్రసాద్ ముఖర్జీ జీవితం ఒక జాతీయవాది ఎలా ఉండాలో చూపించే అద్భుత ఉదాహరణ. ఆయన ఒక గొప్ప పండితుడే కాకుండా, ధైర్యవంతుడైన దేశభక్తుడు. ఆయన వేసిన బాటలోనే ఆర్ఎస్ఎస్ ప్రభావంతో బీజేపీ ఎదిగి, నేడు దేశ రాజకీయాల్లో ప్రధాన శక్తిగా మారింది. డాక్టర్ హెడ్గేవార్ 1940లో మరణించిన తర్వాత ఆర్ఎస్ఎస్ నాయకత్వాన్ని మాధవ్ సదాశివ గోల్వాల్కర్ స్వీకరిం చారు. ఆయనను అందరూ ప్రేమగా "గురుజీ" అని పిలిచేవారు. గురుజీ గారి నాయకత్వంలో ఆర్ఎస్ఎస్ నిజంగా పెద్ద స్థాయికి ఎదిగింది. హెడ్గేవార్ వేసిన పునాది మీద గురుజీ గారు గొప్ప భవనం కట్టినట్లైంది. ఆయన ఒక ఆధ్యాత్మిక దృష్టికోణం కలిగిన వ్యక్తి. ఆయన భావన ప్రకారం భారతదేశం కేవలం ఒక భూభాగం మాత్రమే కాదు, అది ఒక జీవంతమైన సంస్కృతి. ఆయన చెప్పిన మాటల్లోనే %–% "హిందూ సమాజం బలంగా ఉంటే భారతదేశం బలంగా ఉంటుంది." ఈ ఆలోచనతో ఆయన దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ ను విస్తరించడానికి కృషి చేశారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే, దేశం పెద్ద సవాళ్లు ఎదుర్కొంది. ఒకవైపు దేశ విభజన వల్ల హింసలు, శరణార్థుల సమస్యలు వచ్చాయి. మరోవైపు కొత్త రాజ్యాంగం, కొత్త రాజకీయ వ్యవస్థ ఏర్పడింది. ఈ సందర్భంలో ఆర్ఎస్ఎస్ చాలా పెద్ద పాత్ర పోషించింది. లక్షలాది స్వయంసేవకులు శరణార్థులకు సహాయం చేశారు. వారికి ఆహారం, దుస్తులు, ఆశ్రయం అందించారు. అయితే 1948 లో మహాత్మా గాంధీ హత్య జరిగిన తర్వాత ఆర్ఎస్ఎస్‌పై నిషేధం విధించబడింది. చాలా విమర్శలు వచ్చాయి. కానీ గురుజీ గారు ప్రశాంతంగా, సహనంతో ఆ పరిస్థితిని ఎదుర్కొన్నారు. ఆర్ఎస్ఎస్‌కు గాంధీ హత్యతో ఎలాంటి సంబంధం లేదని తరువాత సాక్ష్యాలు బయటపడ్డాయి. నిషేధం ఎత్తివేయబడింది. ఈ సంఘటన ఆర్ఎస్ఎస్‌ను మరింత క్రమశిక్షణతోముందుకు నడిపించింది. గురుజీ నాయకత్వంలో ఆర్ఎస్ఎస్ కేవలం ఒక సేవా సంస్థగానే కాకుండా, ఒక జాతీయ ఉద్యమంగా మారింది. ఆయన కాలంలోనే విద్యార్థుల కోసం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి), కార్మికుల కోసం భారతీయ మజ్దూర్ సంఘ్, రైతుల కోసం భారతీయ కిసాన్ సంఘ్, రాజకీయ రంగంలో భారతీయ జనసంఘ్ వంటి అనుబంధ సంస్థలు ఏర్పడ్డాయి. ఇవి తరువాతి కాలంలో చాలా పెద్ద ఉద్యమాలు గా మారాయి. గురుజీ వ్యక్తిత్వం సాదాసీదాగా కనిపించినా, ఆయన ఆలోచనలు గొప్ప గా ఉండేవి. ఆయన మాటలు విన్నవారికి దేశభక్తి పెరిగేది. ఆయన క్రమశిక్షణతో, ధైర్యంతో, విశ్వాసంతో ఆర్ఎస్ఎస్ ను నిజమైన జాతీయ శక్తిగా తీర్చిదిద్దారు.

**మోహన్‌భాగవత్ కాలం– ఆధునిక ఆర్ఎస్ఎస్ :** 2009లో మోహన్ భాగవత్ గారు ఆర్ఎస్ఎస్ సర్వసంఘచాలక్గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన కాలం ఆర్ఎస్ఎస్ చరిత్రలో ఒక కొత్త దశను ప్రారంభించింది. దేశం అప్పటికే వేగంగా మారుతున్న కాలంలోకి అడుగుపెడుతోంది. గ్లోబలైజేషన్, టెక్నాలజీ, సోషల్ మీడియా ప్రభావం, యువతలో కొత్త ఆలోచనలు – ఈ మార్పులను దృష్టిలో పెట్టుకొని సంఘాన్ని ఆధునిక అవసరాలకు సరిపడేలా మార్చే కృషి మోహన్ భాగవత్ గారు చేశారు. ఆయన నాయకత్వంలో ఆర్ఎస్ఎస్ మరింత బహిరంగంగా, పారదర్శకంగా వ్యవహరించడం ప్రారంభించింది. పూర్వం వరకు సంఘం కొంచెం మూసబద్ధంగా ఉందని విమర్శలు వచ్చేవి. కానీ భాగవత్ జాతీయ వేదిక లపై, మీడియా ముందు బహిరంగంగా మాట్లాడటం ప్రారంభించారు. ఆయన స్పష్టంగా చెబుతారు – "ఆర్ఎస్ఎస్ కేవలం హిందువులకోసం మాత్రమే కాదు, దేశంలోని ప్రతి ఒక్కరికి చెందినది. భారతీయ సంస్కృతి అన్నది అందరినీ కలుపుతుంది." ఈ మాటలు సంఘాన్ని మరింత సమగ్రతతో చూపించాయి. మోహన్ భాగవత్ కాలంలో ఆర్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు విస్తరించాయి. సహజ విపత్తులు వచ్చినప్పుడు, వరదలు, భూకంపాలు వచ్చినప్పుడు స్వయంసేవకులు ముందువరుసలో కనిపించారు. విద్య, ఆరోగ్యం, గ్రామాభివృద్ధి రంగాల్లో వేలాది ప్రాజెక్టులు నడిపిస్తున్నారు. నగరాల్లో మాత్రమే కాకుండా దూరపు గ్రామాల్లో కూడా ఆర్ఎస్ఎస్ సేవలు చేరాయి. రాజకీయ రంగంలోనూ ఈ కాలం చాలా ముఖ్యమైనది. భారతీయ జనతా పార్టీ బలంగా ఎదగడంలో ఆర్ఎస్ఎస్ కీలక పాత్ర పోషించింది. 2014లో నరేంద్ర మోడీ గారు ప్రధాని అయ్యారు. ఆయన ఆర్ఎస్ఎస్‌లో పెరిగిన నాయకుడు. ఈ విజయం ఆర్ఎస్ఎస్ కి కొత్త గౌరవాన్ని తీసుకువచ్చింది. తరువాత 2019లో కూడా బీజేపీ ఘన విజయం సాధించడం సంఘ ప్రభావాన్ని మరింత బలంగా చూపించింది. మోహన్ భాగవత్ "దేశం అంటే కేవలం రాజకీయం కాదు. అది సమాజం, సంస్కృతి, విలువలు, సేవా భావనల సమాహారం." అని చెబుతారు. ఆయన మాటలతో ఆర్ఎస్ఎస్ సమాజంలోని అన్ని వర్గాలను చేరుకోవడానికి ప్రయత్నిస్తోంది. మత, కుల, భాష వేరుపుల కంటే, అందరూ భారతీయులమనే భావనను ఆయన మరింత బలంగా ప్రతిపాదిస్తున్నారు.

నేడు మోహన్ భాగవత్ నాయకత్వంలో ఆర్ఎస్ఎస్ కేవలం ఒక సంస్థ కాదు, అది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సమాజ శక్తి. 100 ఏళ్ల ప్రయాణం తర్వాత కూడా యువతను ఆకర్షించగలిగిన శక్తిగా నిలబడటం మోహన్ భాగవత్ దూరదృష్టి వల్లే సాధ్యమైంది.

నేడు భారత రాజకీయాల్లో నరేంద్ర మోడీ పేరు ఒక ప్రత్యేక గుర్తింపు పొందింది. ఆయన కేవలం భారతదేశ ప్రధాని మాత్రమే కాదు, ప్రపంచ వేదికపై కూడా ఒక శక్తివంతమైన నాయకుడిగా నిలిచారు. కానీ మోడీ గారి ఈ ప్రయాణం వెనుక ఒక బలమైన పునాది ఉంది. ఆ పునాది పేరు ఆర్ఎస్ఎస్. నరేంద్ర మోడీ ం చిన్న వయ సులోనే ఆర్ఎస్ఎస్‌తో అనుబంధమయ్యారు. ఆయనకు చిన్నప్పటి నుంచే దేశం కోసం ఏదైనా చేయాలనే తపన ఉండేది. తన ఊరిలో జరిగే ఆర్ఎస్ఎస్ శాఖలకు వెళ్ళి వ్యాయామం, ఆటలు, దేశభక్తి గీతాలు నేర్చుకున్నారు. అక్కడ ఆయనలో క్రమశిక్షణ, సేవా భావన, కష్టపడే అలవాటు పెరిగింది. తరువాత ఆయన పూర్తి సమయ స్వయంసేవకుడిగా పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఈ నిర్ణయం ఆయన జీవితాన్ని మార్చేసింది. ఆర్ఎస్ఎస్‌లో ఆయన ఎన్నో బాధ్యతలు చేపట్టారు. గ్రామాలు, పట్టణాలు తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. సాధారణ ప్రజలతో కలిసిమెలిసి, వారి జీవన విధానం అర్థం చేసుకున్నారు. ఈ అనుభవమే ఆయనను ప్రజల మనసు గెలుచుకునే నాయకుడిగా తీర్చిదిద్దింది. మోడీ గారు ఎప్పుడూ చెప్పేది ఒకటే – "సేవే నా రాజకీయానికి ప్రాణం." ఈ ఆలోచన ఆయ నకు ఆర్ఎస్ఎస్ లోనే నేర్పబడింది. తర్వాత ఆయన రాజకీయ రంగంలోకి ప్రవే శించి, భారతీయ జనతా పార్టీ లో చేరారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన అభివృద్ధి నమూనా ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. కానీ ఆయనకు ధైర్యం, పట్టుదల, నిర్ణయశక్తి అన్నీ ఆర్ఎస్ఎస్ లో పొందిన శిక్షణ వల్లే వచ్చాయి. 2014లో ఆయన దేశ ప్రధాని అయ్యారు. ఆ విజయం వెనుక ఆర్ఎస్ఎస్ ఇచ్చిన మానసిక బలం, క్రమశిక్షణ స్పష్టంగా కనిపిస్తుంది. ప్రధాని అయ్యాక కూడా మోడీ గారు ఆర్ఎస్ఎస్ విలువలను మరిచిపోలేదు. ఆయన ఎప్పుడూ "దేశం ముందు, నేను తరువాత" అనే భావనతోనే పనిచేశారు. కేవలం అభివృద్ధి మాత్రమే కాదు, సంస్కృతి పరిరక్షణ, జాతీయతా భావన, సేవా కార్యక్రమాలు – ఇవన్నీ ఆయన పాలనలో ప్రతిఫలించాయి. 2019లో మళ్లీ ఘన విజయం సాధించడం ఆయనకు ప్రజలు ఇచ్చిన మద్దతు మాత్రమే కాదు, ఆర్ఎస్ఎస్ ఆలోచనలకు సమాజం ఇచ్చిన గౌరవం కూడా. నరేంద్ర మోడీ గారి కథ మనకు ఒక సత్యాన్ని గుర్తు చేస్తుం ది. ఒక నాయకుడు ఒక్కసారిగా తయారవ్వడు. చిన్నప్పటి నుంచే సంస్కారం, క్రమశిక్షణ, సేవా భావన కలిగినవారే భవిష్యత్తులో గొప్ప నాయకులుగా నిలుస్తారు. ఆర్ఎస్ఎస్ నరేంద్ర మోడీని అలాంటి నాయకుడిగా తీర్చిదిద్దింది.

1925లో నాగపూర్లో ఒక చిన్న ఇల్లులో ప్రారంభమైన ఆర్ఎస్ఎస్, నేడు ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందిన సమాజ శక్తిగా ఎదిగింది. డాక్టర్ హెడ్గేవార్ వేసిన విత్తనం, గురుజీ గోల్వాల్కర్ పెంచిన వృక్షం, శ్యాం ప్రసాద్ ముఖర్జీ వేసిన రాజకీయ పునాది, నరేంద్ర మోడీ వంటి నాయకులు అందించిన శక్తి బీఇవన్నీ కలిపి సంఘాన్ని నేటి స్థాయికి తీసుకువచ్చాయి. ఆర్ఎస్ఎస్ నేడు కేవలం ఒక సంస్థ కాదు, అది కోట్లాది మంది జీవితాలను మార్చిన ఉద్యమం. విద్య, ఆరోగ్యం, సేవ, గ్రామాభివృద్ధి, యువతలో దేశభక్తి పెంపొందించడంబీ ప్రతి రంగంలోనూ ఆర్ఎస్ఎస్ తన ముద్ర వేసింది. సహజ విపత్తులు వచ్చినప్పుడు ముందువరుసలో నిలిచి సేవ చేసిన స్వయంసేవకులు, పల్లెలో పాఠశాలలు నడిపించే గూరుకులాలు, పేదలకు సహాయం చేసే కార్యక్రమాలు బీఇవన్నీ ఆర్ఎస్ఎస్ సమాజానికి ఇచ్చిన గొప్ప బహుమతులు. కానీ ఈ ప్రయాణం అంతా సులభం కాదు. మహాత్మా గాంధీ హత్య తరువాత వచ్చిన నిషేధం, అనేక విమర్శలు, అపార్థాలు బీ ఇవన్నీ ఆర్ ఎస్ ఎస్‌కి సవాళ్లు అయ్యాయి. అయినప్పటికీ ఆర్ఎస్ఎస్ వెనకడుగు వేయలేదు. క్రమశిక్షణ, సేవ, దేశభక్తి అనే విలువలతో ముందుకు సాగింది. అదే దాని బలంగా మారింది. భవిష్యత్తులో కూడా ఆర్ఎస్ఎస్ ముందు పెద్ద బాధ్యతలు ఉన్నాయి. కొత్త తరాలకు సాంకేతికత, గ్లోబల్ ఆలోచనలు వస్తున్న ఈ కాలంలో వారికి భారతీయ సంస్కృతిని పరిచయం చేయడం, సమాజంలో ఐక్యత పెంపొందించడం, పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలను ఎదుర్కోవడానికి ప్రజలతో కలిసి పని చేయడం ఇవన్నీ ఆర్ ఎస్ ఎస్ ముందున్న పనులు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకలు కేవలం ఒక సంస్థ విజయోత్సవం కాదు, అది దేశం ముందుకు సాగిన శతాబ్దపు ప్రయాణానికి ప్రతీక. 1925లో నాగపూర్లో ఆరంభమైన ఒక చిన్న విత్తనం, నేడు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి కోట్లాది ప్రజలకు ప్రేరణగా నిలిచింది. డాక్టర్ హెడ్గేవార్ గారి కలలు, గురుజీ గోల్వాల్కర్ దూరదృష్టి, శ్యాం ప్రసాద్ ముఖర్జీ త్యాగం, మోహన్ భాగవత్ ఆధునిక దిశా నిర్దేశం, నరేంద్ర మోడీ వంటి నాయకుల ప్రేరణ బీఇవన్నీ కలసి ఆర్ఎస్ఎస్ ను ఒక శక్తివంతమైన జాతీయ ఉద్యమంగా తీర్చిదిద్దాయి. ఆర్ఎస్ఎస్ మనకు చెబుతున్న సందేశం ఒక్కటే %–% "సమాజం బలంగా ఉంటేనే దేశం బలంగా ఉంటుంది." ఈ ఆలోచనతోనే అది విద్య, ఆరోగ్యం, గ్రామాభివృద్ధి, సేవా కార్యక్రమాలు, యువతలో దేశభక్తి పెంపొందించడం వంటి అనేక రంగాల్లో ముందుకు సాగింది. ఈ శతాబ్ది ఉత్సవాలు మనకు గుర్తు చేస్తున్నాయి ఒక చిన్న ఆలోచన, ఒక చిన్న ప్రయత్నం కూడా సమాజం మీద ఎంతటి పెద్ద ప్రభావం చూపగలదో. ఆర్ఎస్ఎస్ ప్రయాణం మనందరికీ ఒక ప్రేరణ బీక్రమశిక్షణ, సేవ, త్యాగం, దేశభక్తి ఉంటే ఏ అసాధ్యమూ సాధ్యమవుతుందని.

## 4.6 ఎకరాలకు రూ.3,472 కోట్లు.. కళ్లు చెదిరే డీల్



దక్షిణ ముంబయిలోని నారీమన్ పాయింట్ ప్రాంతంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రికార్డు ధరకు 4.61 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. అందుకోసం ముంబయి మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు ఏకంగా రూ.3,472 కోట్లు చెల్లించింది. దీంతో ఈ ఏడాది భూమి కొనుగోళ్లలో ఇదే అత్యధిక ధర అని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. ఆర్‌బీఐ.. ముంబయి మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి కొనుగోలు చేసిన భూమి మంత్రాలయ, బాంబే హైకోర్టు, కొన్ని కార్పొరేట్ హెడ్‌క్వార్టర్లకు సమీపంలో ఉంది.

జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ప్రస్తుతం ఆర్బీఐ( కొనుగోలు చేసిన భూమిని వేలం వేయాలని ముంబయి మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ తొలుత భావించింది. అందుకోసం గతేడాది అక్టోబరులో ప్రణాళిక రచించింది. 1970 ప్రాంతంలో ప్రణాళికాబద్ధమైన వాణిజ్యకేంద్రంగా ఆవిర్భవించిన తర్వాత నారీమన్ పాయింట్‌లో తెర పైకి వచ్చిన మొట్టమొదటి భారీ భూవేలం ఇది. అయితే, ఈ టెండర్ రద్దయింది. తమ హెడ్‌క్వార్టర్స్‌ను విస్తరించుకోవాలని కేంద్ర బ్యాంకు ఆసక్తి చూపించడమే అందుకు కారణమని తెలిసింది. సెప్టెంబర్ 5న తాజా ఒప్పందం రిజిస్టర్ అయ్యింది. అందుకోసం రూ.208 కోట్ల స్టాంప్ డ్యూటీ చెల్లించినట్లు సమాచారం.

యాపిల్ 16 ప్రొ ఇక రాదు

విలువైన భూమి కొనుగోలుతో ఆర్‌బీఐ ముంబయి రియల్ఎస్టేట్ రంగంలో తన ఆస్తులను విస్తరించినట్లయింది. ముంబయి మింట్ రోడ్ హెడ్‌క్వార్టర్ సహా ఇతర చోట్ల ఆర్‌బీఐకి స్థిరాస్తులు ఉన్నాయి. సంస్థాగత ప్రయోజనాల కోసమే కొత్తగా కొనుగోలు చేసిన భూమిని ఆర్‌బీఐ అభివృద్ధి చేసే అవకాశం ఉంది. ఈ చర్య భారత ఆర్థిక రాజధానిలో కేంద్ర బ్యాంకు ఉనికిని బలోపేతం చేస్తుంది. ముంబయి మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ నగరంలో మరిన్ని ప్రాజెక్టులను విస్తరించాలని భావిస్తోంది. అందుకోసం దక్షిణ, మధ్య ముంబయిలోని విలువైన స్థలాలను విక్రయిస్తోంది. అలా వచ్చిన ఆదాయంతోనే కొత్త ప్రాజెక్టులు చేపట్టనుంది.

### నూతనంగా అమెజాన్ పే ఐసీఐసీఐ కార్డు భాగస్వామ్యం




అమెజాన్ పే మరియు ఐసీఐసీఐ బ్యాంక్ కలిసి అత్యధికంగా ఉపయోగించబడుతున్న కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును నవీకరించాయి. అక్టోబర్ 11, 2025 నుండి ఈ కార్డు అంతర్జాతీయ లావాదేవీలపై ఫారెక్స్ ఛార్జీని 1.99% కి తగ్గించనుంది. ప్రైమ్ వినియోగదారులకు అమెజాన్ పే ద్వారా షాపింగ్ మరియు ట్రావెల్ బుకింగ్స్‌పై 5% క్యాష్‌బ్యాక్, ఇతరులకు 3% క్యాష్‌బ్యాక్ అందించనుంది. వార్షిక ఫీజు లేకుండా, డిజిటల్ ఆన్‌బోర్డింగ్, తక్కువ ఫారెక్స్ చార్జీలు, మరియు అనేక క్యాష్‌బ్యాక్ లాభాలతో ఈ క్రెడిట్ కార్డు రోజువారీ ఖర్చులు మరియు ప్రయాణాలకు ఉత్తమ ఎంపికగా మారుతోంది.

### ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ గోల్డ్ లోన్ తో కలలు నెరవేర్చండి

ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ "సప్నా ఆప్కా, గోల్డ్ లోన్ హమారా" అనే నమ్మకంతో వ్యక్తిగత అవసరాలు, చిన్న వ్యాపారాల విస్తరణకు తక్షణ ఆర్థిక సహాయం అందిస్తోంది. తక్కువ డాక్యుమెంటేషన్‌తో అదే రోజున లోన్ డిస్బర్స్ చేస్తూ, ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు, అనుకూలమైన రీపేమెంట్ ఎంపికలు కల్పిస్తోంది. 1,500 నగరాల్లో 2,800 శాఖలతో, పట్టణాలు%-%గ్రామీణ ప్రాంతాలలో అందుబాటులో ఉంది. 80 లక్షలకుపైగా కస్టమర్ల విశ్వాసాన్ని గెలుచుకున్న ఈ సంస్థ, డిజిటల్ సేవల ద్వారా కూడా గోల్డ్ లోన్‌ను సులభంగా పొందే అవకాశాన్ని కల్పిస్తోంది. ఎంఎస్ఎంఈ ల అభివృద్ధికి మద్దతుగా ఐఐఎఫ్ఎల్ కీలక పాత్ర పోషిస్తోంది.

### బ్లెండర్స్ ప్రైడ్, ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్‌కు స్టైల్ భాగస్వామి




బ్లెండర్స్ ప్రైడ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ మరియు ఫిల్మ్‌ఫేర్ గ్లామర్ - స్టైల్ అవార్డ్స్ 2025 కలిసి ఫ్యాషన్, స్టైల్, మరియు సినీ ప్రముఖులను సత్కరించే వేడుకను నిర్వహించాయి. స్టైల్‌కు ప్రతీకలైన ఇషాన్ ఖట్టర్‌కు "ఫేస్ ఆఫ్ ఫ్యాషన్", తమన్నా భాటియాకు "మోస్ట్ డిజైరబుల్ (స్త్రీ)", అనన్య పాండేకు "బెస్ట్ యూత్ ఐకాన్ (స్త్రీ)" బహుమతులు అందించగా, ఈ అవార్డులు బ్లెండర్స్ ప్రైడ్ ఆధ్వర్యంలో ప్రకటించబడ్డాయి. ఈ భాగస్వామ్యం ద్వారా బ్రాండ్ ఫ్యాషన్ మరియు గ్లామర్ ప్రపంచంలో తన శక్తివంతమైన స్థానాన్ని మరింత బలోపేతం చేసింది.

### రిలోస్‌కు ఐదేళ్లు - భారత్‌లో నంబర్ వన్ షార్ట్ వీడియో ప్లాట్‌ఫారమ్




భారతదేశంలో రీల్స్ ప్రారంభమైన ఐదేళ్లలో, ఇది టీవీ, యూట్యూబ్ వంటి ఇతర ఫార్మాట్లను అధిగమించి అత్యధికంగా వీక్షించబడే షార్ట్-ఫారమ్ వీడియో ప్లాట్‌ఫారమ్‌గా నిలిచింది. 33 నగరాల్లో చేసిన సర్వేలో 92% మంది రీల్స్‌ను ప్రాధాన్యతగా ఎంచుకున్నారని, 95% మంది రోజూ వీక్షిస్తున్నారని గుర్తించబడింది. క్రియేటర్లకు ఇతర ప్లాట్‌ఫారమ్‌ల కంటే సుమారు 33% ఎక్కువ ఎంగేజ్‌మెంట్ రీల్స్ ఇస్తుండగా, ఫ్యాషన్, బ్యూటీ, సంగీతం రంగాల్లో ఎక్కువ వ్యూస్ సాధిస్తోంది. బ్రాండ్ డిస్కవరీలోనూ మెటా ప్లాట్‌ఫారమ్‌లు ముందుండగా, రీల్స్ ప్రకటనలు మెమొరబుల్‌గా, ప్రభావవంతంగా ఉంటాయని తేలింది. ఇలా రీల్స్ భారతదేశం వీడియో వినియోగాన్ని మార్చడమే కాక, సాంస్కృతిక ధోరణులకు దారితీస్తోంది.

### స్లీప్‌వెల్ మస్కిటో స్టిక్స్‌లో నిషేధిత రసాయనం బయటపడింది




ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో "స్లీప్‌వెల్" పేరుతో విక్రయిస్తున్న మస్కిటో రిపెల్లెంట్ ధూప దండలలో కేంద్ర ప్రభుత్వం ఆమోదించని "మెపర్‌ఫ్లూత్రిన్" అనే నిషేధిత రసాయనం ఉన్నట్టు హోం ఇన్సెక్ట్ కంట్రోల్ అసోసియేషన్ (హికా) ల్యాబ్ పరీక్షల ద్వారా వెల్లడించింది. ఈ స్టిక్స్‌ను అశికా ఇన్సెన్స్ ఇన్క్ తయారు చేస్తోంది. మస్కిటో రిపెల్లెంట్ల తయారీకి ఉపయోగించే రసాయనాలు తప్పనిసరిగా సిఐబిఆర్‌సి (సెంట్రల్ ఇన్సెక్టిసైడ్ బోర్డు) ఆమోదం పొందినవే కావాలన్న నిబంధనల్ని ఇవి ఉల్లంఘిస్తున్నాయి. సీఐఆర్ నంబర్ లేని ఉత్పత్తులు వాడటం ఆరోగ్యానికి ప్రమాదకరం. ఈ నిషేధిత ఉత్పత్తుల వాడకాన్ని వెంటనే నిలిపివేయాలని హికా ప్రజలకు హెచ్చరిస్తోంది.

### సేల్స్‌ఫోర్స్-జీనా సికో భాగస్వామ్యంతో ఆయుర్వేద డిజిటల్ మార్పు



ఆయుర్వేద వైద్యంలో డిజిటల్ మార్పు కోసం జీనా సికో లైఫ్‌కేర్, సేల్స్‌ఫోర్స్‌తో కలిసి పనిచేస్తోంది. క్వాడ్రాఫోర్ట్ టెక్నాలజీస్ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్ట్ అమలు చెందుతుండగా, విఓపిడి, కాల్ సెంటర్, మెడిసిన్ ఆర్డర్ ప్రాసెసింగ్ వంటి సేవలు సేల్స్‌ఫోర్స్ సర్వీస్ క్లౌడ్ మరియు మార్కెటింగ్ క్లౌడ్ ద్వారా ఏకీకృతమయ్యాయి. దీని ఫలితంగా కాల్ సెంటర్ స్పందన సమయంలో 50% మెరుగుదల, నెలకు 1,000 పైగా విఓపిడి సెషన్లు, మరియు ఏఐ ఆధారిత ఆరోగ్య ప్రచారాల ద్వారా కోట్ల మందికి సేవలు అందుతున్నాయి. ఈ భాగస్వామ్యం ఆధునిక సాంకేతికతతో ఆయుర్వేదాన్ని సమకాలీనమైన ఆరోగ్య పరిరక్షణగా మారుస్తోంది.

### గోవా స్ట్రీట్ రేస్ 2025 దక్షిణ ఆసియాలో మైలురాయి



గోవా ముఖ్యమంత్రి డా. ప్రమోద్ సావంత్ గోవా స్ట్రీట్ రేస్ 2025 ను అధికారికంగా ప్రకటించారు. ఇది దక్షిణ ఆసియాలో తొలి సముద్రతీర వీధిరేస్ సర్క్యూట్‌గా గుర్తింపు పొందింది. హెడ్‌ల్యాండ్ సదా, బొగ్డా వద్ద 3.2 కిలోమీటర్ల లెంగ్త్ ఉన్న ఈ ట్రాక్‌లో నవంబర్ 1-2 తేదీల్లో ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ రౌండ్ 4 జరుగనుంది. ఈ రేసులో ఇండియన్ రేసింగ్ లీగ్ , ఫార్ములా 4 ఛాంపియన్‌షిప్ ట్రాక్‌ను అలంకరించనున్నాయి. ప్రముఖులు జాన్ అబ్రహాం, అర్జున్ కపూర్, సౌరవ్ గంగూలీ, సుదీప్, నాగచైతన్య, డాక్టర్ స్వేతా సుందీప్ తమ సిటీ ఫ్రాంచైజీలతో ఈ వేడుకకు ప్రాణం పోస్తారు. ఈ మోటార్ రేసింగ్ ఈవెంట్ గోవాలో పర్యటన, ఉపాధి, గ్లోబల్ గౌరవాన్ని పెంచేందుకు దోహదపడనుంది. ఐఆర్ఎఫ్ 2025 దేశీయ రేసింగ్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లే మైలురాయిగా నిలవనుంది.

### వరుణ్, తారా కలకలలతో కల్కి 'జెన్' ఫ్యాషన్ ఘన ఆరంభం



సెప్టెంబర్ 10, 2025న హైదరాబాదులోని రాజకీయ ప్యాలెస్‌లో, కల్కి తమ తొలి స్వతంత్ర కౌచర్ ప్రదర్శన 'జెన్' కలలను తలచేలా నిర్వహించింది. "జెన్" అనేది ఉర్దూలో "మెదడు" అనే అర్థంతో రూపొందిన ఈ కలెక్షన్ ప్రాచీన కళను ఆధునికతతో మేళవించింది. వధూవరుల కోసం 60-70 డిజైన్లు ప్రదర్శించబడగా, జర్దోసీ, రేషం, మోతీలు వంటి సంప్రదాయ హస్తకళలు ఆధునిక శైలిలో కనిపించాయి. బాలీవుడ్ నటులు వరుణ్ ధావన్, తారా సుతారియా ప్రధాన ఆకర్షణగా మెరిశారు. ఈ గ్రాండ్ ఈవెంట్‌తో భారత కౌచర్‌కు కొత్త దిక్కు ఏర్పడింది. 'జెన్' ఇప్పుడు కల్కి షోరూమ్‌లు, వెబ్‌సైట్ ద్వారా అందుబాటులో ఉంది.

### వోల్క్స్‌వాగన్ కార్లపై పూర్తి జీఎస్టీ 2.0 తగ్గింపు ప్రయోజనాలు

వోల్క్స్‌వాగన్ ఇండియా తమ మొత్తం మోడళ్లపై జీఎస్టీ 2.0 తగ్గింపును వినియోగదారులకు పూర్తి స్థాయిలో అందించనున్నట్లు ప్రకటించింది. సెప్టెంబర్ 22, 2025 నుంచి ఇది అమలులోకి రానుంది. వర్చస్‌పై రూ.66,900 వరకు, టైగున్‌పై రూ.68,400 వరకు, టిగువాన్ ఆర్-లైన్‌పై రూ.3,26,900 వరకు తగ్గింపు లభించనుంది (ఎంచుకున్న వేరియంట్‌లపై మాత్రమే). అదనంగా, కొంతమంది మోడళ్లపై రూ.1.61 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ప్రత్యేక ఆఫర్లు కూడా అందుబాటులో ఉన్నాయి. ఖచ్చితమైన ధరల వివరాలకు సమీప వోల్క్స్‌వాగన్ షోరూమ్‌ను సంప్రదించాలని సూచించింది.

### హైదరాబాద్‌లో విశిష్టమైన ఫార్మా-ల్యాబ్ టెక్ ఎగ్జిబిషన్‌కు సిద్ధం




అనలిటికా ల్యాబ్ ఇండియా మరియు ఫార్మా ప్రో - ప్యాక్ ఎక్స్‌పో 2025 సెప్టెంబర్ 18-20 వరకు హైదరాబాదు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనుంది. 50,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 650కి పైగా ఎగ్జిబిటర్లతో భారీ స్థాయిలో ఈ ట్రేడ్ ఫెయిర్ జరుగుతుంది. ల్యాబ్ ఆటోమేషన్, ఏఐ, ప్యాకేజింగ్, ఇంటర్నేషనల్ పవిలియన్లు, స్టార్టప్ ఇన్నొవేషన్లు ముఖ్య ఆకర్షణలు. భారత క్రికెట్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఈ ఈవెంట్‌కి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నాడు. మూడు రోజుల కాన్ఫరెన్స్‌లో ల్యాబ్ ప్రొడక్టివిటీ, ఫార్మా రాబోటిక్స్, క్వాలిటీ - రెగ్యులేటరీ శ్రేష్ఠత పై చర్చలు జరగనున్నాయి.

## స్వల్ప లాభాల్లో దేశీయ మార్కెట్ సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 123 పాయింట్లు పెరగ్గా.. నిఫ్టీ 25,000 మార్క్ దాటింది. గురువారం ఉదయం 81,217.30 వద్ద ప్రారంభమైన సూచీ ఫ్లాట్‌గా కదలాడింది. చివరకు 123 పాయింట్లు లాభపడి 81,642.22 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 39.45 పాయింట్లు పెరిగి 25,012.55 వద్ద ముగిసింది. రూపాయి మారకం విలువ డాలర్‌తో పోలిస్తే 33 పైసలు తగ్గి 88.44 వద్ద ఉంది. స్వెలెక్ట్ ఎనర్జీ సిస్టమ్స్ లిమిటెడ్, సిగాచి ఇండస్ట్రీస్, గ్రీన్‌ప్యానెల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, పిక్కాడిలీ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్, మోహిత్ ఇండస్ట్రీస్ వంటి కంపెనీలు టాప్ గెయినర్స్ జాబితాలో చేరగా.. గుడ్ లక్ ఇండియా, అఫర్డబుల్ రోబోటిక్ %ఒ% ఆటోమేషన్, రోబస్ట్ హోటల్స్ లిమిటెడ్, ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్, డైనమిక్ ప్రొడక్ట్స్ లాభాల బాట పట్టాయి.

## ఈఎంఐలో ఫోన్ కొనేవారికి ఆర్బీఐ భారీ షాక్



మీరు ఈఎంఐ పద్ధతిలో ఫోన్ కొనుగోలు చేయాలనుకుంటున్నారా? అయితే ఈ వార్త మీకోసమే. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త నిబంధనను పరిశీలిస్తున్నట్లు సమాచారం అందింది. ఈ కొత్త రూల్ ప్రకారం.. ఒక కస్టమర్ వాయిదాల పద్ధతిలో మొబైల్ కొనుగోలు చేసి, సకాలంలో ఈఎంఐ చెల్లించకపోతే.. ఆయా బ్యాంకులు, రుణ సంస్థలు ఆ ఫోన్‌ను రిమోట్‌గా లాక్ చేస్తాయి. ఈ నిర్ణయానికి ఆర్బీఐ త్వరలో అనుమతి ఇవ్వనుంది. వినియోగదారుల వాస్తవ ప్రయోజనాలను కాపాడుతూనే, బ్యాంకుల మొండి రుణాలను తగ్గించడానికి ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. ఫోన్లతో సహా మూడింట ఒక వంతు కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ భారతదేశంలో చిన్న-టికెట్ వ్యక్తిగత రుణాలపై కొనుగోలు చేస్తున్నట్లు హోమ్ క్రెడిట్ ఫైనాన్స్ 2024 అధ్యయనం చూపించింది. గతేడాది ఇలాగే బ్యాంకులు, రుణ సంస్థలు ఈఎంఐలు తిరిగి కట్టకపోతే మొబైల్ ఫోన్‌లను లాక్ చేయడానికి ప్రయత్నించాయి. ఈ నిర్ణయాన్ని తప్పుబట్టిన ఆర్బీఐ.. ఈ చర్యలను అడ్డుకుంది. అయితే ఇప్పుడు ఇలాంటి నిరర్థక రుణాలు పెరిగిపోతుండటంతో రికవరీ పెంచుకోవడంలో భాగంగా కస్టమర్ల ఫోన్‌లను లాక్ చేసేందుకు ఆర్బీఐ రుణ సంస్థలకు అనుమతి ఇచ్చే ఆస్కారం ఉందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. మొదటగా బ్యాంకులు, రుణసంస్థలతో ఆర్బీఐ సంప్రదింపులు జరపనుంది. అనంతరం ఫోన్-లాకింగ్ మెకానిజమ్‌పై మార్గదర్శకాలను ప్రవేశ పెట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. కానీ.. ఇక్కడ మరో ముఖ్యమైన పాయింట్ ఉంది. సకాలంలో ఈఎంఐలు చెల్లించకపోతే తమ ఫోన్‌ను లాక్ చేస్తామని ముందుగానే కస్టమర్లకు తెలియజేయాల్సి ఉంటుంది.

## ఐటీఆర్ ఫైలింగ్ గడువు సమీపిస్తోంది..




ఐటీఆర్ ఫైలింగ్ గడువు దగ్గర పడుతోంది. ఇంకా అనేక మంది రిటర్న్లు ఫైల్ చేయలేదు. చాలామంది పన్ను చెల్లింపుదారులు గడువు మళ్లీ పొడిగిస్తారేమోనని ఆశతో ఉన్నారు. కానీ ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి ప్రకటన రాలేదు. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైలింగ్ గడువు సమీపిస్తోంది. అయినా కూడా లక్షలాది మంది పన్ను చెల్లింపుదారులు ఇప్పటికీ తమ రిటర్న్‌లను సమర్పించలేదు. ఇంకా టైమ్ ఉంది, గడువు పొడిగించొచ్చనే ఆశలతో ఉన్నారు. కానీ పొడిగింపు గురించి ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఫైనాన్షియల్ ఇయర్ 2024-25కి సంబంధించిన ఐటీఆర్‌లను సెప్టెంబర్ 15, 2025లోపు ఫైల్ చేయాల్సి ఉంటుంది.

ఫైన్స్ నుంచి సమయం తక్కువగా ఉంది. చివరి నిమిషంలో తొందరపాటు, సైట్‌లో ట్రాఫిక్, టెక్నికల్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఆలస్యం చేయకుండా, వెంటనే ఐటీఆర్ ఫైలింగ్ ప్రారంభించండి. ఇది మీ పర్సనల్ ఫైనాన్స్ డిసిప్లిన్‌కు మాత్రమే కాదు. వడ్డీలు, జరిమానాల నుంచి తప్పించుకోవడానికీ ఉపయోగపడుతుంది. మొదట ఈ గడువు జూలై 31గా ఉండగా, మే నెలలో ప్రభుత్వం దీన్ని పొడిగించింది. కారణం? కొత్త ఐటీఆర్ ఫారమ్‌లు, టెక్నికల్ సిస్టమ్ అప్‌డేట్స్ ఆలస్యం. కానీ ఇప్పుడు ఈ గడువుకు కేవలం 4 రోజులు మాత్రమే మిగిలి ఉంది.

ఎందుకు ఇంకా ఫైల్ చేయలేదు?

పోర్టల్ సమస్యలు: ఐటీఆర్ వెబ్‌సైట్‌లో టెక్నికల్ గ్లిచెస్ రిఫండ్ ఆలస్యం: రిటర్న్ల ప్రాసెసింగ్, రిఫండ్‌లలో జాప్యం సమయం లేకపోవడం: చార్టెడ్ అకౌంటెంట్స్ వద్ద పని ఒత్తిడి, సమయం కొరత ఈ సమస్యల వల్ల చాలామంది గడువు మరింత పొడిగించాలని కోరుతున్నారు

ఇప్పటివరకు ఎంతమంది ఫైల్ చేశారు?

ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్తా తాజా డేటా (సెప్టెంబర్ 10, 2025 వరకు) ప్రకారం 5 కోట్లకు పైగా రిటర్న్లు ఫైల్ అయ్యాయి. వీటిలో 4.63 కోట్లు ఈ-వెరిఫై కాగా, 3.35 కోట్లు ప్రాసెస్ అయ్యాయి. కానీ లక్ష్యం? 8 కోట్లు. దీని కోసం రోజుకు 54 లక్షల రిటర్న్లు ఫైల్ కావాలి. కానీ సెప్టెంబర్ 10న కేవలం 16 లక్షలు మాత్రమే ఫైల్ అయ్యాయి. ఈ అంచనా ప్రకారం చూస్తే మాత్రం లక్ష్యాన్ని చేరుకోవడం కష్టమని చెప్పవచ్చు.

## ఈ 65 కార్ల ధరలు భారీగా తగ్గాయి..



ఈ 65 కార్ల ధరలు భారీగా తగ్గాయి.. ఏ మోడల్ కారు ధర ఎంత తగ్గిందో ఫుల్ లిస్ట్ ఇదే..జీఎస్టీ 2.%ా%.. నిత్యావసరాల ధరలు ఎంత తగ్గుతాయో ఏమో స్పష్టత రాలేదు. కానీ కార్ల ధరలపై క్లారిటీ వచ్చేసింది. అయితే ఏ కారు ధర ఎంత తగ్గుతుందో ఫుల్ లిస్ట్ వచ్చింది.

మహీంద్రా కంపెనీ: బొలెరో నియో రూ. 1 లక్ష 27 వేలు, ఎక్స్ యువి 3 ఎక్స్ ఓ పెట్రోల్ మోడల్ రూ. 1లక్ష 40 వేలు %ఒ% డీజిల్ మోడల్ రూ. 1లక్ష 56 వేలు, థార్ రేంజ్ రూ. 1లక్ష 35 వేలు వరకు, థార్ రోక్స్ రూ. 1లక్ష 33 వేలు, స్కార్పియో క్లాసిక్ రూ. 1లక్ష 01 వేలు, స్కార్పియో ఎన్ రూ. 1లక్ష 45 వేలు, ఎక్స్ యువి700 రూ. 1లక్ష 43 వేలు ధర తగ్గింది.

టాటా మోటార్స్ : టియాగో రూ. 75వేలు, టిగోర్ రూ. 80వేలు, ఆల్ట్రోజ్ రూ. 1 లక్ష10 వేలు, పంచ్ రూ. 85 వేలు, నెక్సాన్ రూ. 1లక్ష55 వేలు, హారియర్ రూ. 1లక్ష40 వేలు, సఫారీ: రూ. 1లక్ష45 వేలు, కర్వ్ రూ. 65 వేలు తగ్గింది.

రేంజ్ రోవర్ కార్ల పై రూ. 30.4 లక్షల వరకు ధర తగ్గింది

4.4 పి ఎస్ వి ఎల్ డబ్ల్యూబి : రూ. 30.4 లక్షలు

3.0 డి ఎస్ వి ఎల్ డబ్ల్యూబి : రూ. 27.4 లక్షలు

3.0 పి ఆటోబయోగ్రఫీ: రూ. 18.3 లక్షలు

3.0%ణ% హెచ్ ఎస్ఈ : రూ. 16.5 లక్షలు

రేంజ్ రోవర్ స్పోర్ట్ - రూ. 19.7 లక్షలు

4.4 ఎస్వి ఎడిషన్ టూ: రూ. 19.7 లక్షలు

4.4 ఆటోబయోగ్రఫీ: రూ. 14.1 లక్షలు

3.0డి/3.0పి డైనమిక్ మెచ్ ఎస్ఈ : రూ. 9.8 లక్షలు

రేంజ్ రోవర్ వెలార్ - రూ. 6 లక్షల వరకు

2.0డి/2.0పి ఆటోబయోగ్రఫీ: రూ. 6 లక్షలు

రేంజ్ రోవర్ ఎవోక్ - రూ. 4.6 లక్షలు

2.0డి/2.0పి ఆటోబయోగ్రఫీ: రూ. 4.6 లక్షలు

డిఫెండర్ - రూ. 18.6 లక్షల వరకు తగ్గింపు

4.4పి 110 ఓక్టా ఎడిషన్ వన్: రూ. 18.6 లక్షలు

4.4పి 110 ఓక్టా : రూ. 17.3 లక్షలు

5.0పి 110 ఎక్స్-డైనమిక్ హెచ్ ఎస్ ఈ : రూ. 9.9 లక్షలు

3.0డి 110 ఎక్స్-డైనమిక్ హెచ్ ఎస్ ఈ: రూ. 9 లక్షలు

2.0 పి 110 ఎక్స్-డైనమిక్ హెచ్ ఎస్ ఈ: రూ. 7 లక్షలు

డిస్కవరీ - రూ. 9.9 లక్షల వరకు

3.0డి టెంపెస్ట్: రూ. 9.9 లక్షలు

3.0డి డైనమిక్ హెచ్ ఎస్ ఈ: రూ. 9.3 లక్షలు

డిస్కవరీ స్పోర్ట్ - రూ. 4.6 లక్షల వరకు

2.0డి/2.0పి డైనమిక్ ఎస్ఈ : రూ. 4.6 లక్షలు తగ్గింది.

కియా కార్ల ధర రూ. 4 లక్షల 48 వేలు వరకు తగ్గాయి

కియా - రూ. 4లక్షల 48 వేల వరకు

సోనెట్: రూ. 1లక్ష64 వేలు

సైరోస్: రూ. 1లక్ష86 వేలు

సెల్టోస్: రూ. 75,372

కారెన్స్: రూ. 48,513

కేరెన్స్ క్లావిస్: రూ. 78,674

కార్నివాల్: రూ. 4లక్షల 48 వేలు తగ్గింది.

టయోటా కార్ల ధర కూడా రూ. 3 లక్షల 49 వేలు తగ్గింది.

ఫార్చ్యూనర్: రూ. 3 లక్షల 49 వేలు

లెజెండర్: రూ. 3లక్షల 34వేలు

హిలక్స్: రూ. 2 లక్షల 52 వేలు

వెల్‌ఫైర్: రూ. 2లక్షల 78వేలు

కామ్రీ: రూ. 1లక్ష 1వెయ్యి

ఇన్నోవా క్రిస్టా: రూ. 1లక్ష 80 వేలు

ఇన్నోవా హైక్రాస్: రూ. 1 లక్ష 15వేలు

### పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తెచ్చే అవకాశం ఉందా.. సీబీఐసీ చైర్మన్ క్లారిటీ



జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్?

సిబిఐసి చైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలను గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జిఎస్‌టి) లోకి తీసుకొచ్చే విషయంపై చాలా రోజులుగా చర్చ జరుగుతోంది. కానీ, ఇప్పుడు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్ చైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ దీనిపై కొత్త అప్‌డేట్ ఇచ్చారు. సంజయ్ కుమార్ అగర్వాల్ చెప్పిన ప్రకారం, పెట్రోల్, డీజిల్‌పై ఇప్పుడు సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, వ్యాల్యూ యాడెడ్ ట్యాక్స్ ( రాష్ట్ర పన్ను) విధిస్తున్నారు. ఈ రెండు పన్నులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు భారీ ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయి. అందుకే, ఈ ఇంధనాలను జిఎస్‌టి లోకి తీసుకొచ్చేందుకు ప్రస్తుతం అవకాశం లేదన్నారు.

కేంద్ర ఆర్థిక మంత్రి ఏమన్నారు?

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఈ విషయంపై ప్రస్తావించారు. మేము చట్టపరంగా పెట్రోల్, డీజిల్‌ను జిఎస్‌టి లోకి తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. కానీ, ఈ నిర్ణయానికి రాష్ట్రాలు కూడా సిద్ధంగా ఉండాలని ఆమె సూచించారు. అంటే, బంతి ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాల కోర్టులో ఉంది. రాష్ట్రాలు ఒప్పుకుంటే, జిఎస్‌టి కౌన్సిల్‌లో ట్యాక్స్ రేటు గురించి చర్చించి, చట్టం చేయవచ్చు.

2017లో జిఎస్‌టి అమలు చేసినప్పటి నుంచి పెట్రోల్, డీజిల్, మద్యం వంటి వాటిని దీని పరిధిలోకి తీసుకొచ్చే ప్రసక్తే లేదన్నారు. ఎందుకంటే, ఈ ఉత్పత్తులపై వచ్చే ఎక్సైజ్ డ్యూటీ, వ్యాట్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు భారీ ఆదాయం వస్తోంది.

కొన్ని రాష్ట్రాలకు అయితే ఈ పన్నులు వాళ్ల మొత్తం ట్యాక్స్ ఆదాయంలో 25-30% వరకు ఉంటాయి. అందుకే, రాష్ట్రాలు ఈ ఆదాయాన్ని వదులుకోవడానికి ఇష్టపడటం లేదు. పైగా, ఈ పన్నుల ద్వారా ధరలను నియంత్రించడం, వినియోగాన్ని ప్రభావితం చేయడం వంటి అధికారం కూడా రాష్ట్రాలకు ఉంటుంది.

### బిగ్ ఐపీఓ.. టాటా నుంచి 2 బిలియన్ డాలర్లు!




టాటా గ్రూప్‌నకు చెందిన బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ టాటా క్యాపిటల్ ఐపీఓ ద్వారా 2 బిలియన్ డాలర్లు సమీకరించేందుకు అనుమతులు కోరుతూ, ప్రాథమిక పత్రాలను సెబీకి త్వరలో అందించనుంది. ఈ విషయాన్ని బ్లూంబర్గ్ తన రిపోర్ట్‌లో వెల్లడించింది. ఈ ఆఫర్‌లో భాగంగా టాటా సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ 23 కోట్ల షేర్లను విక్రయించనుంది. దీంతోపాటు ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ మరో 3.58 కోట్ల షేర్లను విక్రయించనుంది. అదనంగా ప్రైమరీ రైజ్ ద్వారా కంపెనీ మరో 21 కోట్ల షేర్లను జారీ చేయనుంది. 2023 నవంబర్‌లో టాటా టెక్నాలజీస్ అరంగేట్రం తర్వాత.. గత కొన్నేళ్లలో టాటా గ్రూప్‌కి ఇది రెండో ఐపీఓ అవనుంది. ఇది భారత ఆర్థిక రంగంలోనే అతిపెద్ద ఐపీఓ కానుంది. 2025 జూన్ త్రైమాసికంలో టాటా క్యాపిటల్ రూ.1,040.93 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. ఇదే త్రైమాసికంలో గతేడాది కంపెనీ లాభం రూ.472.21 కోట్లు మాత్రమే. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం అప్పర్ లేయర్ ఎన్‌బీఎఫ్‌సీలు మూడేళ్ల లోపు తప్పనిసరిగా లిస్ట్ కావాలి. కాగా 2022 సెప్టెంబర్‌లో టాటా క్యాపిటల్‌ను అప్పర్ లేయర్ ఎన్‌బీఎఫ్‌సీగా ఆర్‌బీఐ వర్గీకరించింది.

### ఉత్తరాఖండ్‌లో 7 ఏళ్ళ కోకా-కోలా యాపిల్ విజయగాథ



ఉత్తరాఖండ్‌లోని భీమతాల్‌లో కోకా-కోలా ఇండియా ఫౌండేషన్ (ఆనందన) %ఒ% ఇండో-డచ్ హార్టికల్చర్ టెక్నాలజీస్ సంయుక్తంగా చేపట్టిన ప్రాజెక్ట్ "ఉన్నతి యాపిల్" 7 ఏళ్ల విజయాన్ని పురస్కరించుకొని, 50 మంది పురోగమన రైతులను సన్మానించింది. 2018లో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్, అధిక దిగుబడి కోసం హై-డెన్సిటీ యాపిల్ సాగును పరిచయం చేసింది. మహిళా రైతులు, యువకులు తమ జీవితాల్లో స్థిరత సాధించారని పూనం గౌర్, శశ్వత్ బిష్ట్ వంటి రైతులు చెప్పారు. ఇప్పటివరకు 4 లక్షల మందికి పైగా రైతులకు మద్దతు ఇచ్చిన "ఉన్నతి" ప్రాజెక్ట్, దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాల్లో 7 పంటల సాగును పునరుత్తేజితం చేస్తోంది.

### మెర్క్యురీ ఈవీ టెక్ కు 'ముషక్ ఈవీ' తయారీకి అనుమతి



హైదరాబాద్‌లో మెర్క్యురీ ఈవీ టెక్నాలజీస్ లిమిటెడ్‌కు తన బ్యాటరీ ఆధారిత నాలుగు చక్రాల గూడ్స్ కెరియర్ "ముషక్ ఈవీ" తయారీకి అనుమతి లభించింది. పూర్తిగా భారత్‌లో తయారైన ఈ వాహనం 'మెయిడ్ ఇన్ ఇండియా'గా గుర్తింపు పొందింది. ఇది ప్రభుత్వ సబ్సిడీకి అర్హత కలిగి ఉంది. కంపెనీ భవనగర్‌లో కొత్త షోరూమ్ ప్రారంభించింది. గుజరాత్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ - ఇండస్ట్రీలో కొరియా ఈ-మొబిలిటీ సంఘంతో టెక్నాలజీ మార్పిడి చర్చలు కూడా నిర్వహించారు. మెర్క్యురీ ఈవీ టెక్ ఇప్పటికే వివిధ రకాల ఈవీ ఉత్పత్తులను తయారుచేస్తుండగా, వడోదరలోని తన పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రంలో ఈవీ బస్సులు, కార్లు, లిథియం అయాన్ బ్యాటరీలపై పరిశోధనలు చేస్తోంది.

### భక్తి పర్యటనలో వృద్ధి, సమూహ ప్రయాణాలు, త్వరిత బుకింగ్లు

భక్తి పర్యటనలు భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రయాణ విభాగంగా మారాయి. ఆర్థిక సంవత్సరం 24-25లో 56 భక్తి గుడివాన్ల వద్ద హోటల్ బుకింగ్లు 19% పెరిగాయి. పర్యాటకులు ఎక్కువగా ఒక రాత్రి మాత్రమే ఉండటానికి ఇష్టపడుతూ, సమూహంగా ప్రయాణిస్తారు. ₹7,000 కంటే ఎక్కువ ధర గల హోటల్ గదుల బుకింగ్లు కూడా 20% పెరిగాయి. గత మూడు సంవత్సరాలలో కొత్త హోటల్స్, హోమ్‌స్టేలు విస్తృతంగా ఏర్పాటు అయ్యాయి. భక్తి పర్యటనతో పాటు విశ్రాంతి ప్రయాణాలు కూడా కలిపి పర్యాటకులు ప్రయాణిస్తున్నారు. మేక్‌మైట్రిప్ "భక్తులకు ఇష్టమైనది" పేరుతో గుడివానలకు దగ్గరగా ఉన్న విశ్రాంతి స్థలాలను సూచిస్తూ భక్తి పర్యాటకులకు సౌకర్యాలను అందిస్తోంది.

### కెనాన్ ఈఓఎస్ సీ50 సినిమా కెమెరా పరిధి విస్తరణ



కెనాన్ కొత్త ఈఓఎస్ సీ50 కెమెరాను ప్రకటించింది, ఇది పూర్తి-ఫ్రేమ్, హైబ్రిడ్ సినిమా కెమెరాగా పనిచేస్తుంది. ఇది 7కే సీఎంఓఎస్ సెన్సార్ మరియు అధునాతన ప్రాసెసర్ కలిగి ఉండటం వల్ల 7కే 60ఎఫ్‌పిఎస్ రా వీడియోలు మరియు 32 మెగాపిక్సెల్ స్టిల్స్ తీసుకోవచ్చు. స్మాల్, లైట్ వెయిట్ డిజైన్‌తో వీడియో మరియు ఫోటోలు రెండింటికీ అనువైన ఈ కెమెరా, వేరియస్ రికార్డింగ్ ఫార్మాట్లు, రెండు కార్డ్ స్లాట్లు, ఎక్స్ఎల్ఆర్ ఆడియో ఇన్‌పుట్స్, లైవ్ స్ట్రీమింగ్ సపోర్ట్ వంటి ఆధునిక ఫీచర్లతో కూడుకున్నది. సౌకర్యవంతమైన మాడ్యులర్ రూపకల్పనతో వేరియబుల్ ఆరియెంటేషన్ సపోర్ట్, కనెక్టివిటీతో ప్రొఫెషనల్ ఫిల్మ్ ప్రొడక్షన్స్ కోసం అనుకూలంగా ఉంటుంది. ధర ₹2,99,900.

### ఎన్ఎస్ఈ మ్యూచువల్ ఫండ్ ట్రాన్సాక్షన్లు రికార్డు సాధన

ఎన్ఎస్ఈ ఇండియా కొత్త మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్ ప్లాట్‌ఫారమ్‌లో 2025 సెప్టెంబర్ 10న ఒకే రోజు 15 లక్షలపైగా ట్రాన్సాక్షన్లు విజయవంతంగా నిర్వహించడం ద్వారా ఒక విశిష్ట మైలురాయి చేరుకుంది. ఈ విజయానికి సభ్యులు, డిస్ట్రిబ్యూటర్ల విశ్వాసం మరియు సహకారం కీలకం అయింది. మార్పుల సమయంలో అందించిన సహకారానికి ఎన్ఎస్ఈ కృతజ్ఞతలు తెలియజేస్తూ, వినియోగదారుల నుండి వచ్చిన సూచనలు, అభిప్రాయాలను స్వీకరించి సేవలను మెరుగుపరచేందుకు నిరంతరం కట్టుబడి ఉంటామని తెలిపింది.

### అర్థ భారత్ $3 బిలియన్ ఓయుఎం కోసం ప్రపంచ విస్తరణ

ఆర్థ భారత్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ ఐఎఫ్ఎస్‌సి ఎల్ఎల్‌పి, 2030 నాటికి %వి%3 బిలియన్ ఆస్తుల నిర్వహణ లక్ష్యంతో గిఫ్ట్ సిటీ, అబుదాబి, మారిషస్ తదితర ప్రాంతాల్లో ప్రపంచ వ్యాప్తంగా తన కార్యకలాపాలను విస్తరిస్తోంది. మధ్యప్రాచ్య ప్రాంతంలో ప్రధానంగా అబుదాబి గ్లోబల్ మార్కెట్స్‌లో తమ ఉనికిని పెంచుతూ, భారతీయ ప్రవాసులు మరియు సార్వభౌమ నిధుల పెట్టుబడులను ఆకర్షించడానికి కొత్త కార్యాలయాలు ఏర్పాటుచేస్తుంది. వివిధ ఫీడర్ ఫండ్లు ప్రవేశపెట్టి, గ్లోబల్ మార్కెట్లలో పెట్టుబడులను మరింత విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. భవిష్యత్ వృద్ధికి పెద్ద స్థాయి కార్యాలయాలు, పెట్టుబడి బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ రంగంలో తమ స్థానాన్ని బలోపేతం చేసుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది.

### కోటెక్ హెల్త్‌కేర్ ఐపీవోకు సెబీకి దరఖాస్తు




ఫార్మా సీడీఎంవో రంగంలో పనిచేస్తున్న కోటెక్ హెల్త్‌కేర్ లిమిటెడ్ తన ఐపీవో కోసం సెబీకి ముసాయిదా పత్రాలు దాఖలు చేసింది. ఈ ఐపీవోలో రూ. 295 కోట్ల విలువైన తాజా షేర్ల జారీతో పాటు 60 లక్షల షేర్లను ఓఎఫ్ఎస్ ద్వారా విక్రయించనుంది. ఉత్తరాఖండ్‌లో ఉన్న తయారీ ప్లాంట్ సామర్థ్యాన్ని 4,051 మిలియన్ యూనిట్ల నుంచి 12,007 మిలియన్ యూనిట్లకు విస్తరించడానికి నిధులను వినియోగించనుంది. ట్యాబ్లెట్లు, క్యాప్సూల్స్, ఇంజెక్టబుల్స్ వంటి విస్తృత ఉత్పత్తులను తయారు చేసే సామర్థ్యం ఉన్న ఈ సంస్థ, 2023-25 మధ్యకాలంలో 52.72% వార్షిక ఆదాయ వృద్ధిని సాధించింది.

### హైదరాబాద్‌లో ఎంజి సెలెక్ట్ లగ్జరీ యుగాన్ని ప్రారంభించింది



హైదరాబాద్ బంజారా హిల్స్‌లో ఎంజి సెలెక్ట్ కొత్త ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించి, తెలంగాణలో కొత్త తరహా లగ్జరీ కార్ల యుగాన్ని ప్రారంభించింది. 'లగ్జరీని తిరిగి ఊహించుకోవడం' సూత్రంతో, ఈ సెంటర్ ద్వారా వినియోగదారులకు ప్రాముఖ్యమైన సేవలు, కొత్త సాంకేతికత, సుస్థిరత కలగలిపిన లగ్జరీ అనుభవాన్ని అందించనుంది. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి చంద్రశేఖర్ పెమ్మసాని గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కేంద్రంలో ఎంజి సైబర్‌స్టర్ (విశ్వంలో వేగవంతమైన ఎంజి ఎలక్ట్రిక్ కన్వర్టిబుల్) మరియు ఎంజి ఎం9 (ప్రెసిడెన్షియల్ లిమోసిన్) ప్రదర్శనకు ఉంచబడ్డాయి. ఎంజి సైబర్‌స్టర్ ధర ₹74.99 లక్షలు కాగా, ఎంజి ఎం9 ధర ₹69.90 లక్షలుగా ఉంది.

### ఆంధ్ర పొగాకు రంగ పునరుత్థానానికి ఎఫ్‌డిఐ కీలకం




ఆంధ్రప్రదేశ్‌లోని ₹12,000 కోట్ల విలువగల పొగాకు రంగం ధరల పతనం, ప్రపంచ మార్కెట్ ఒత్తిళ్లతో తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ముఖ్యంగా హెచ్‌డి బర్లీ ధరలు క్షీణించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ రంగంలో మౌలిక వసతులు, ట్రేసబిలిటీ, ప్రాసెసింగ్ సదుపాయాల అభివృద్ధికి ₹2,000 కోట్ల వరకూ అవసరం ఉన్నప్పటికీ, సరైన విధానాలేమీ అమలులో లేవు. దీనికి పరిష్కారం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) కావాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. బ్రెజిల్, ఫిలిప్పీన్స్ వంటి దేశాలు ఎఫ్‌డిఐ ద్వారా తమ రంగాలను ఆధునీకరించగా, ఆంధ్ర రాష్ట్రం ఇప్పటికీ పాత విధానాలకే పరిమితమై ఉంది. సరైన విధంగా విదేశీ భాగస్వామ్యాలను అనుమతిస్తే, రైతుల ఆదాయాలు 20%-%25% పెరగడంతో పాటు, ఆంధ్ర పొగాకు ప్రపంచ స్థాయిలో తిరిగి నిలవవచ్చు.

### హీరో నానితో ఆశీర్వాద్ మసాలా ప్రచార కార్యక్రమం



హైదరాబాద్: - నేచురల్ స్టార్ నాని నటించిన "దమ్ముమీదే, స్టార్ మీరే" పేరుతో నూతన ప్రచార కార్యక్రమాన్ని ఐటిసి యొక్క ఆశీర్వాద్ మసాలా ప్రారంభించింది. ఆంధ్ర తెలంగాణ వాసుల జంట అభిరుచులు దమ్దార్ ఆహారం, సినిమాను వేడుక జరుపుతోన్న, ఈ ప్రచారం గృహిణులను లక్ష్యంగా చేసుకుంటుందనిఐటీసీ లిమిటెడ్ వద్ద స్పైసెస్, ఫుడ్స్ డివిజన్ బిజినెస్ హెడ్ పియూష్ మిశ్రా అన్నారు. సూపర్ స్టార్ గుర్తింపుతో వారి పాకశాస్త్ర ప్రావీణ్యాన్ని ప్రశంసిస్తుంది. ఇప్పుడు, ఈ ఉత్సాహం స్మార్ట్‌ఫోన్‌ల నుండి వెండితెరకు పయనిస్తోంది, పోటీలో విజేతగా నిలిచిన వారు అసలైన సినిమా థియేటర్ ప్రకటనలలో నానితో కలిసి కనిపించనున్నారన్నారు."కిక్కిరిసిన థియేటర్‌లో కూర్చుని ఉన్నప్పుడు, నాని స్వయంగా వారి పేరు పిలిచి, మీరు కూర్చున్న సీటు వైపు చూపుతూ, వారి పోస్టర్‌ను మెచ్చుకున్నట్లు తరహా అనుభూతులను తాము గృహిణులకు బహుమతి ఇవ్వాలనుకున్నామని చెప్పారు. దమ్ముమీదే, స్టార్ మీరే' అనేది కేవలం ట్యాగ్‌లైన్ కాదని, ఇది ఒక ప్రచార ఉద్యమం గా తీర్చిదిద్దినట్టు చెప్పారు. గృహిణులుగా ఉన్న మహిళలు గుర్తింపు కోసం అడగరు, వారు స్ఫూర్తినిస్తారు, దానిని సంపాదిస్తారు. ఈ ప్రచారంతో, ఆశీర్వాద్ మసాలా వారి బలం, దయ, అచంచలమైన స్ఫూర్తిపై దృష్టి సారిస్తోందన్నారు. నిజమైన మాయాజాలం తెరపైనే కాదు, ప్రతి ఇంట్లోనూ కనిపిస్తోందని నిరూపిస్తుందని,జూన్‌లో ప్రారంభించినప్పటి నుండి ఈ ప్రచారం యొక్క ఏఐ ఆధారిత వాట్సాప్ బాట్ ఇప్పటికే 1 లక్ష మందికి పైగా అభ్యర్థులను ఆకర్షించిందన్నారు.



"ఆశావాదం అనేది సాధనకు దారితీసే విశ్వాసం. ఆశ మరియు విశ్వాసం లేకుండా ఏమీ చేయలేము."

-హెలెన్ కెల్లర్



"మీ మార్గంలో వచ్చే మార్పులను ఎదిరించకుండా ప్రయత్నించండి. బదులుగా, జీవితం మీ ద్వారా జీవించనివ్వండి."

-రూమీ



"మీరు రోజును పరిగెత్తండి లేదా రోజు మిమ్మల్ని పరిగెత్తిస్తుంది."

-జిమ్ రోన్

# భారత్, మారిషస్‌ఒకే కుటుంబం

**ఇకపై లోకల్ కరెన్సీలో వాణిజ్యం**
**త్వరలోనే రెండు దేశాల మధ్య వాణిజ్య చర్చలు**
**మారిషన్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాంతో ప్రధాని మోదీ భేటీ**
**వారణాశి లోఇరు దేశాల ప్రధానులు ద్వైపాక్షిక చర్చలు**
**పలు కీలక రంగాల్లో ఇరుదేశాల మధ్య ఒప్పందాలు**
**సంపన్నమైన హిందూ మహాసముద్రంకు ఉమ్మడి ప్రాధాన్యం**



**వారణాశి :** భారత్, మారిషస్ రెండు దేశాలే కానీ– వాటి కలలు, గమ్యాలు ఒకటేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇరు దేశాలు కేవలం భాగస్వామ్యులు మాత్రమే కాదని ఒక కుటుంబమని వ్యాఖ్యానించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో మారిషన్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాంతో భేటీ అయిన ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశంలో పలు కీలక రంగాల్లో ఇరుదేశాల మధ్య ఒప్పందాలు జరిగాయి.

అనంతరం మాట్లాడిన ప్రధాని మోదీ, మారిషస్ ప్రత్యేక ఆర్థిక మండలి భద్రత, సముద్ర సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి భారత్ కట్టుబడి ఉందని తెలిపారు. స్థానిక కరెన్సీలో వాణిజ్యం చేసేందుకు ఇరుదేశాలు నిర్ణయించాయని చెప్పారు. స్వేచ్ఛాయ–ుత, బహిరంగ, సురక్షితమైన, స్థిరమైన, సంపన్నమైన హిందూ మహాసముద్రం భారత్, మారిషస్ రెండింటికీ ఉమ్మడి ప్రాధాన్యమని మోదీ పేర్కొన్నారు.

**సార్వభౌమాధికారానికి చారిత్రక విజయం!**

భారత్ ఎల్లప్పుడూ హిందూ మహాసముద్ర ప్రాంతంలో మొదటి ప్రతిస్పందనదారుగా నిలుస్తుందని చెప్పారు. చాగోస్ ఒప్పందం ముగిసినందుకు మారిషస్ ప్రజలను ప్రధాని మోదీ అభినందించారు. అది సార్వభౌమాధికారానికి చారిత్రక విజయంగా అభివర్ణించారు. భారత్ ఎల్లప్పుడూ వలసరాజ్యాల నిర్మూలనకు, మారిషస్ సార్వభౌమత్వాన్ని పూర్తిగా గుర్తించడానికి మద్దతు ఇచ్చిందని తెలిపారు.

రామ్‌గులాం ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్నారు. సెప్టెంబర్ 9వ తేదీన విచ్చేసిన ఆయన, 16 వరకు మన దేశంలో ఉండనున్నారు. తన పదవీకాలంలో భారత్కు ఆయన రావడం ఇదే తొలిసారి. త్వరలో ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయోధ్య, తిరుపతిని సందర్శించనున్నారు. అయితే మోదీ, మార్చిలో మారిషస్‌ను సందర్శించారు. ఆ సమయంలో మారిషస్ అత్యున్నత పురస్కారం అందుకున్నారు. తమ దేశ అత్యున్నత పురస్కారం ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్‌ను మోదీకి రామ్‌గులాం ప్రకటించారు. ఆ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోదీ ఘనత సాధించారు.

ఈ పరిణామాల నేపథ్యంలో తిరిగి భారత్–అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ప్రారంభం అవుతాయని వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే ఐదు రౌండ్ల చర్చలు జరిగాయి. ఆరవ రౌండ్ చర్చలు త్వరలోనే జరుగుతాయని అధికార వర్గాలు జాతీయ మీడియాకు తెలిపాయి. ఈసారి చర్చలు జరిగితే ఢిల్లీలోనే జరుగుతాయని అధికారులు పేర్కొన్నారు.

పాడి, వ్యవసాయంపై అమెరికా రాయితీలు కోరుతోంది. కానీ ఈ రెండు కూడా భారతదేశానికి జీవనాడి. ఈ నేపథ్యంలో రాయితీలు ఇచ్చేందుకు భారత్ మొగ్గు చూపడం లేదు. దీంతో చర్చలు ప్రతిష్టంభన చోటుచేసుకున్నాయి. కొత్త చర్చలు అక్టోబర్‌లో జరిగే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే అన్నదాతలకు వ్యతిరేకంగా ఏ నిర్ణయం తీసుకున్నా.. ఒప్పుకోకూడదని భారత్ భావిస్తోంది. చౌకైన అమెరికా వస్తువులు దిగుమతి అయితే భారతీయ పాడి, వ్యవసాయం దెబ్బతింటోందని భారత్ ఆలోచిస్తోంది.

మొక్కజొన్న, సోయాబీన్స్, ఆపిల్, బాదం, ఇథనాల్ వంటి ఉత్పత్తులపై సుంకాలను తగ్గించే ప్రతిపాదనలను కూడా భారతదేశం తోసిపుచ్చుతోంది. అనుమతిస్తే భారత రైతులపై తీవ్ర ప్రభావం పడుతోందని ఢిల్లీ భావిస్తోంది. ఒకవేళ అమెరికా నుంచి సానుకూల నిర్ణయం లేకపోతే భారత్ దూరంగా ఉండాలని భావిస్తున్నట్లు సమాచారం. అయినా కూడా రాత్రికి రాత్రే విభేదాలు పరిష్కరించబడవని ఒక సీనియర్ అమెరికా అధికారి అన్నారు.

భారత్‌పై ట్రంప్ తొలుత 25 శాతం సుంకం విధించారు. అనంతరం రష్యాతో సంబంధాలు పెట్టుకున్నందుకు జరిమానాగా ట్రంప్ మరో 25 శాతం సుంకం విధించారు. దీంతో భారత్‌పై 50 శాతం సుంకం విధించినట్లైంది. దీంతో అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. అయితే అన్నదాతల కోసం ఎంత భారమైనా భరిస్తామని మోదీ ప్రకటించారు.

ఈ విషయం తెలుసా?

అయితే మరిషస్లో ఎక్కువ మంది భారత సంతతి వ్యక్తులే ఉంటారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తారు. ఆ దేశానికి కష్టమొస్తే మొదట స్పందించేది మన దేశమే. పలు విపత్తుల్లో ఆపన్నహస్తం అందించింది. కొవిడ్ సమయంలో ఆ దేశానికి 13 టన్నుల ఔషధాలు, 10 టన్నుల ఆయుర్వేద మందులు పింపిణీ చేసింది. ఇండియన్ ర్యాపిడ్ రెస్పాన్స్ మెడికల్ టీమ్‌ను అక్కడికి పంపించింది. అంతేకాదు, లక్షల వ్యాక్సిన్లను ఉచితంగా పంపించింది. మారిషస్ కూడా భారత్‌కు 200 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్స్‌ను విరాళంగా ఇచ్చింది.

2016లో మారిషస్‌కు భారత్ స్పెషల్ ఎకనామిక్ ప్యాకేజ్ ప్రకటించింది. అక్కడ మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రాజెక్ట్, సుప్రీంకోర్టు భవనం, ఈఎన్‌టీ ఆస్పత్రి, సోషల్ హౌసింగ్ ప్రాజెక్ట్, విద్యార్థుల కోసం డిజిటల్ టేబుల్స్ కోసం రూ. 3వేల కోట్లు ప్రకటించింది. పలు ప్రాజెక్టుల కోసం మరో రూ. 4వేల కోట్లు అప్పు రూపంలో ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ఇవేకాకుండా ఉపాధ్యాయ్ ట్రైనింగ్ సెంటర్, జవహర్‌లాల్ నెహ్రూ ఆస్పత్రి, సుబ్రమణ్య భారతి కంటి ఆస్పత్రి, నేషనల్ లైబ్రరీ, పోలీస్ అకాడమీ, రాజీవ్ గాంధీ సైన్స్ సెంటర్, స్వామి వివేకానంద ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్ ప్రాజెక్టులకు భారత్ ఆర్థిక సాయం చేస్తోంది.

# అమెరికా చేసిందే మేమూ చేశాం..

**ఖతార్‌లో దాడుల్ని సమర్థించుకున్న నెతన్యాహు**



**ఖతార్ :** హమాస్ కీలక నేతలే లక్ష్యంగా ఖతార్ రాజధాని దోహాపై ఇజ్రాయెల్ (%Israel%) దాడులు చేసిన సంగతి తెలిసిందే. దీన్ని పలు దేశాలు ఖండించాయి. అయితే, ఈ దాడులను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సమర్థించుకున్నారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడులను.. అమెరికా లో జరిగిన 9/11 దాడులతో పోల్చారు. గురువారం ఆయన ఓ వీడియోలో మాట్లాడారు. హమాస్‌తో యుద్ధానికి దారితీసిన అక్టోబరు 7 నాటి దాడులను ఆయన ప్రస్తావించారు. వీటిని అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చుతూ.. నాడు యూఎస్ ఎలా స్పందించిందో ప్రస్తుతం తాము అలాగే చేశామన్నారు. '9/11 దాడుల తర్వాత వాటికి కారణమైన ఉగ్రవాదులు ఏ దేశంలో ఉన్నా వెంటాడి హతమారుస్తామని నాడు అమెరికా చెప్పింది. దీనిపై ఐక్యరాజ్యసమితిలో తీర్మానం కూడా చేసింది. ఇప్పుడు మేము అదే చేశాం' అని నెతన్యాహు పేర్కొన్నారు. ఈసందర్భంగా అఫ్గానిస్థాన్‌లో అల్–ఖైదా ఉగ్రవాదులను వెంటాడి, అనంతరం పాకిస్థాన్‌లో ఉన్న కరుడుగట్టిన ఉగ్రవాది, అల్‌ఖైదా నేత ఒసామా బిన్‌లాడెన్ (%Osama% ను అమెరికా బలగాలు చంపేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

**ఇజ్రాయెల్‌పై ఆంక్షలు కోరతాం**

తమ చర్యలను ఖండిస్తున్న పలు దేశాలను నెతన్యాహు తప్పుబట్టారు. ఆత్మరక్షణ కోసం, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఇందుకు తమను ప్రశంసించాల్సింది పోయి.. తప్పుబడుతున్నారంటూ అసహనం వ్యక్తంచేశారు. మరోవైపు.. ఖతార్ పై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. హమాస్ కు ఆ దేశం సురక్షితమైన స్వర్గధామంగా మారిందన్నారు. ఉగ్రవాదులకు నిధులు సమకూరుస్తోందన్నారు. ఖతార్‌తో సహా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలను ఈసందర్భంగా ఆయన హెచ్చరించారు. అలాంటివారిని బహిష్కరించాలని, లేదంటే చట్టం ముందు నిలబెట్టాలన్నారు. అలా చేయకపోతే.. ఇజ్రాయెల్ చర్యలకు దిగుతుందన్నారు.

కాల్పుల విరమణకు సంబంధించి యూఎస్ ప్రతిపాదన మేరకు దోహాలో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు భేటీ అయ్యారు. వీరి మధ్య చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో వారెవరూ ప్రాణాలు కోల్పోలేదు. అయితే, ఈ దాడులను ఖతార్ తీవ్రంగా పరిగణించింది. భారత్‌తో సహా పలు దేశాలు ఈ దాడులను ఖండించాయి.

# షారుఖ్ ఖాన్ దాతృత్వం..

**1500 వరద బాధిత కుటుంబాలకు సాయం..**



**ముంబై :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంజాబ్ అతాలకుతలమైంది. భారీ వరదలతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. పలువురు చనిపోగా, వేలాది కుటుంబాలు నడిరోడ్డున పడ్డాయి. భారీ ఎత్తున ప్రజలు జీవనోపాధి కోల్పోయారు. పెద్ద సంఖ్యలో పశువులు మరణించాయి. వరదలతో పంజాబ్‌లో జనజీవనం అస్తవ్యస్తమైంది.

వేలాది మంది తమ ఇళ్లను వదిలి వెళ్లాల్సి వచ్చింది. ఈ సంక్షోభం మధ్య, బాలీవుడ్ నటులు పెద్ద మనసు చాటుకున్నాడు. బాధితులకు సాయం చేసేందుకు నటుడు షారుఖ్ ఖాన్ మీర్ ఫౌండేషన్ ముందుకు వచ్చింది. స్థానిక స్వచ్ఛంద సంస్థలతో కలిసి పంజాబ్ వరదల బాధిత కుటుంబాలకు సహాయం చేస్తోంది.

మీర్ ఫౌండేషన్ కింద.. పంజాబ్ వరద బాధితులకు అవసరమైన సహాయ కిట్లను పంపిణీ చేస్తున్నారు. వీటిలో మందులు, పరిశుభ్రత వస్తువులు, ఆహార పదార్థాలు, దోమతెరలు, టార్పాలిన్ షీట్లు, మడతపెట్టే పడకలు, కాటన్ పరుపులు, ఇతర ముఖ్యమైన వస్తువులు ఉన్నాయి.

అమృత్సర్, పాటియాలా, ఫాజిల్కా, ఫిరోజ్‌పూర్ వంటి జిల్లాల్లోని మొత్తం 1,500 కుటుంబాలను ఈ సాయం అందుతోంది. ప్రజల తక్షణ ఆరోగ్యం, భద్రత, ఆశ్రయ అవసరాలను తీర్చడానికి సంస్థ కృషి చేస్తోంది. దేవుడు మీ అందరికీ తోడుగా ఉంటాడని షారుక్ ఖాన్ ట్వీట్ చేశారు.

# శబరిమల విగ్రహాల బంగారు పూతలను తిరిగి ఇవ్వాలి

**- ఆదేశాలు జారీ చేసిన కేరళ హైకోర్టు**
**దేవస్థానం కమిషనర్తో సహా ముగ్గురికి షోకాజ్ నోటీసులు జారీ**




**తిరువనంతపురం:** అనుమతి లేకుండా చెన్నైకి తీసుకెళ్లిన శబరిమల ద్వారపాలక విగ్రహాల బంగారు పూతను తిరిగి ఇవ్వాలని కేరళ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అనుమతి లేకుండా బంగారు పూతను తరలించడం సరికాదని, అది కోర్టు ఆదేశాలకు విరుద్ధమని దేవోస్వం బోర్డును బెంచ్ ఎత్తి చూపింది. శుక్రవారం నాటికి వివరణాత్మక నివేదికను సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. భద్రతా నిబంధనల ప్రకారమే బంగారు ఆభరణాలను తీసుకెళ్లామని బోర్డు ఇచ్చిన సమాధానం పట్ల హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.

**అలా చేయడం సరికాదు!**

శబరిమలలో ప్రధాన ఆలయం ముందు ఉన్న ద్వారపాలక విగ్రహాలపై ఉన్న బంగారు పూతను అనుమతి లేకుండా తొలగించి, మరమ్మతులు కోసం తీసుకెళ్లడం సరికాదని హైకోర్టు వ్యాఖ్యానించింది. విగ్రహ మరమ్మతులకు శబరిమల స్పెషల్ కమిషనర్, దేవస్థానం బోర్డుకు బెంచ్ నుంచి ముందస్తు అనుమతి అవసరమని గతంలో కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కానీ దేవస్థానం బోర్డు దాన్ని ఉల్లంఘించిందని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. గతంలో ఇచ్చిన ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించినందుకు దేవస్థానం బోర్డు కమిషనర్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తిరువాభరణం కమిషనర్‌పై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు యోచిస్తోంది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినందుకు నివేదికను సమర్పించాలని ఆదేశించింది. మరమ్మతులకు సంబంధించిన అన్ని పత్రాలను సమర్పించాలని కూడా ఆదేశాలు జారీ చేసింది. మధ్యంతర ఉత్తర్వుల్లో దేవస్థానం బోర్డు ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదని స్పష్టం చేసింది.ద్వారపాలక బంగారు పూతను మరమ్మతులు చేయాలని ఆలయ ప్రధాన పూజారి కొద్దిరోజుల క్రితం ప్రత్యేక కమిషనర్కు తెలిపారు. ఈ క్రమంలో తగినంత సమయం ఇచ్చినప్పటికీ ముందస్తు అనుమతి తీసుకోలేదని దేవస్థానం బోర్డుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో దేవస్థానం బోర్డు అధ్యక్షుడు పీ.ఎస్. ప్రశాంత్ స్పందించారు.

# నేడు సీపీ రాధాకృష్ణన్.. ప్రమాణస్వీకారం



**ఇటీవలి భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నిక-హాజరు కానున్న ప్రధాని మోదీ ఎన్‌డిఏ పక్ష ముఖ్యనేతలు**

**ఢిల్లీ:** ఇటీవల జరిగిన భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారానికి సర్వం సిద్ధమైంది. శుక్రవారం ఉదయం (సెప్టెంబర్ 12) ఉదయం 9.30గంటలకు సీపీ రాధాకృష్ణన్ భారత 15వ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

ఈవారం జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విజయం సాధించారు. సీపీ రాధాకృష్ణన్ 152 ఓట్ల తేడాతో ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డిపై గెలుపొందారు. సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి,. ఫలితంగా భారత 15వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలో 15 ఓట్లు చెల్లలేదు 98.2 శాతం పోలింగ్ నమోదైంది.

ఈ ఎన్నికకు గాను 767 మంది ఎంపీలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పార్లమెంటు భవనంలోని 'ఎఫ్–101 వసుధ'లో జరిగిన పోలింగ్‌లో బ్యాలెట్ పత్రాలనే ఉపయోగించారు. రెండో ప్రాధాన్యత ఓటు ఉండటం వల్ల ఈవీఎంలను వాడలేదు.

పార్లమెంటు ఉభయసభల సభ్యుల సంఖ్య 788 కాగా ఏడు స్థానాలు ఖాళీ కావడం వల్ల ప్రస్తుతం 781 మందే ఉన్నారు. అయితే పోలింగుకు దూరంగా బీఆర్ఎస్ (4రాజ్యసభ), బీజేడీ(7), శిరోమణి అకాలీదల్(3) దూరంగా ఉన్నాయి. దాంతో 767 మందే ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఎన్డీయేకి 425 మంది సభ్యుల బలం.. ఇతరుల మద్దతు కలిపితే ఆ సంఖ్య మరింత పెరిగింది. ఇక ఇండియా కూటమికి 314 మంది ఎంపీల మద్దతు !మాత్రమే ఉంది. మంగళవారం సాయంత్రం ఐదు గంటల వరకూ పోలింగ్ జరగ్గా, అటు తర్వాత ఓట్ల లెక్కింపు జరిగింది.

# నేపాల్ ఖైదీలు భారత్ సరిహద్దుల్లో అరెస్ట్

**న్యూఢిల్లీ:** నేపాల్ జైలునుంచి తప్పించుకుని..భారత్ సరిహద్దుల్లో 35 మంది ఖైదీలు అరెస్ట్ .నేపాల్[illegible]లో అల్లర్లతో దేశవ్యాప్తంగా పలు జైళ్లనుంచి ఖైదీలు తప్పించుకుని పారిపోయారు. నిరసనకారులు తమ మద్దతుదారులను విడిపించే క్రమంలో దాదాపు రెండు డజన్లకుపైగా జైళ్లనుంచి 15 వేల మందికిపైగా ఖైదీలు పరారయినట్లు అక్కడి అధికారులు ప్రకటించారు. పారిపోయిన ఖైదీల్లో కొంతమంది భారత్ లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. దీంతో భారత్, నేపాల్ సరిహద్దుల్లో భద్రతా బలగాలు వారిని అరెస్ట్ చేశాయి. ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు చెలరేగినప్పటి నుంచి నేపాల్ దేశవ్యాప్తంగా 25 జైళ్లు కూడా ధ్వంసం చేశారు ఆందోళనకారులు. దాదాపు ఈ జైళ్లనుంచి15వేల మంది ఖైదీలు పారిపోయారు. భద్రతాదళాలతో జరిగిన ఘర్షణల్లో ఎనిమిది మంది ఖైదీలు మృతిచెందారు. మ–రోవైపు భారత్ లో ప్రవేశించేందుకు ప్రయత్నించిన 35 మంది పారిపోయిన నేపాల్ ఖైదీలను సరిహద్దుల్లో సశస్త్ర




సీమా బల్ అరెస్టు చేసింది.వీరిలో ఉత్తరప్రదేశ్‌లోని సరిహద్దులో 22 మంది, బీహార్‌లో 10 మంది ,బెంగాల్‌లో ముగ్గురిని అరెస్ట్ చేశారు.



# సోనియా గాంధీకి భారీ ఊరట..

**పౌరసత్వం కేసు కొట్టివేత!**

**న్యూఢిల్లీ:** పౌరసత్వం లేకుండానే ఓటరు జాబితాలో పేరు నమోదు చేశారంటూ కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ పై నమోదైన కేసును విచారించాలంటూ దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కొట్టివేసింది. పిటిషనర్, న్యాయవాది వికాస్ త్రిపాఠి దాఖలు చేసిన ఈ పిటిషన్‌లో సరైన ఆధారాలు లేవని పేర్కొంటూ న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ఈ వివాదాస్పద అంశంపై సోనియా గాంధీకి తాత్కాలికంగా ఊరట లభించినట్లు అయింది.

పిటిషనర్ వికాస్ త్రిపాఠి తన వాదనలో సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందిన తేదీ, ఓటరు జాబితాలో ఆమె పేరు నమోదు అయిన తేదీల మధ్య వ్యత్యాసాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. సోనియా గాంధీ ఏప్రిల్ 30, 1983న భారత పౌరసత్వం పొందారని, అయితే ఆమె పేరు 1980 నాటి ఓటరు జాబితాలో ఉందని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఆమె భారత పౌరురాలు కాకముందే ఓటరుగా నమోదు అయ్యారని, ఇది నిబంధనలకు విరుద్ధమని ఆయన వాదించారు. ముఖ్యంగా 1981–82లో న్యూఢిల్లీ పార్లమెంటరీ నియోజకవర్గపు ఓటరు జాబితాలో సోనియా గాంధీ పేరును చేర్చారని, ఇది ఆమె పౌరసత్వం పొందిన తర్వాత జరగాల్సిన ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు.

పిటిషన్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన కోర్టు, పిటిషనర్ దాఖలు చేసిన ఆరోపణలకు సరైన, బలమైన సాక్ష్యాధారాలు లేవని నిర్ధారించింది. ఓటరు జాబితాలో ఆమె పేరు చేర్చిన తేదీ, ఆమె పౌరసత్వం పొందిన తేదీ మధ్య కాలంలో జరిగిన ప్రక్రియలో ఎలాంటి చట్ట ఉల్లంఘనలు జరిగాయని నిరూపించడానికి తగిన ఆధారాలు లభించలేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. రాజకీయ నాయకులపై ఆరోపణలు చేయడం సహజమే అయినప్పటికీ కోర్టులో వాటిని నిరూపించడానికి బలమైన సాక్ష్యాలు ఉండాలని కోర్టు పేర్కొంది. కేవలం ఊహాగానాల ఆధారంగా ఒక వ్యక్తిపై కేసును విచారణకు స్వీకరించడం సరైనది కాదని కోర్టు అభిప్రాయపడింది. అందుకే ఈ పిటిషన్‌ను కొట్టివేసింది.

ఈ కేసు కొట్టివేతపై రాజకీయ, న్యాయ విశ్లేషకులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది సోనియా గాంధీకి తాత్కాలిక ఉపశమనం కలిగించినప్పటికీ భవిష్యత్తులో ఇలాంటి పిటిషన్లు మరిన్ని రావచ్చునని కొందరు అంచనా వేస్తున్నారు. అయితే పిటిషన్‌లో బలమైన సాక్ష్యాలు లేకపోవడం వల్లనే కోర్టు ఈ నిర్ణయం తీసుకుందని, న్యాయస్థానాలు నిబంధనలకు అనుగుణంగానే వ్యవహరిస్తాయని మరికొందరు పేర్కొంటున్నారు.

# ట్రంప్ మాట వినని ఈయూ..

**భారత్, చైనాలపై 100 శాతం సుంకాలకు నో..**



**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్స్‌తో ప్రపంచదేశాలు విసిగిపోయాయి. ప్రపంచంలోనే పలు ప్రధాన దేశాలపై ఆయన సుంకాలు విధించారు. అన్ని దేశాల కన్నా ఎక్కువగా భారత్‌పై 50 శాతం సుంకాలు విధించారు. దీనికి రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తూ, ఉక్రెయిన్ యుద్ధానికి సహకరిస్తున్నారనే సాకు చెబుతున్నారు. ఇదే కాకుండా, భారత్‌పై మరింత ఒత్తిడి పెంచేందుకు యూరోపియన్ యూనియన్(ఈయూ), ఇతర యూరప్ దేశాలను తమలాగే భారత్‌పై సుంకాలు విధించాలని కోరుతున్నారు. ఇదిలా ఉంటే, ట్రంప్ మాటల్ని ఇతర దేశాలు పట్టించుకోవడం లేదు. రష్యా నుంచి చమురు కొంటున్న భారత్, చైనాలపై ఈయూ సుంకాలు విధించే అవకాశం చాలా తక్కువగా ఈయూ వర్గాలు తెలిపాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం ద్వారా భారత్, చైనాలు ఉక్రెయిన్ యుద్ధానికి నిధులు సమకూరుస్తున్నాయని, రష్యాపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఈ రెండు దేశాలపై ఈయూ 100 శాతం సుంకాలు విధించాలని ట్రంప్ ఈయూను కోరారు. దీనికి ఈయూ అధికారులు ఒప్పుకోవడం లేదని తెలుస్తోంది



మీరు ప్రారంభించడానికి గొప్పగా ఉండవలసిన అవసరం లేదు, కానీ మీరు గొప్పగా ఉండటానికి ప్రారంభించాలి."
జిగ్ జిగ్లార్



"లక్ష్యం మరియు దిశ లేకుండా ప్రయత్నాలు మరియు ధైర్యం సరిపోవు."
జాన్ ఎఫ్. కెన్నెడీ



"మీరు చేయగలరని నమ్మండి మరియు మీరు అక్కడ సగం దూరంలో ఉన్నారు."
థియోడర్ రూజ్‌వెల్ట్

# సిఎం వాటర్ మేనేజ్మెంట్ విదానం సత్ఫలితాలను ఇచ్చింది

● ఏపీలో కరువు లేకుండా చేయడమే ప్రభుత్వ ఆశయం ● భూగర్భజలాలు పెరిగాయి
● రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి దార్శనికుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాటర్ సెక్యూరిటీ, మేనజ్మెంట్ ఆలోచనవిధానం మంచి సత్ఫలితాలను ఇచ్చిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టుకుని రాష్ట్రంలో కరువు లేకుండా చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుకు అడుగులు వేస్తున్నారన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ జలవనరుల శాఖకు సంబందించిన పలు ప్రాజక్టుల ప్రగతిపై రాష్ట్ర ముఖ్యమంత్రి సమగ్రంగా సమీక్షించి పలు ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. గతేడాదితో పోల్చితే రాష్ట్రంలో గ్రౌండ్ వాటర్ , మేజర్, మీడియం రిజర్వాయర్ లలో నీటినిల్వలు పెరిగాయన్నారు. గత ఏడాది వర్షపాతం తో పోల్చితే, ఈ ఏడాది 9 శాతం వర్షపాతం తక్కువగా నమోదు అయినా కూడా భూగర్భజలాలు , మేజర్, మీడియం రిజర్వాయర్లలో నీటి నిల్వలు ఉన్నాయంటే, అదంతా రాష్ట్ర ముఖ్యమంత్రి వాటర్ సెక్యూరిటీ, మేనేజ్మెంట్ వల్లే సాధ్యం అయిందన్నారు. మేజర్, మీడియం రిజర్వాయర్లలో 85.6 శాతం మేర నీటి నిల్వలు ఉన్నాయని, భూగర్భ జల మట్టాలు కూడా 8.43 మీటర్లకు చేరుకున్నాయని తెలిపారు. అదే విదంగా తుంగ భద్ర డ్యామ్ 33 గేట్లు మార్చడానికి రూ.52 కోట్ల నిధులను, దవళేశ్వరం బ్యారేజ్ కు కొత్త గేట్ల ఏర్పాటుకు రూ.138 కోట్లను ముఖ్యమంత్రి కేటాయించారని, ఆయా పనులు వచ్చే ఏడాది వర్షాకాలం ప్రారంభంలోపు పూర్తి చేయాలని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. రూ.209 కోట్ల తో శ్రీశైలం ప్రాజెక్టు లో గ్రౌటింగ్, స్పిల్వే పనులు, అఫ్రాన్ వంటి పెండింగ్ పనులు చేయాలని సూచించారన్నారు. రాయలసీమ లో కీలకమైన గోరకల్లు రిజర్వాయర్ ప్రమాదభరితం గా ఉంటే గత ఐదేళ్లలో ఒక్క రూపాయు కూడా కేటాయుంచలేదని, వచ్చే సీజన్ నాటికి గోరకల్లు రిజర్వాయర్ కి మరమ్మతులు పూర్తి చేసేలా రూ.56 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. గత ఐదేళ్లలో చేయలేని పనిని ఒక్క ఏడాదిలోనే హంద్రీ నీవా పనులు పూర్తిచేసి కుప్పంకు నీరందించామన్నారు. హంద్రీ నీవా ద్వారా 497 చెరువులకు నీరు అందించేలా ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారన్నారు. 2026 జూన్ కి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారన్నారు. రాష్ట్రంలో ఉన్న దాదాపు 38,457 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల మరమ్మత్తు పనులను చేపట్టేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజల రుణం తీర్చుకునేందుకు వంశధార, తోటపల్లి, వంశధార -నాగావళి లింక్ , జంఝావతి, హిరమండలం లిఫ్ట్ , నాగావళి- చంపావతి, మహేంద్ర తనయ, తారకరామ వంటి కీలకమైన 9 ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి



చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. మాచర్ల నియోజకవర్గంలోని వరికిపూడి శిల ప్రాజెక్ట్ కు ఉన్న అడ్డంకులను అధిగమించేలా అనుమతులు తీసుకోవాలని సూచించారన్నారు. రాష్ట్రం లో 1008 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్టులు ఉంటే, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వాటిలో దాదాపు 613 లిఫ్ట్ లు పని చేయడంలేదని, వీటి మరమ్మత్తుకు దాదాపు రూ.725 కోట్లు అవసరమని అంచనా వేయడం జరిగిందని, టెండర్ల ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేసి వాటి మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్

● జగన్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఫేక్ ప్రచారాలు చేయడం తప్ప, ఆయనకు మరే అజెండా లేదు ● సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టి - ఇదే కూటమి ప్రభుత్వ మంత్రం ● చంద్రబాబు విజన్‌తో - దేశం గర్వించే ఏరోస్పేస్ హబ్‌గా అనంతపురం అవతరించబోతోంది
● ప్రజల విశ్వాసమే కూటమి ప్రభుత్వం బలం
● రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు



అనంతపురం, సెప్టెంబర్ 11: అనంతపురంలో జరిగిన "సూపర్ సిక్స్ - సూపర్ హిట్" సభ అనంతపురం, రాయలసీమ భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం కొత్త దిశా నిర్దేశం చేస్తోందని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు మీడియా సమావేశంలో పేర్కొన్నారు. రాజమండ్రిలో ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలలో 90%ను అమలు చేసి, ప్రజల ముందుకు రావడం గర్వకారణం. అందుకే ఈ సభ కేవలం సూపర్ సిక్స్ కాదు, నిజంగా సూపర్ హిట్ సభ" అని ఆయన అన్నారు. జగన్ తన పాలనలో ప్రజల్లోకి రాలేదు. ఇంట్లో కూర్చొని సోషల్ మీడియా వేదికగా ఫేక్ ప్రచారాలు చేయడం తప్ప ఆయనకు మరే అజెండా లేదు. మూడు రాజధానులంటూ అబద్ధపు హామీలు ఇచ్చి ఒక్క రాజధాని కూడా ఏర్పాటు చేయలేదు. విశాఖ ఉక్కు ప్రైవేటుపరం అవుతోందని గగ్గోలు పెడుతూనే కేంద్రం నుండి ఒక్క రూపాయి తెచ్చుకోలేకపోయారు. కానీ కూటమి ప్రభుత్వం కేంద్రం సహకారంతో రూ.14 వేల కోట్లు తెచ్చి, విశాఖ స్టీల్ ప్లాంట్ ను 80% సామర్థ్యంతో నడుస్తున్న స్థితికి తీసుకువచ్చింది. అమరావతి, రాయలసీమ, ఉత్తరాంధ్రపై జగన్ ఫేక్ ప్రచారాలు మాత్రమే చేస్తున్నారు అని విమర్శించారు. ఎన్టీఆర్ వేసిన బీజాలు, చంద్రబాబు హయాంలో ఫలితాలు ఇచ్చాయి. డ్రిప్ ఇరిగేషన్ తో అనంతపురం హార్టికల్చర్ హబ్ అయింది. చంద్రబాబు విజన్తో కియా మోటార్స్ రాకతో అనంతపురం ఆటోమొబైల్ హబ్ గా మారింది. ఇప్పుడు అదే విజన్ తో దేశం గర్వించే ఏరోస్పేస్ హబ్గా అనంతపురాన్ని తీర్చిదిద్దుతాం" అన్నారు. హంద్రీనీవా ప్రాజెక్ట్ అనేది చంద్రబాబు గారి బ్రెయిన్ చైల్డ్. దీని ద్వారా 3,850 క్యూసెక్కుల నీటిని అనంతపురం జిల్లాకు తేవగలిగాం. జీడిపల్లి, భైరవానితిప్ప వంటి అనేక ప్రాజెక్టుల ద్వారా వేల ఎకరాలు సాగులోకి వచ్చాయి. ఇవన్నీ రాయలసీమ భవిష్యత్తు కోసం పునాదులు" అని పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే రాయలసీమకు కేంద్ర సంస్థలు వస్తున్నాయి. పవన్ కళ్యాణ్ అండ, కేంద్ర సహకారం, చంద్రబాబు అనుభవం ఇవన్నీ రాయలసీమ పునరుద్ధరణకు బలమైన ఆధారాలు" అని పల్లా గారు స్పష్టం చేశారు.



# విస్తరిస్తున్నభవిష్యత్తు అవకాశాలు

●చెన్నైలోని కౌన్సిల్ జనరల్ ఆఫ్ద రిపబ్లిక్ ఆఫ్ కొరియా చాంగ్-న్యూన్ కిమ్ ● విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా "కొరియన్ ఫిల్మ్ ఫెస్టివల్"

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ కొరియన్ భాషా అభ్యాసం కొనసాగిస్తూ, ఉన్నత స్థాయి ప్రావీణ్యం సాధించడం ద్వారా భారత విద్యార్థులు, యువతకు కొరియా , కొరియన్ కంపెనీలతో భవిష్యత్తు అవకాశాలను విస్తరించవచ్చని చెన్నైలోని కౌన్సిల్ జనరల్ ఆఫ్ ద రిపబ్లిక్ ఆఫ్ కొరియా చాంగ్-న్యూన్ కిమ్ ఆశాభావం వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లాలోని చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఆఫీస్ ఆఫ్ డీన్ స్టూడెంట్ అఫైర్స్ ఆధ్వర్యంలో "కొరియన్ ఫిల్మ్ ఫెస్టివల్"ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చెన్నైలోని కౌన్సిల్ జనరల్ ఆఫ్ ద రిపబ్లిక్ ఆఫ్ కొరియా చాంగ్%-%న్యూన్ కిమ్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ దేశాల మధ్య నెలకొన్న పోటీ పరిస్థితుల్లో ఆసియా ఖండంలో భారతదేశం మరియు కొరియా కీలక భాగస్వాములని పేర్కొన్నారు. భద్రతా రంగంలో సహకారాన్ని మరింత బలోపేతం చేయడం, ప్రజల మధ్య పరస్పర సంబంధాలను విస్తరించడం అత్యవసరమని పేర్కొన్నారు. కొరియా సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని, అంతర్జాతీయ స్థాయిలో కొరియన్ సినిమా ప్రతిభను, సాంస్కృతిక వైవిధ్యాన్ని భారతదేశ ప్రజలు విపరీతంగా ఆదరిస్తున్నారని తెలిపారు. భావోద్వేగ ప్రధానమైన డ్రామాలు, యాక్షన్ థ్రిల్లర్లు, హాస్య చిత్రాలు, అలాగే కుటుంబమంతా చూసే వినోదాత్మక సినిమాలు మాత్రమే కాకుండా, కొరియా సమాజం, సంస్కృతి, జీవన శైలి, విలువలను కూడా ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. కొరియన్ సంస్కృతి ప్రత్యేకతలైన కే%-%పాప్, కే%-%డ్రామా, కే%-%ఫుడ్, కే%-%కాస్మటిక్ వంటి వాటిని విద్యార్థులతో పంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన కొరియన్ సంగీతం కే%-%పాప్ ద్వారా ఆకర్షణీయమైన సంగీతం, అద్భుతమైన డాన్స్ ప్రదర్శనలు, స్టైలిష్ కాన్సెప్ట్స్ అందించడం వీటి ప్రత్యేకతని తెలియజేసారు. బీటీఎస్, బ్లాక్ పింక్, ఎక్సో వంటి బ్యాండ్లు ప్రపంచ యువతలో సంచలనం సృష్టించాయని పేర్కొన్నారు. ఇక కొరియన్ టెలివిజన్ సీరియల్స్(కే%-%డ్రామా) విషయానికి వస్తే కొరియన్ డ్రామాలు ఆసక్తికరమైన కథలు, భావోద్వేగాలకు దగ్గరగా ఉండే పాత్రలు, అద్భుతమైన నిర్మాణ విలువలతో ప్రసిద్ధి పొందాయన్నారు. కొరియా వంటకాలు (కే%-%ఫుడ్) ఆరోగ్యానికి మేలు చేసే పదార్థాలతో, విభిన్న రుచులతో ప్రత్యేకంగా నిలుస్తాయన్నారు. "కిమ్చి" (ఫెర్మెంటెడ్ వెజిటేబుల్ డిష్), "బిబింబాప్" (రైస్తో మిక్స్ చేసిన కూరగాయలు), "టోక్బోకి" (రైస్ కేక్ వంటకం) ప్రపంచవ్యాప్తంగా పేరు తెచ్చుకున్నాయని తెలియజేసారు. కొరియన్ సౌందర్య ఉత్పత్తులు ( కే%-%కాస్మటిక్స్) చర్మ సంరక్షణలో, సౌందర్య ఉత్పత్తులలో కొరియా ప్రపంచానికి మార్గదర్శక దేశమన్నారు. సీరమ్స్, షీట్ మాస్క్లు, బీబీ క్రీమ్స్, సన్స్క్రీన్స్ వంటి కే%-%కాస్మటిక్ ఉత్పత్తులు అధిక నాణ్యత, సహజ పదార్థాల వినియోగం, చర్మానికి సురక్షితమైన ఫార్ములాల వలన ప్రసిద్ధి పొందాయన్నారు. కొరియన్ సినిమాల వైశిష్ట్యాన్ని ఆస్వాదిస్తూ, రెండు సంస్కృతుల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలపరచడానికి ఈ ఫెస్టివల్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ ఫెస్టివల్లో కొరియా సంస్కృతి, సినిమాలు విద్యార్థులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ముఖ్య అతిథిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అబద్ధాల పుట్టా... నేరాల దిట్టా... అవినీతి పరాకాష్ట జగన్

● వైద్యం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు ● జగన్ పెట్టిన మెడికల్ కాలేజీల్లో పరిస్థితి దారుణం
● విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ లో పచ్చి అబద్ధాలు, అవాస్తవాలు మాట్లాడారని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్రంగా విమర్శించారు. జగన్ అంటే 'అబద్ధాల పుట్ట', 'నేరాల దిట్ట', 'అవినీతికి పరాకాష్టం'గా ఆయన అభివర్ణించారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని ఓర్వలేక జగన్ ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. మెడికల్ కాలేజీల విషయంలో జగన్ చెప్పేవన్నీ అబద్ధాలేనని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి కట్టిన మెడికల్ కాలేజీలను చూస్తే 'ఆహా' అనడం కాదు, 'ఖర్మ రా బాబు' అనిపిస్తుంది. ఆదోని, పాలకొల్లు, మదనపల్లి, పెనుకొండ ప్రాంతాల్లో కాలేజీల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు 27 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారని, హైదరాబాద్లోని నిమ్స్, తిరుపతిలోని బర్డ్స్ వంటి సంస్థలను నిర్మించి వైద్యసేవలు అందించారని అన్నారు. కోవిడ్ సమయంలో వైసీపీ నాయకులు, మంత్రులు వైద్యం కోసం పక్క రాష్ట్రాలకు వెళ్లిన పరిస్థితిని ప్రస్తావిస్తూ "వైద్యం గురించి మాట్లాడే అర్హత మీకు లేదన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం ప్రైవేటు సీట్లను అమ్ముకుందన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో జగన్ 85 శాతం హామీలను విస్మరించారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి సంక్షేమంతో పాటు అభివృద్ధి చేస్తుంటే ప్రజలందరూ హర్షిస్తున్నారని అది చూసి ఓర్వలేక జగన్ ఆవేదనతో మాట్లాడుతున్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు కొన్ని కోట్ల రూపాయలు ఆదా అయిందని, ఈ పథకం అద్భుతంగా సక్సెస్ అయిందని చెప్పారు. మెడికల్ కాలేజీలపై జగన్ చేస్తున్న ఫేక్ ప్రచారాలను ప్రజలు ఛీ కొడుతున్నారని పేర్కొన్నారు. "జగన్మోహన్ రెడ్డికి కావాల్సింది ఎప్పుడు కూడా శవ రాజకీయాలు. రాష్ట్రంలో ఎవరైనా పెట్టుబడులు పెడితే బెదిరింపులకు పాల్పడే మీరు, ఇప్పుడు అధికారంలోకి వస్తామని బెదిరిస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ ప్రజలను మోసగించారని, అందుకే ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా చేశారని అన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి మరో 25 సంవత్సరాలు అధికారంలో ఉంటుందని పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు, బీజేపీ నాయకత్వం చెప్తుంటే అది చూసి భయాందోళనలకు గురై జగన్ ఒక సైకోలాగా తయారయ్యారని విమర్శించారు. లోకేష్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బీజేపీ నాయకత్వం ఎంత బాధ్యతతో పనిచేస్తున్నారో చూడాలని అన్నారు. ఇటీవల నేపాల్లో చిక్కుకున్న తెలుగువారిని తీసుకురావాలని సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభకు రాకుండా లోకేష్ గారు ప్రత్యేక విమానాల్లో తీసుచ్చారని అది బాధ్యతగల నాయకత్వం అంటే అని అన్నారు. మీకు ప్రజలకు మంచి చేసే ఆలోచన లేదు. దోపిడీ చేశారు, అన్యాయం చేశారని విమర్శించారు. చంద్రబాబు పాలనను ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు, దేశంలోని ముఖ్యులు అందరూ మెచ్చుకుంటున్నారని తెలిపారు. "ఏ సమస్య వచ్చినా అసెంబ్లీకి వచ్చి చర్చించు, పులివెందుల ప్రజలకు న్యాయం చెయ్యి అని మేము చెప్పాంమని జగన్ కు సవాల్ విసిరారు. జగన్మోహన్ రెడ్డి అన్ని ఆఫీసులను క్లోజ్ చేసి, సోషల్ మీడియా, ఫేక్ మీడియా ద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా ప్రజలను మోసం చేసే విధంగా ప్రచారం చేస్తున్నారు. జగన్ ప్రెస్ మీట్లో మాట్లాడింది చూస్తే ఆయన పిచ్చితనం ఏ స్థాయికి వెళ్లిందో ప్రజలందరికీ అర్థమైందని అన్నారు. ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ ఆమోదించి జేజేలు కొట్టారు. నిన్నటి సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ దానికి నిదర్శనం అని తెలిపారు. జగన్ ఆగస్టు 15న జెండా ఆవిష్కరణ చేయకుండా స్వాతంత్ర్య సమరయోధులను అవమానించారు. తెలుగువారు నేపాల్లో ఇబ్బంది పడుతున్నా కానీ ఆరా తీయకుండా, ప్రజలను మభ్యపెట్టడానికి ప్రెస్ మీట్లు పెడుతున్నారు అని విమర్శించారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉత్తరాఖండ్ వరదల్లో



చిక్కుకున్నవారిని స్వయంగా వెళ్లి తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ అది నాయకత్వం అంటే. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పట్ల బాధ్యత ఉండాలని అన్నారు. యూరియా విషయంలో జగన్ రెడ్డి మేనమామ రవీంద్రనాథ్ రెడ్డికి ఎంత మేలు చేశారో ప్రజలకు తెలుసని, బ్లాక్ మార్కెట్ చేసి యూరియాను తరలించారని ఆరోపించారు. అన్ని రంగాల్లోనూ జగన్ రెడ్డి విఫలమయ్యారని ఆయన పాలనలో పారిశ్రామికవేత్తలు ఇబ్బంది పడ్డారని చెప్పారు. నిన్న అనంతపురంలో కియా మోటార్స్ కి వెళ్తే అక్కడ పనిచేసేవారు చంద్రబాబు నాయుడికి సెల్యూట్ చేశారని, గత ఐదేళ్లు వైసీపీ నాయకులు పరిశ్రమలను ఇబ్బంది పెట్టారని వారు చెప్పారని అన్నారు. పులివెందులలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి అద్భుతమైన మద్దతు తెలిపారు. రేపు 2029 ఎన్నికల్లో ఏమి జరుగుతుందో జగన్మోహన్ రెడ్డి కూడా తెలుసు. ఒక్క ఛాన్స్ అడిగారు, అది ఇచ్చారు. ఆ ఛాన్స్ తర్వాత ఇంకా మీకు అవకాశం రాదని హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారు. ఆ ఆనందాన్ని చూసి తట్టుకోలేక జగన్మోహన్ రెడ్డి కోపం, ద్వేషంతో విష ప్రచారాలు చేస్తున్నారు. ఇకనైనా ఇవి మానుకోకపోతే మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు.

# పవన్ బాపట్ల పర్యటన రద్దు

● ఇప్పటికే పూర్తయిన అన్ని ఏర్పాట్లు
● కానీ వాతావరణం అనుకూలించదంటున్న అధికారులు
● హెలికాప్టర్ దిగే పరిస్థితి లేద



ఒంగోలు బ్యూరో ప్రతినిధిః ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తలపెట్టిన బాపట్ల జిల్లా పర్యటన వర్షాల కారణంగా రద్దయింది. వాతావరణ శాఖ ఇచ్చిన హెచ్చరికల నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. బాపట్ల జిల్లాలో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించింది. ఈ కారణంగా ఆయన ప్రయాణించాల్సిన హెలికాప్టర్కు అధికారులు అనుమతి నిరాకరించారు. దీంతో పవన్ కళ్యాణ్ తన పర్యటనను చివరి నిమిషంలో రద్దు చేసుకోవాల్సి వచ్చింది. పవన్ కళ్యాణ్ బాపట్ల పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. కానీ వాతావరణం అనుకూలించకపోవడంతో అధికారులు హెలికాప్టర్కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. పర్యటన రద్దవడంపై అభిమానులు, జనసేన కార్యకర్తలు నిరాశ చెందారు. అయితే, ప్రజల మరియు నాయకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం వలన ఈ రద్దు నిర్ణయం సరైనదేనని వారు భావిస్తున్నారు. వాతావరణ పరిస్థితులు మెరుగుపడిన తర్వాత పవన్ కళ్యాణ్ తిరిగి బాపట్ల పర్యటనకు వెళ్లే అవకాశం ఉంది. ఈ ఘటన ద్వారా ప్రభుత్వం ప్రజల భద్రతకు ఎంత ప్రాధాన్యత ఇస్తుందో మరోసారి స్పష్టమైంది. భద్రతా పరమైన అంశాలపై రాజీ పడకుండా, అధికారులు కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. రాజకీయ నాయకులు, ప్రముఖులు పర్యటించేటప్పుడు భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉంటాయి. పవన్ కళ్యాణ్ పర్యటన రద్దు కావడం అనేది ఒక చిన్న సంఘటన అయినప్పటికీ, వాతావరణ మార్పుల పట్ల ప్రభుత్వం మరియు అధికారులు ఎంత అప్రమత్తంగా ఉన్నారో తెలియజేస్తుంది. ఈ నిర్ణయం ప్రజల శ్రేయస్సును, భద్రతను దృష్టిలో ఉంచుకుని తీసుకున్నారని విశ్లేషకులు చెబుతున్నారు.

# రిజిస్ట్రేషన్‌లపై నవంబర్ 11 వరకు నిషేధం పొడిగింపు

● తాజాగా ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం ● ఫ్రీ హెూల్డ్ భూముల్లో గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున అక్రమాలు
● ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రైతులు ● అర్హులైన రైతులందరికీ న్యాయం జరగాలని ఇప్పటికే సీఎం ఆదేశం



ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్రంలో ఫ్రీ హెూల్డ్ భూముల రిజిస్ట్రేషన్లపై మరి కొంతకాలం నిషేధం కొనసాగించాలని నిర్ణయించినట్టు తెలిసింది. తాజా సమాచారం ప్రకారం నవంబర్ 11 వరకు ఈ నిషేధాన్ని ప్రభుత్వం పొడిగించింది.. ఈ భూముల వ్యవహారంలో గత ప్రభుత్వం తీసుకున్న కొన్ని.నిర్ణయాల వల్ల అక్రమాలు జరిగాయని పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. దీనిని గుర్తించిన కూటమి ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేయాలని నిర్ణయించింది. అర్హులైన రైతులకు న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఇప్పటికే ఆదేశించారు. అయితే దీనిపై, రెవెన్యూ శాఖ ఇంకా స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదు. దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. త్వరలో దీనిపై ఒక పరిష్కారం వస్తుందని రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి జయలక్ష్మి ఫ్రీ హెూల్డ్ భూములపై నిషేధాన్ని మరో రెండు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేశారు. గత 15 నెలలుగా ప్రభుత్వం దీనిపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అర్హులైన వారికి వెంటనే న్యాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. కానీ రెవెన్యూ శాఖ మాత్రం ఈ సమస్యను పరిష్కరించలేదు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల చాలా అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటి రిజిస్ట్రేషన్లపై నిషేధం విధించింది. ఆ తప్పులను సరిదిద్దుతామని ప్రభుత్వం తెలిపింది.. కానీ ఇంతవరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు జులై 5న ఫ్రీ హెూల్డ్ భూముల సమస్యలపై రెవెన్యూ శాఖతో చర్చించారు. ఒకవేళ ఫ్రీ హెూల్డ్కు అర్హులైన వారు ఏ పార్టీ వారైనా సరే న్యాయం జరగాలని ఆయన స్పష్టం చేశారు. అర్హత ఉన్న అసైన్డ్ భూములను నిషేధిత జాబితా నుండి తొలగించాలని ఆయన అన్నారు. 20 ఏళ్ల గడువు దాటిన భూములను ఫ్రీ హెూల్డ్ చేయాలన్నారు. రెవెన్యూ శాఖ మాత్రం ఈ విషయంలో ఇంకా నిర్ణయం తీసుకోలేదు.. దీంతో స్థానిక నాయకులు తక్కువ ధరలకే భూములు కొనుగోలు చేస్తున్నారు. ఈ కారణంగా చిన్న రైతులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. ప్రభుత్వం త్వరగా స్పందించి అర్హులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఫ్రీ హెూల్డ్ భూముల విషయంలో ప్రభుత్వం త్వరగా ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుంటే బావుంటుంది అంటున్నారు. అర్హత ఉన్న అసైన్డ్ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించే విషయంలో వెంటనే నిర్ణయం తీసుకోవాలని.. ఆలస్యం చేయవద్దని కూడా చంద్రబాబు ఆదేశించారు. అసైన్డ్ భూమి పొజిషన్లో ఉండి, సరైన రికార్డులు కలిగి ఉంటే, 20 ఏళ్ల గడువు దాటిన వాటిని రాజకీయాలతో సంబంధం లేకుండా ఫ్రీ హెూల్డ్ చేయాలన్నారు. 'అసైన్మెంట్ రికార్డులు లేని భూములు, కలెక్టర్ ఉత్తర్వులు లేనివి, జీవో 596కి విరుద్ధంగా ఉన్నవి, ఎక్కువ విస్తీర్ణం క్లెయిమ్ చేసేవి, ఇతరులు క్లెయిమ్ చేసే భూములు, అభ్యంతరాలున్న పోరంబోకు భూములు, నీటి వనరులున్న పోరంబోకు భూములు, 20 ఏళ్ల గడువు దాటని అసైన్డ్ భూములకు ఫ్రీ హెూల్డ్ వద్దు' అని కూడా చెప్పారు. దాదాపు 7 లక్షల ఎకరాల భూమి అర్హత కలిగి ఉందని గుర్తించగా.. కనీసం వాటినైనా నిషేధం నుండి తొలగించాలని కోరుతున్నారు.గత ప్రభుత్వ హయాంలో ఫ్రీ హెూల్డ్ భూముల వ్యవహారంపై అక్రమాలు జరిగాయని పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. 2024 మే నాటికి 13 లక్షల ఎకరాల భూమి ఫ్రీ హెూల్డ్ అయినట్లు గుర్తించారు. ఇందులో 7 లక్షల ఎకరాలు సక్రమంగా జరిగాయని.. 5 లక్షల ఎకరాల్లో అక్రమాలు జరిగాయని రెవెన్యూ శాఖ తెలిపింది. ఈ అక్రమాలపై విచారణ జరుగుతోంది. మంత్రివర్గ ఉపసంఘం అక్టోబరులో నివేదిక ఇస్తామని చెప్పింది. దీంతో దసరా నాటికి నిషేధం ఎత్తివేస్తారని భావించారు. కానీ తాజాగా నిషేధాన్ని మరో రెండు నెలలు పొడిగించారు. దసరా కాదు, ఒక ప్రక్క దీపావళి పూర్తయ్యాక కూడా ఈ సమస్య పరిష్కారం అయ్యే పరిస్థితులు కనిపించడం లేదంటున్నారు.

# రాయలసీమలో దంచి కొడుతున్న భారీ వర్షాలు

● ఉధృతంగా ప్రవహిస్తున్న నదులు, వాగులు, వంకలు
● లోతట్టు ప్రాంతాలు జలమయం
● ప్రజలను అప్రమత్తం చేసిన అమరావతి వాతావరణ కేంద్రం



అనంతపురం బ్యూరో ప్రతినిధిః అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్లోని రాయలసీమ జిల్లాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ముఖ్యంగా అనంతపురం, నంద్యాల, కర్నూలు, శ్రీసత్యసాయి జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా నదులు, వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అమరావతి వాతావరణ కేంద్రం ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇదే సమయంలో, తెలంగాణలోని నిర్మల్ జిల్లాలో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, అనవసర ప్రయాణాలు మానుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.భారీ వర్షాల కారణంగా కర్నూలు జిల్లాలో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఈరోజు (నిన్న) సెలవు ప్రకటించినట్లు డీఈవో శామ్యూల్ పాల్ తెలిపారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నారు. సెలవు కారణంగా కోల్పోయిన తరగతులను వచ్చే రెండో శనివారం నిర్వహిస్తామని డీఈవో స్పష్టం చేశారు. అలాగే, వర్షాలు తగ్గే వరకు విద్యార్థులు బయటకు వెళ్లకుండా వారి తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు కూడా ఈ సెలవు నిబంధనను తప్పనిసరిగా పాటించాలని ఆదేశాలు జారీ చేశారు.ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు.

# ఫ్రీహెూల్డ్ భూముల్లో రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ .1

●మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై పోరాడతాం ●నా కుమారుడిని చూస్తే వైసీపీ కి భయమా ?
● వైయస్సార్‌కి రాజారెడ్డి రాజకీయ వారసుడు ● వైసీపీ ,తెదేపాపై షర్మిలారెడ్డి విమర్శలు

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ రాష్ట్రంలో సగటున ప్రతి రైతుకి రూ.2 లక్షల అప్పు ఉంటే ఏ ప్రభుత్వము పట్టించుకోవటం లేదని ఏపీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి గురువారం విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల ఆత్మహత్యల్లో దేశంలో మన రాష్ట్రం నెంబర్ 1 స్థానంలో ఉందని విమర్శించారు.
ప్రతి ఏడాది వెయ్యి కంటే పైగా నమోదు కావడం బాధాకరం అన్నారు. కారణాలు, పరిష్కార మార్గాలను మాత్రం చూపడం లేదన్నారు. రైతుల సమస్యలు కొండత.. ప్రభుత్వ పథకాలు గోరంత అని ఆమె ఎద్దేవా చేశారు.చంద్రబాబు ఇచ్చే అన్నదాత సుఖీభవ రూ.20 వేలు ఏ మూలకు సరిపోదు.రైతుల పథకాలు అన్ని బంద్ చేశారని ఆమె విమర్శించారు.పంట నష్టపరిహారం లేదు.. సబ్సిడీ పథకాలు లేవు,బోనస్ లు లేవు వ్యవసాయంలో సాయం లేకుండా పోయిందన్నారు.రాష్ట్రంలో రైతుకి బరోసా లేదు.రైతు దిక్కులేని పరిస్థితిలో రైతులు ఉన్నారన్నారు.కనీసం రైతులను పరామర్శించే వాడు లేడు రాష్ట్రంలో ఏ పంటకు ఎం ఎస్ పి ధర అందడం లేదు మిరప, పొగాకు, జొన్నలు, పత్తి, అరటి ఇలా ఏ పంట చూసినా తక్కువ రేటుకే అమ్ముకుంటున్నారు దీనివల్ల రైతుకి నష్టాలు సంభవిస్తున్నాయన్నారు.రైతుల పక్షాన కాంగ్రెస్ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.రైతులకు ఎం ఎస్ పి విషయంలో అన్యాయం జరుగుతుంటే కేంద్రంలో ఇంకా బీజేపీ కి బాబు మద్దతు ఇస్తున్నాడు చంద్రబాబు ఆలోచన చేసుకోండి అన్నారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని చెప్పారు.వైసిపి హయంలో కాలేజీలు పూర్తి కాకుంటే అవి



మీరు పూర్తి చేయాలి కదా ? అని హితవు చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే మెడికల్ సీట్లు 2600 ఉన్నాయి.కొత్తగా నిర్మాణంలో ఉన్న కాలేజీలు పూర్తి అయితే మరో 2500 సీట్లు అందుబాటులో కి వస్తాయి అని చెప్పారు.నారాయణ లాంటి వాళ్లకు కాలేజీలు అప్పజెప్పాలని కుట్ర. జరుగుతోందని ఆమె విమర్శించారు.అని వైసిపి నేతలను ఆమె ప్రశ్నించారు.వాళ్ళకే తెలియాలి రాజారెడ్డి అని నా కొడుకుకి నామకరణం చేసింది స్వయంగా వైయస్సార్ అని చెప్పారు.



# విపరీత నిర్ణయాలతో సంక్షోభాలు

### ఆందోళనతో అట్టుడికుతున్న దేశాలు
### శ్రీలంక నుంచి నేపాల్ దాకా ప్రభుత్వాలను కుప్ప కూల్చిన యువత

**ప్రజలకు కోపం వస్తే ఎంతటి దేశాధినేత వారికి తలొగ్గాల్సిందే. అధికారమదం తో ఇష్టానుసారం పాలనా వ్యవహారాలలో తీసుకునే నిర్ణయాలలు ప్రజాగ్రహానికి గురి అయిన సందర్భాలు ప్రపంచ చరిత్రలో ఎన్నో ఉన్నాయి. మన భారత్కు పొరుగు దేశాలై శ్రీలంక , బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఆఫ్ఘన్, నేపాల్తో తాజాగా నేపాల్ లో జరిగిన ఘ ట నలే ఇందుకు పెద్ద ఉదాహరణలు. 2022లో శ్రీలంక, 2024లో బంగ్లాదేశ్లో జనంలో ఆగ్రహం, అసహనం ఉడికిపోటవడంతో అప్పటి దేశాధ్యక్షులు గద్దె దిగడమే కాదు ఏకంగా ప్రాణాలు కాపాడుకోవడానికి దేశం విడిచి పారిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పుడు నేపాల్ వంతు వచ్చింది. ప్రస్తుతం నేపాల్ దేశంలో ప్రజాగ్రహం పెల్లుబికుతోంది. మమ . ఈ ఆందోళనలు కేవలం వీధులను హింసతో నింపడమే కాకుండా.. పాలకుల సింహాసనాలను కూడా కూలదోశాయి. ఆర్థిక సంక్షోభం, అవినీతి, యువతలో నిరాశ వంటి సమస్యలను పాలకులు పట్టించుకోకపోవడం వల్ల దశాబ్దాలుగా అధికారంలో ఉన్న నాయకులు తమ పాలనను కోల్పోవలసి వచ్చింది.**

దక్షిణాసియాలో రాజకీయాలు గత కొంత కాలం నుంచి భగ్గుమంటున్నాయి. ఏకంగా దేశ నాయకులనే మార్చివేసేలా యువత ఉద్యమిస్తున్నారు. ఇటీవలి కాలంలో మనం చూసుకున్నట్లయితే.. భారతదేశ పొరుగు దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, ఇండోనేషియా, థాయిలాండ్, మలేషియా వంటి దేశాల్లో ప్రజలు తమ అసంతృప్తిని పెద్ద ఎత్తున వ్యక్తం చేశారు. అవినీతి, నిరుద్యోగం, న్యాయసంబంధ సమస్యలతో పాటు ఇతర సమస్యలు ప్రజల కోపానికి కారణమయ్యాయి. వీటితో పాటు తాజాగా నేపాల్ లో విధించిన సోషల్ మీడియా నిషేధం కూడా పెద్ద సమస్యగా మారింది. ఈ దేశాల్లో జరిగిన నిరసనల్లో కొన్ని సాధారణ అంశాలను గమనించినట్లైతే.. అవినీతి, బంధుప్రీతిని వ్యతిరేకించడం, పేదలకు ఉద్యోగాలు లేకపోవడం, పారదర్శకత, సమానత్వానికి పోరాటం వంటి అంశాలు ఉన్నాయి.

### నేపాల్లో 'జనరేషన్ జెడ్' నిరసనలు




నేపాల్ దేశంలో మొత్తం 26 సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లపై అక్కడి ప్రభుత్వం నిషేధం విధిం చడంతో యువత నుంచి తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వచ్చింది. ఈ ఆందోళన ల్లో సుమారు 20 మం దికి పైగా మరణించగా, మరో 300 మందికి పైగా ప్రజలు గాయపడ్డారు. ఈ పరిణామాల నేపథ్యంలో అక్కడి సర్కార్ అత్యవసర క్యాబినెట్ సమావేశం నిర్వహించి, సోషల్ మీడియా ప్లాట్ఫామ్లను పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించింది. అయితే, సోషల్ మీడియా నిషేధాన్ని వ్యతిరేకిస్తూ 'జనరేషన్ జెడ్' నిరసనలు జరగడంతో దరిమిలా హోంశాఖ మంత్రి రమేష్ లేఖక్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయటమే కాదు చివరకి ప్రధాని ఓలీ కూడా రాజీనామా చేసి దేశం విడిచి పోవాల్సిన పరిస్థితి వచ్చిందనటంలో సందేహం లేదు. దేశాధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్ కూడా రాజీనామా చేశారు. దేశంలో తలెత్తిన సంక్షోభానికి పరిష్కారం కనుగొని రాజ కీయంగా దాన్ని పరిష్కరించడం కోసం వీలు కల్పించేందుకు తాను రాజీనామా చేసినట్లు ఓలీ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. కాఠ్మాండులో నేపాల్ మాజీ ప్రధాని ఝులానాథ్ ఖనల్ నివాసానికి ఆందోళనకారులు నిప్పంటిం చడంతో ఆయన భార్య రాజ్యలక్ష్మి చిత్రకార్ మంటల్లో కాలి మరణించారు. రాజధానిలో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్బా, ఆయన భార్య, విదేశాంగ మంత్రి అర్జు రాణా దేవ్బాపై నిరసనకారులు దాడి చేసి తీవ్రంగా గాయపరి చారు. ఓలీ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఉన్న బిష్ణు ప్రసాద్ పౌడెల్(65)ను కాఠ్మాండు వీధుల్లో వెంటాడిన ఆందోళనకారులు ఆయనను తీవ్రంగా కొట్టారు. రాజీనామాకు ముందు ప్రధాని ఓలీ శాంతి, సామరస్యంతో సమస్యను పరిష్కరించుకోవాలని నిరసనకారులకు పిలుపునిచ్చారు. దుబాయ్కు పారిపో వాలని ఓలీ ఆలోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. నేపాల్ రాజ ధాని ఖాట్మాండులో జెడ్ జనరేషన్ యువత పెద్ద ఎత్తున అవినీతి, సోషల్ మీడియా నిషేధంపై నిరసనకు దిగారు. అయితే ఇది కేవలం ఖాట్మాండుకే పరిమితం కాలేదు. పోఖరా, బుట్వాల్, ధరణ్, ఘోరాహీ వంటి ప్రధాన నగరా ల్లోకి కూడా విస్తరించింది. ఈ ఆందోళనల్లో మృతుల సంఖ్య అంతకంతకు పెరుగుతున్నాయి.

### ఉగ్ర పోకడలతో పాక్



భారత దాయాది దేశం పాక్ లో ప్రజల ఆందో ళనలు ఎప్పటి కప్పుడు మిన్నంటుతున్నాయి. ప్రధానంగా ఆదేశంలో స్థిర ప్రభుత్వం లేక పోవటం ప్రజలపై ఆంక్షలు, భారత్తో గిల్లికజ్జాలు ఆదేశాన్ని ఇబ్బందులు పెడుతున్నా యన్నది నిస్సందేహం. పాకిస్థాన్ లో ప్రజాస్వామ్యం బయటకు కనిపించినా, వాస్తవంలో ప్రధానంగా సైన్యాధిపత్యమే కొనసాగుతుందన్న నిజం అందరికి తెలిసిందే. 2022లో ఇమ్రాన్ ఖాన్ను అవిశ్వాస తీర్మానంతో గద్దె దించారు. అప్పటినుండి ఆయన పార్టీ, పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పీటీఐ) కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతున్నారు. అయితే, ఎప్పటికప్పుడు అక్కడి సైన్యం ఈ నిరసనలను అణిచివేసే ప్రయత్నాలు చేస్తోంది. ఇక్కడి ప్రధానులపై నిత్యం అవినీతి ఆరోపణలు రావటం, జైళ్ల పాలు కావటం పాల నా పగ్గాలు పదే పదే సైన్యం చేతిలోకి వెళిపోతుండటం మరిన్ని సంక్షోభాలకు దారి తీస్తోంది. అంతెందుకు కార్గిల్లో పాక్ సైనికుల చొరబాట్లు వద్దని తాను వారించినందుకే తనను ప్రధాని పదవి నుంచి తప్పించి తన ప్రభుత్వాన్ని పడగొట్టారని తాజాగా నవాజ్ షరీఫ్ పేర్కొన్నారంటే పరిస్థితి అర్థం చేసుకో వచ్చు. భారత్ సింధూ జలాల వివాదం ఇబ్బందులుపెడితోంది. దేశ విభజన తర్వాత భారత్–పాకిస్తాన్ మధ్య 1960లో సింధూ నదీ జలాల ఒప్పందం జరిగింది. అయితే ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించాయని.. ఇరు దేశాలు పరస్ప రం ఆరోపణలు గుప్పించుకుంటున్నాయి. తాజాగా పహల్గామ్ ఉగ్రదాడి తర్వా త.. పాకిస్తాన్పై భారత్ కన్నెర్రజేసింది. ఈ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేయడమే కాకుండా మరో 4 కీలక నిర్ణయాలు తీసుకుంది. అయితే సింధూ నదీ జలాల ఒప్పందం తక్షణమే రద్దు కావడంతో పాక్కు నీటిని విడుదల చేయడం ఆగిపోయింది. ఇది అక్కడ వ్యవసాయం , తాగునీగిపై తీవ్ర ప్రభావం చూపింది. జనం రోడ్డుపైకి వచ్చే పరిస్థితి నెలకొంది.

ఇదిలా ఉంటే భారత్లో చొరబాట్లకు జిత్తుల మారి పాకిస్తాన్ ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులు వేస్తూనే ఉంది ప్రజలపై కన్నా భారత్ పై అక్కసులో వేలాది కోట్లు సైన్యంతో పాటు ఉగ్రప్రోత్సాహానికే అందించడం ఆందోళనా కరం.

మరోవైపు ఆర్థికంగానూ పాక్ ఇబ్బందులు ఎదుర్కొంటోంది. డాలర్తో పోలిస్తే భారతదేశ రూపాయి మారకం విలువ చారిత్రాత్మకంగా పడిపోతూ ఇప్పుడు 2025లో రికార్డు స్థాయిలో బలపడుతోంది. కానీ పొరుగు దేశం పాకిస్తాన్ కరెన్సీ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా పాకిస్తాన్ రూపాయి గణనీయంగా బలహీనపడింది. ముఖ్యంగా పాకిస్తాన్ కరెన్సీ నేపాల్, ఆఫ్ఘనిస్తాన్, భూటాన్, బంగ్లాదేశ్ వంటి ఆసియా దేశాల కరెన్సీల కంటే పడిపోయింది. ఏప్రిల్ 2025 తాజా డేటా ప్రకారం యూఎస్ డాలర్తో పాకిస్థాన్ కరెన్సీ 280 రూపాయలుగా ఉంది. అదే నేపాలీస్ రూపాయలు అయితే 132, ఆఫ్ఘనిస్థాన్ అయితే 87, భూటాన్ కరెన్సీ విలువ 83, బంగ్లాదేశ్ 117 టాకాలతో పాకిస్థాన్ కంటే మెరుగ్గా ఉంది.

### బంగ్లాదేశ్ లో




2024లో ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటా విధానాన్ని ప్రవేశపెట్టిన బంగ్లాదేశ్ అధ్యక్షురాలు షేక్ హసీనా చర్యపై యువత, విద్యార్థులు తీవ్రంగా మండిపడ్డారు. షేక్ హసీనా ప్రభుత్వా నికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమం నడిపారు. ముఖ్యంగా ఉద్యోగాల్లో కోటా వ్యవస్థను చర్చిస్తూ, అవినీతి, బంధుప్రీతిపై అవినీతిపరులైన రాజకీయ నాయకుల సమర్థనపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. అధికారం బంధుప్రీతితో పాలించబడుతుందంటూ..వేలాది మంది ప్రజలు రోడ్డు మీదకు చేరి తమ నిరసనలు వెళ్లగక్కారు. ప్రభుత్వ అధికారాన్ని అణచివేయడం వలన షేక్ హసీనా రాజీనామా చేయాల్సి వచ్చింది. నిరసనలు పెరిగి పోలీస్ దళాలతో ఘర్షణలు, హింస జరగడంతో, ప్రధానమంత్రి షేక్ హసీనా చివరికి భారతదేశానికి వచ్చి తన రాజీనామాను ప్రకటించారుహసీనాకు వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళనను అణచివేసేందుకు ఆమె చేసిన ప్రయత్నాలలో 300 మంది మరణించారు. తర్వాత ఆందోళనకారుల పట్ల ప్రభుత్వ బలగాలు క్రూర విధానాలు అవలంబించడంతో వారు ఈసారి ఏకంగా హసీనా ప్రభుత్వాన్నే లక్ష్యంగా చేసుకున్నారు. వారి నిరసనలకు తలొగ్గి హసీనా ప్రభుత్వం కోటా వ్యవస్థను తగ్గించినప్పటికీ వారి ఆందోళన నెలల పాటు సాగింది. ఈ క్రమంలో అనేక హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. అంతేకాకుండా వేలాది మంది ఆందోళనకారులు హసీనా అధికార గృహంపైకి దండెత్తారు. దీంతో ఆమె ప్రత్యేక విమానంలో భారత్కు పారిపోయారు.

### ఇండోనేషియా రాజకీయ అస్థిరత



ఇండోనేషియాలోని జకార్తాలో ఎంపీలకు గృహ భత్యాలు అత్యధికంగా ఉండటం వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున నిరసన గా మారారు. ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, ఇతర సామాజిక రంగాల్లో కోతలు అమలు చేయడం ప్రజల కోపానికి కారణమైంది. ఎంపీలకు గృహ భత్యాలు, పెన్షన్లు అధికంగా ఉండటం వ్యతిరేకించి వేలాది మంది నిరసనలు చేపట్టారు.ఈ నిరసనలు తీవ్ర రూపం దాల్చాయి. కొన్ని చోట్ల భద్రతా దళాల కఠిన చర్యల కారణంగా తీవ్ర హింస జరిగినా కూడా ఉద్యమ కారులు తమ నిరసనలు ఆపలేదు.

ఏదైమైనా దక్షిణాసియాలో ప్రజల నిరసన ఒక సామాన్య సమస్య కాదు. ఇది చాలా సంవత్సరాలుగా పెరిగిపోయిన నిరుద్యోగం, అవినీతి, అవకాశ అసమానతలతో కూడిన నిరాశల సమాహారంగా చెప్పవచ్చు. యువత తన హక్కుల కోసం, సమానత్వానికి, పారదర్శక రాజకీయ వ్యవస్థ కోసం వీధుల్లోకి వచ్చారు. ప్రతి దేశంలో పరిస్థితులు భిన్నమైనప్పటికీ, ఆందోళనలకు వెనుక ఉన్న మూల కారణాలు మాత్రం అవినీతి, సామాజిక అసమానతలు, రాజకీయ నాయకుల పిల్లలు విలాస జీవనశైలిలో జీవించడమేనని చెప్పుకోవచ్చు.

**బి.వి.రమణ, 9440740015**

### అవినీతితో ఆర్థిక సంక్షోభంలో శ్రీలంక



2022లో ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో, శ్రీలంకలో పెద్ద ఎత్తున ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. తీవ్ర ఆర్థిక, ఆహారం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న శ్రీలంకలో పరిస్థితులు రోజురోజుకు విషమిస్తున్నాయి. ఆందోళనకారుల నిరసనలు హింసాత్మకంగా మారాయి.

అప్పటి అధ్యక్షుడు గొటబయ రాజపక్సే దేశం వదిలి పారిపోయే స్థితికి రావడంతో పరిస్థితి తీవ్రతరమైంది. నేపాల్ తరహా పరిస్థితిలో, ఈ దేశంలోనూ యువత నేతృత్వంలో ఆందోళనలు జరిగాయి.అధ్యక్షుడి నివాసంలోకి చేరిన ఆందోళనకారులు ఆస్తులను దోచుకొని వెళ్లారు.

ఈ విధంగా, నేపాల్, బంగ్లాదేశ్లో జరిగినట్లే శ్రీలంకలో కూడా యువత ప్రధానంగా ఉద్యమాలను నడిపించారు. హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడంతో ప్రభుత్వ ఆర్మీ, పోలీసులకు షూట్ ఎట్ సైట్ ఆర్డర్స్ ఇచ్చింది. హింసాత్మక ఘటనలను అదుపులోకి తెచ్చేందుకు కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులను ఇచ్చింది అక్కడి ప్రభుత్వం. మరోవైపు ఆందోళనకారులను అదుపు చేసేందుకు పది మంది కరుడుగట్టిన ఖైదీలను రాజపక్సే సర్కార్ విడుదల చేసిందనే వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో జనం రెచ్చిపోయి ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ వాహనాలకు నిప్పు పెడుతున్నారు. పోలీసులు, ఆర్మీ టియర్ గ్యాస్ వినియోగించినా ప్రజలు వెనక్కి తగ్గడం లేదు. దేశంలో జరుగున్న హింసాత్మక ఘటనలను చూసి బౌద్ధగురువులు భరించలేకపోతున్నారు. ప్రాణాలు సైతం తీసుకుంటున్నారు. ఓ బౌద్ధ గురువు పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకోవడం అందర్ని కలిచివేసింది. శ్రీలంక ఆర్థిక సంక్షోభం ప్రారంభం అయినప్పటి నుంచి ప్రజలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి తమ నిరసనలు తెలియజేస్తున్నారు. నిత్యావసరాల ధరలు తీవ్రంగా పెరగడంతో పాటు గ్యాస్, పెట్రోల్ లభించని పరిస్థితులు ఏర్పడటంతో జనాల్లో అసహనం ఏర్పడింది. శ్రీలంక పరిస్థితికి అధ్యక్షుడు గోటబయ రాజపక్సే, ప్రధాని మహీందా రాజపక్సేల అవినీతే కారణం అంటూ ప్రజలు ఆరోపిస్తూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నిరసనలు హింసాత్మకంగా మారాయి.

### ఆఫ్ఘన్లో ఆటవిక శిక్షలతో తాలిబన్ల అరాచకం



ఆఫ్ఘనిస్తాన్ తాలిబన్ల రాజ్యంలో అరాచకాలు పెచ్చుమీరుతున్న విషయం తెలిసిందే. జూన్ 2022 మరియు అక్టోబర్ 2023 భూకంపాలు మరియు ఏప్రిల్ 2024 వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలతో పాటు, ఆఫ్ఘనిస్తాన్ గణనీయమైన మానవతా మరియు ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటోంది. ఆఫ్ఘనిస్తాన్లో ఇటీవలి పరిణామాలు ఆ దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టాయి. తాలిబాన్ పాలనలో ఆర్థిక నిర్వహణలో లోపాలు, మహిళలను అణచివేయడం, కాబూల్ పతనం తర్వాత అధిక అర్హత కలిగిన వ్యక్తుల మేధో స్రావం, అంతర్జాతీయ సహాయంలో తగ్గుదల, విదేశాలలో ఆస్తులను పొందడం కోల్పోవడం, ద్రవ్యోల్బణం మరియు నిత్యా వసర వస్తువుల ధరల పెరుగుదల, నిరుద్యోగం మరియు ఆదాయ నష్టం, కరెన్సీ తరుగుదల మరియు వ్యవసాయ ఉత్పత్తిని ప్రతికూలంగా ప్రభావితం చేసే తీవ్ర మైన వాతావరణ పరిస్థితులు దీనికి దోహదపడే అంశాలు. ఆస్ట్రేలియా యొక్క మానవతా సహాయ కార్యక్రమం ఆఫ్ఘనిస్తాన్ ప్రజలపై ఆర్థిక సంక్షోభం యొక్క ప్రభావా లను తగ్గించడానికి ప్రయత్నిస్తుంది. మహిళా శరణార్థి కమిషన్ ఆఫ్ఘనిస్తాన్లోని మానవతా సంక్షోభం చుట్టూ ఉన్న అగ్ర ప్రాధాన్యతల జాబితాను అభివృద్ధి చేసింది, సంక్షోభం వల్ల ప్రభావితమైన ఆఫ్ఘన్ శరణార్థులు సహా మహిళలు, బాలికలు మరియు ఇతర అణగారిన సమూహాల అవసరాలను తీర్చడానికి. ఆటవిక శిక్షలతో తాలిబన్లు నరరూప కాలకేయులు లాగా ప్రవర్తిస్తున్నారు. మహిళలపై ఆంక్షలతో ప్రారంభమైన తాలిబన్ల పాలన.. బహిరంగ ఉరిశిక్షలు, నరికివేతలు పలు విషయాలపై నియంత్రణ లాంటి చట్టాల వరకూ వెళ్లింది. కఠిన షరియా చట్టాల అమలు చేస్తున్న తాలిబన్ల పాలనలో ప్రజలు బయటకు వచ్చేందుకే భయ పడుతున్నారు. కొన్ని ఘటనలు ప్రపంచం మొత్తాన్ని ఆందోళనకు గురిచేసిన సంగతి తెలిసిందే, సంఘర్షణ, హింస మరియు పేదరికం కారణంగా 5 మిలియన్లకు పైగా ఆఫ్ఘన్లు తమ ఇళ్ల నుండి లేదా వారి దేశంనుండి వెళ్ళగొట్టబడ్డారు, ఇది ఆఫ్ఘనిస్తాన్లో మానవతా సంక్షోభానికి దారితీసింది. ఆఫ్ఘనిస్తాన్ నుండి 3 మిలియన్లకు పైగా ప్రజలు అంతర్గతంగా నిరాశ్రయులయ్యారు. మరోవైపు ఆఫ్ఘనిస్తాన్లో భూకంపం.. సెప్టెంబర్ 1న తూర్పు ఆఫ్ఘనిస్తాన్లోని నంగర్హార్ ప్రావిన్స్లో 6.0 తీవ్రతతో భూకంపం సంభవించింది. ప్రకృతి విపత్తులో 1,400 మందికి పైగా మృతి చెందగా.. 3 వేలకు పైగా గాయపడ్డారు. అదనంగా 5 వేలకు పైగా ఇళ్లు కూలిపోయి, వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. కునార్ ప్రావిన్స్లోని నూర్గల్, సుకి, చాపా దారా, పెచ్ దారా, అసదాబాద్ జిల్లాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

# ఆసియా కప్ నుంచి వైదొలిగిన భారత్

## ఛాన్స్ అందుకున్న బంగ్లాదేశ్
## 1986 ఆసియా కప్‌కు దూరంగా ఉన్న టీమ్ఇండియా




క్రికెట్ చరిత్రలో ఆసియా కప్ అంటే ప్రత్యేకమైన టోర్నమెంట్. భారత జట్టు అత్యధికంగా ఇప్పటివరకు ఎనిమిది సార్లు టైటిల్ గెలుచుకుంది. కానీ ఈ విజయ గాథలో ఒక సీజన్ మాత్రం వేరేలా నిలిచిపోయింది. 1986లో భారత్ పాల్గొనకపోవడం వల్లే మరో జట్టుకి అరుదైన ఛాన్స్ దొరికింది. ఆ నిర్ణయం ఏలా బంగ్లాదేశ్కు లాభమైందో తెలుసుకోవాలి అంటే ఈ ఆసక్తికరమైన కథనం చదవాల్సిందే!

**భారత్ ఎందుకు వైదొలగిందంటే?**

1984లో మొదటి ఆసియా కప్ గెలిచిన భారత జట్టు, 1986లో శ్రీలంకలో జరిగే రెండో ఎడిషన్లో కూడా ఛాంపియన్గా నిలుస్తుందని అందరూ భావించారు. కానీ అప్పట్లో శ్రీలంకలో రాజకీయ, సామాజిక పరిస్థితులు చాలా క్లిష్టంగా ఉన్నాయి. 1983 నుంచి ఎల్టిటిఈ మిలిటెంట్స్, ప్రభుత్వం మధ్య జరుగుతున్న యుద్ధం తీవ్రంగా పెరిగింది. 1985లో అనురాధపురంలో జరిగిన మారణకాండలో 146 మంది చనిపోవడం భయానక వాతావరణాన్ని సృష్టించింది. ఈ పరిస్థితుల్లో ఆటగాళ్ల భద్రతకు హామీ ఇవ్వలేమని భావించిన బీసీసీఐ, శ్రీలంకకు జట్టును పంపకూడదని నిర్ణయించింది. అదే కారణంగా 1986 ఆసియా కప్లో భారత్ పాల్గొనలేదు.

**బంగ్లాదేశ్కు అరుదైన అవకాశం**

భారత్ వెనక్కి తగ్గడంతో ఆ సీటు ఖాళీ అయ్యింది. అప్పుడు నిర్వాహకులు బంగ్లాదేశ్ జట్టును ఆహ్వానించారు. ఇది బంగ్లాదేశ్ జట్టుకి చరిత్రాత్మక క్షణం. ఎందుకంటే అదే వారి తొలి అంతర్జాతీయ వన్డే మ్యాచ్. పాకిస్థాన్తో తొలి వన్డే ఆడిన, తర్వాత శ్రీలంకను ఎదుర్కొన్నారు. రెండు మ్యాచ్లోనూ బంగ్లాదేశ్ ఓడిపోయినా, ఈ టోర్నమెంట్ వాళ్లకో ఆరంభం. అప్పటివరకు గుర్తింపు లేని దేశం, ఒక్కసారిగా అంతర్జాతీయ క్రికెట్ మ్యాప్పైకి వచ్చింది.

**1986 విజేత ఎవరు?**

ఆసియా కప్ రెండో ఎడిషన్లో పాకిస్థాన్- శ్రీలంక జట్లు బలంగా ఆడాయి. ఫైనల్లో శ్రీలంక, పాకిస్థాన్ను ఓడించి తమ తొలి టైటిల్ గెలుచుకుంది. స్వదేశంలోనే టైటిల్ సాధించడం వారి జట్టుకి గౌరవంగా నిలిచింది. మరోవైపు పాకిస్తాన్కి ఇది నిరాశ కలిగించిన సీజన్. కానీ, ఈ మొత్తం సీజన్లో నిజమైన స్పాట్లైట్ మాత్రం బంగ్లాదేశ్ పై పడింది. ఎందుకంటే వాళ్లు తొలిసారి ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడారు.

**బంగ్లాదేశ్ ప్రయాణం**

1986 నుంచి బంగ్లాదేశ్ క్రికెట్ క్రమంగా అభివృద్ధి చెందింది. 1997లో ఐసీసీ ట్రోఫీ గెలిచి వన్డేల్లో బంగ్లా క్రికెట్ జట్టు ఫుల్టైమ్ మెంబర్ అయ్యింది. 2000లో టెస్ట్ హోదా కూడా సంపాదించింది. ఆసియా కప్లో ఇప్పటివరకు ఒకసారి కూడా ట్రోఫీ గెలవలేకపోయినా, 2012, 2016, 2018లో రన్నరప్గా నిలిచింది. ఇది ఆ జట్టు పోరాట పటిమకు నిదర్శనం. 1986లో భారత్ వెనక్కి తగ్గకపోతే, బంగ్లాదేశ్ క్రికెట్ ఈ స్థాయిలో ముందుకు రాలేదని చెప్పవచ్చు.

**2025 ఆసియా కప్**

ఆసియా కప్ 2025 రీసెంట్గా మొదలైంది. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ మళ్లీ టాప్ ఫేవరేట్ జట్లుగా తలపడబోతున్నాయి. 1986లో మొదలైన బంగ్లాదేశ్ ప్రయాణం ఇప్పుడు మంచి పోటీ జట్టుగా మారింది. ఇంకా టైటిల్ గెలవలేకపోయినా, ప్రతిసారీ పోరాటం చేస్తూ అభిమానుల అంచనాలను పెంచుతోంది. మరోవైపు భారత్ మాత్రం ఎనిమిది టైటిల్స్తో అగ్రస్థానంలో ఉంది.

# బ్యాడ్మింటన్ లో తెలంగాణ అమ్మాయికి రజతం



గ్వాటెమాల అంతర్జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో తెలంగాణ అమ్మాయి రూహి రాజు సత్తా చాటింది. ఈ టోర్నీలో రన్నరప్ గా నిలిచిన 22 ఏళ్ల రూహి రజత పతకాన్ని సొంతం చేసుకుంది. బుధవారం జరిగిన ఫైనల్లో కొలంబియాకు చెందిన జూలియానా గిరాల్డో చేతిలో 10-21, 15-21 తేడాతో ఆమె ఓటమి చవిచూసింది.

అన్సీడెడ్ ప్లేయర్ గా ఈ ఈవెంట్లోకి అడుగుపెట్టిన రూహి రాజు.. క్వార్టర్ ఫైనల్ లో గ్వాటెమాలకు చెందిన టాప్ సీడ్ నైక్ సోటోమేయర్ ను 21-23, 21-19, 21-16 తేడాతో ఓడించింది. ఆతర్వాత హైదరాబాద్ అమ్మాయి సెమీఫైనల్లో పెరూ స్టార్ మియాహిరాపై 21-18, 21-17 తేడాతో విజయం సాధించింది.

కానీ టోర్నీ అసాంతం అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన రూహి రాజు.. ఆఖరి మెట్టుపై మాత్రం బోల్తా పడింది. రూహి రాజు గతంలో సుచిత్ర బ్యాడ్మింటన్ అకాడమీ ప్రధాన కోచ్, వ్యవస్థాపకుడు ప్రదీప్ రాజు వద్ద శిక్షణ తీసుకుంది.

# ఒకే ఓవర్‌లో 3 వికెట్లు

## మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా కుల్దీప్ - అయినా నెక్స్ట్ మ్యాచ్ లో నో ఛాన్స్ ?




ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్ ను భారత్ ఘనంగా ఆరంభిం చింది. సెప్టెంబర్ 10 యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్తో జరిగిన మ్యాచ్లో 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 93 బంతులు మిగిలి ఉండగానే భారత్ ఈ మ్యాచ్‌ను గెలుచుకుంది. స్టార్ బౌలర్ కుల్దీప్ యాదవ్ నాలుగు వికెట్లు నేలకూల్చి భారత్ విజయం లలో కీలక పాత్ర పోషించాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును క ా డ ా అందుకున్నాడు. అయితే కుల్దీప్ యాదవ్ చాలా రోజుల తర్వాత భారత తుది జట్టులో ఆడే అవకాశం పొందాడు. ఈ అవకాశాన్ని కుల్దీప్ రెండు చేతులా అందిపుచ్చుకున్నాడు. అద్భుతమైన బౌలింగ్‌తో కుల్దీప్ 2.1 ఓవర్లలో 7 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. అతను బౌలింగ్ చేసిన 9వ ఓవర్‌లో మూడు వికెట్లు పడగొట్టాడు. ఈ ఓవర్లో రాహుల్ చోప్రా (3 పరుగులు), కెప్టెన్ ముహమ్మద్ వసీం (19 పరుగులు), హర్షిక్ కౌశిక్ (2 పరుగులు)ను ఔట్ చేశాడు. తర్వాతి ఓవర్‌లో కుల్దీప్ హైదర్ అలీని 1 పరుగుకే పెవిలియన్కు చేర్చాడు. ఇలా నాలుగు వికెట్లతో కుల్దీప్ మ్యాచ్ విజయానికి ప్రధాన పాత్ర పోషించాడు. మ్యాచ్ అనంతరం భారత క్రికెట్‌లో కుల్దీప్ అద్భుత ప్రదర్శన కనబరిచాడని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ ప్రశంసించారు. ఈ క్రమంలోనే మంజ్రేకర్ చేసిన ఓ ట్వీట్ నెటిజన్లను ఆకట్టుకుంటుంది. కమ్బ్యాక్లో యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో కుల్దీప్ బాగా రాణించాడు. అతని అద్భుతమైన ప్రదర్శన ఉన్నప్పటికీ, తదుపరి మ్యాచ్లో తనను మళ్లీ అతడిని జట్టు నుంచి తప్పించవచ్చని అన్నాడు. "కుల్దీప్ యాదవ్ ఒక ఓవర్‌లో 3 వికెట్లు తీశాడు. అతడు తదుపరి మ్యాచ్‌లో ఆడకపోవచ్చు" అని హాస్యభరితమైన ఎమోజీతో తన ఎక్స్ ఖాతాలో పోస్ట్‌ను షేర్ చేశాడు.

**ఇదే కారణమా?**

నిజానికి, కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులో ఎంపిక చేయకపోవడంపై మంజ్రేకర్ పదే పదే టీమ్ఇండియా యాజమాన్యంపై గతంలో పలుమార్లు అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఇంగ్లాండ్ పర్యటన సమయంలో కూడా, భారత్ ఐదు టెస్ట్ మ్యాచ్‌లలో కుల్దీప్ ఎంపికయ్యాడు. కానీ ప్లేయింగ్ 11లో ఆడలేదు. అలాగే, 2024 %ు%20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత కుల్దీప్ను టీమ్ఇండియా నుంచి తప్పించారు. అందుకే మంజ్రేకర్ ఇలా ట్వీట్ వేసి ఉంటాడని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

కాగా, కుల్దీప్ 4 వికెట్లతో ప్రత్యర్థి పతనాన్ని శాసించగా, శివమ్ దూబె 3 వికెట్లతో సత్తా చాటాడు. వరుణ్ చక్రవర్తి, పేసర్ జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్ తలో 1 వికెట్ పడగొట్టారు. దీంతో యూఏఈ 13.1 ఓవర్లలో 57 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులో అలీషాన్ షరాఫ్ (22 పరుగులు) ముహమ్మద్ వసీం (19 పరుగులు) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు.

అనంతరం 58 పరుగుల లక్ష్యాన్ని భారత్ 1 వికెట్ కోల్పోయి 4.3 ఓవర్లలోనే అందుకుంది. ఓపెనర్లు అభిషేక్ శర్మ (30 పరుగులు, 16 బంతుల్లో), శుభ్మన్ గిల్ (20లి, 9 బంతుల్లో) రాణించగా, సూర్యకుమార్ యాదవ్ 7 పరుగులు చేసి నాటౌట్గా మ్యాచ్ ముగించాడు.

# అభిషేక్ శర్మ అరుదైన రికార్డు

## మొదటి బంతికే సిక్స్ కొట్టిన భారత బ్యాట్స్ మెన్




ఆసియా కప్ 2025లో భాగంగా బుధవారం యూఏఈతో జరిగిన మ్యాచ్లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన యూఏఈ 57 పరుగులకే ఆలౌటైంది. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని భారత్ మరో 93 బంతులు మిగిలిఉండగానే విజయం సాధించింది. అభిషేక్ శర్మ (30: 16 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సు), శుభ్మన్ గిల్ (20 నాటౌట్)లు రెచ్చిపోయారు. ఈ మ్యాచ్ ద్వారా అభిషేక్ ఓ అరుదైన రికార్డును ఖాతాలో వేసుకున్నాడు.

టీ20ల్లో లక్ష్య ఛేదనలో మొదటి బంతికే సిక్స్ కొట్టిన తొలి భారత బ్యాటర్గా అభిషేక్ శర్మ అరుదైన ఘనత ఖాతాలో వేసుకున్నాడు. యూఏఈ బౌలర్ హైదర్ అలీ వేసిన తొలి బంతినే సిక్సా మలిచి ఈ ఫీట్ అందుకున్నాడు. 2021కి ఇంగ్లండ్పై రోహిత్ శర్మ, 2024లో జింబాబ్వేపై యశస్వి జైస్వాల్, 2025లో ఇంగ్లండ్పై సంజు శాంసన్ తొలి బంతినే సిక్సా మలిచినా.. వీరంతా భారత్ తొలుత బ్యాటింగ్ చేసినప్పుడు కొట్టారు.

మొదటి బంతికే సిక్స్ కొట్టిన భారత బ్యాట్స్మెన్ లిస్ట్:

రోహిత్ శర్మ vs ఆదిల్ రషీద్, అహ్మదాబాద్, 2021
యశస్వి జైస్వాల్ vs సికందర్ రజా, హరారే, 2024
సంజు శాంసన్ vs జోఫ్రా ఆర్చర్, ముంబై, 2025
అభిషేక్ శర్మ vs యుఏఈ, దుబాయ్, 2025

# భారత్-పాక్ మ్యాచ్ పిటిషన్ విచారణకు అంత తొందరెందుకు?

## మ్యాచు రద్దు చేయాలంటూ పిటిషన్
## విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక కామెంట్స్



ఆసియా కప్లో భాగంగా నిర్వహించనున్న భారత్-పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ను రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్పై గురువారం సుప్రీంకోర్టు కీలక కామెంట్స్ చేసింది. ఈ పిటిషన్ను అత్యవసరంగా విచారించడానికి నిరాకరించింది. అత్యవసరంగా విచారించాలని కోరుతూ ఓ న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్ను జస్టిస్ జె.కె.మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్లతో కూడిన ధర్మాసనం విచారించింది.

ఈ సందర్భంగా పిటిషనర్ను ఉద్దేశించి ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. " ఈ పిటిషన్లో అంత అత్యవసరం ఏముంది? ఇది ఒక మ్యాచ్ మాత్రమే. దానిని జరగనివ్వండి. అయినా మ్యాచ్ ఈ ఆదివారం ఉంది. దానికి మేము ఏం చేయగలం?" అని పిటిషనర్ను ప్రశ్నించింది.

2025 ఆసియా కప్లో భాగంగా భారత్- పాక్ దేశాలు సెప్టెంబర్ 14న దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో ఊర్వశి జైన్ నేతృత్వంలోని నలుగురు లా విద్యార్థులు ఈ పిటిషన్ను దాఖలు చేశారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్తో భారత్- పాక్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. దీంతో భారత్- పాకిస్థాన్ మధ్య క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జాతీయ గౌరవానికి, ప్రజల భావోద్వేగాలకు విరుద్ధమని పిటిషనర్లు వాదించారు.

**పిటిషనర్ల వాదన**

దేశాల మధ్య జరిగే క్రికెట్ స్నేహం, ఐకమత్యాన్ని సూచిస్తాయని, కానీ పహల్గాం ఉగ్రదాడిలో ఎంతో మంది పర్యటకులు మరణించారని పిటిషన్లో పేర్కొన్నారు. ఆ తర్వాత భారత సైనికులు ఆపరేషన్ సిందూర్ చేపట్టారని, దేశం కోసం వారు తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. ఇలాంటి సందర్భంలో పాక్తో క్రికెట్ ఆడడం సరికాదన్నారు. ఇది ఉగ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాల మనోభావాలను దెబ్బతీస్తుందని తెలిపారు. దేశ గౌరవం, పౌరుల భద్రత వినోదం కంటే ముందుంటుందని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య జరిగే క్రికెట్ మ్యాచ్ జాతీయ ప్రయోజనాలకు, సాయుధ దళాలకు, దేశ నైతికతకు హానికరమని పిటిషన్లో పేర్కొన్నారు.

**జాతీయ క్రీడా పాలన చట్టం 2025 అమలు చేయాలి**

భారత్- పాక్ మ్యాచ్ రద్దు చేయాలని కోరడంతో పాటు, యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖను జాతీయ క్రీడా పాలన చట్టం 2025 అమలు చేయాలని పిటిషనర్లు కోరారు. భారత క్రికెట్ బోర్డును క్రీడా మంత్రిత్వ శాఖ పరిధిలోకి తీసుకురావాలని కోరారు. 'బీసీసీఐని యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ పరిధిలోకి తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైంది. జాతీయ క్రీడా పాలన చట్టం 2025 అమల్లోకి వచ్చిన తర్వాత బీసీసీఐ జాతీయ క్రీడా బోర్డు పరిధిలోకి రావాల్సి ఉంటుంది' అని ఊర్వశి జైన్ నేతృత్వంలోని పిటిషనర్లు పేర్కొన్నారు.

**భారత్ ఘన విజయం!**

కాగా బుధవారం దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్లో భారత్, యూఏఈ(ఆతిథ్య యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్)ను తొమ్మిది వికెట్ల తేడాతో ఓడించింది. ప్రత్యర్థి నిర్దేశించిన 58 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని 4.3 ఓవర్లలోనే ఛేదించింది. ఈ మ్యాచ్లో అభిషేక్ శర్మ, శుభ్మన్ గిల్ అద్భుత ప్రదర్శన చూపించారు.




# అమ్ముడుపోని భారత్ X పాక్ మ్యాచ్ టికెట్లు




భారత్- పాకిస్థాన్ మ్యాచ్ అంటేనే హై వోల్టేజ్ ఫైట్లాగా చూస్తారు. ముఖ్యంగా క్రికెట్లో అయితే చెప్పనక్కర్లేదు. ఈ దాయాదుల పోరును స్టేడియంలోని వెళ్లి లైవ్లో మ్యాచ్ చూడాలని క్రికెట్ లవర్స్ ఆశిస్తుంటారు. అందుకే టికెట్ సేల్ రిలీజ్ చేసిననిమిషాల్లోనే సోల్డ్ఔట్ అయిపోతాయి. హాట్ కేకుల్లా టికెట్లు సేల్ అవుతాయి. కానీ ఆసియా కప్లో మరో నాలుగు రోజుల్లో జరగనున్న భారత్- పాక్ మ్యాచ్కు మాత్రం వింత పరిస్థితి ఎదురవుతుంది. ఈ మ్యాచ్కు నాలుగు రోజులే ఉన్నప్పటికీ టికెట్లు పూర్తిగా అమ్ముడుపోలేదు.

**ప్యాకేజ్ సిస్టమ్తో :** ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్లో ఈనెల 14న పాకిస్థాన్తో భారత్ తలపడనుంది. ఈ మ్యాచ్కు దుబాయ్ వేదిక కానుంది. అయితే ఈ మ్యాచ్కు సంబంధించి టికెట్లు ఇటీవల రిలీజ్ అయ్యాయి. ఇండోపాక్ మ్యాచ్ అనగానే ఎప్పుడైనా టికెట్లు సేల్ అయ్యేవి, కానీ ఇప్పుడు అమ్ముడుకాకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సగానికి పైగా టికెట్లు ఇంకా అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఈసారి టికెట్లను కొత్త సిస్టమ్ ప్యాకేజీ సిస్టమ్ను తీసుకువచ్చింది. ఇది అభిమానులను నిరాశకు గురిచేస్తుంది.

**ప్రీమియం ధరలు :** అయితే ప్యాకేజీ సిస్టమ్లో సింగిల్ మ్యాచ్కు టికెట్ కొనుగోలు చేసే ఛాన్స్ లేదు. భారత్- పాక్ మ్యాచ్తో సహా ఇతర గ్రూప్ స్టేజ్ మ్యాచ్లను కలిపి ప్యాకేజీగా అమ్ముతున్నారు. ఈ ధరలు చూస్తే ప్రేక్షకులకు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ప్రీమియం ధరలు ఆడియెన్స్ను భయపెడుతున్నాయి. విఐపి సూట్స్ వంటి టాప్ క్లాస్ ప్యాకేజీలో రెండు టికెట్లకు రూ. 2,57,815 ఖర్చవుతుంది. ఇందులో ప్రీమియం రేంజ్ సీటింగ్ సెటప్, అన్లిమిటెడ్ ఫుడ్ అండ్ డ్రింక్, పార్కింగ్, వీఐపీ లాంజ్ యాక్సెస్ వంటివి మరెన్నో సౌకర్యాలు ఉన్నాయి. ఇక రాయల్ బాక్స్ ధర రూ. 2,30,700 కాగా, స్కై బాక్స్ ఈస్ట్ ఇద్దరికి రూ. 1,67,851. ఇవేకాకుండా మీడియం రేంజ్ టిక్కెట్లు కూడా భారీ ధరతో అమ్ముతున్నారు. ప్లాటినం సీట్లు రూ. 75,659, గ్రాండ్ లాంజ్ రూ. 41,153, పెవిలియన్ వెస్ట్ రూ. 28,174గా ఉన్నాయి. ఇక అత్యంత చౌకగా ఉండే జనరల్ ఈస్ట్ టికెట్లు కూడా దాదాపు రూ. 10,000గా ఉన్నాయి.

**నో రోహిత్, కోహ్లీ! :** సాధారణంగా గత ఒకటిన్నర దశాబ్దంగా క్రికెట్లో పాక్తో మ్యాచ్ అంటే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మే గుర్తొచ్చేవారు. ఈ ఇద్దరూ గతంలోనే అనేక కీలక ఇన్నింగ్స్ ఆడారు. అయితే ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్లో జరుగుతుండడంతో రోహిత్, విరాట్ దూరం అయ్యారు. దీంతో మ్యాచ్కు బజ్ తగ్గిందనే వాదనలు ఉన్నాయి. కాగా, ఇప్పటికే టీ20, టెస్టులకు గుడ్ బై చెప్పేసిన రో-కో ప్రస్తుతం వన్డేల్లోనే ఆడుతున్నారు.

# తల్లిదండ్రులైన వరుణ్, లావణ్య



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తండ్రి అయ్యారు. లావణ్య త్రిపాఠి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ శుభ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి ఆసుపత్రికి వెళ్లి వరుణ్, లావణ్యలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రత్యేక సందర్భంలో మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశారు. కొణిదెల కుటుంబంలో పుట్టిన చిన్నారి బాబుకు హృదయపూర్వక స్వాగతం. తల్లిదండ్రులుగా మారిన వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠిలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. తాతయ్య, అమ్మమ్మలుగా ప్రమోషన్ పొందిన నాగబాబు, పద్మజలకు శుభాకాంక్షలు. బాబుకు సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఆశీర్వాదాలు కావాలని, ఎల్లప్పుడూ మీ ప్రేమ, దీవెనలు వుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.

# 'ఓజీ' నుండి 'ఓమి ట్రాన్స్'

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కానుకగా 'ఓజీ' చిత్రం నుండి విడుదలైన 'ఓమి' గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా 'ఓజీ' చిత్ర బృందం, 'ఓమి ట్రాన్స్' యొక్క పూర్తి వెర్షన్‌ను విడుదల చేసింది. 'ఓజీ', 'ఓమి'ల ముఖాముఖి పోరుని సూచించేలా ఈ గీతముంది. ఓజాస్ గంభీరగా పవన్ కళ్యాణ్, ఓమిగా ఇమ్రాన్ హష్మి మధ్య భీకర పోరాటం అద్భుతంగా ఉంటుంది.

ఉరుములు, మెరుపులను తలపించే బీట్స్ తో సంగీత సంచలనం తమన్ ఎస్ స్వరపరిచిన 'ఓమి ట్రాన్స్' ఎంతో శక్తివంతంగా ఉండి, నిజంగానే శ్రోతలను ట్రాన్స్ లోకి తీసుకొని వెళ్తుంది. ఇటీవల విడుదలైన గ్లింప్స్‌కి సంచలనస్పందన రాగా, తాజాగా విడుదలైన ఈ గీతం అగ్నికి ఆజ్యం పోస్తున్నట్టుగా సినిమాపై అంచనాలను, అభిమానుల ఉత్సాహాన్ని రెట్టింపు చేసేలా ఉంది.

'ఓజీ' చిత్రం నుండి ఇప్పటిదాకా విడుదలైన ప్రతి పోస్టర్, ప్రతి గ్లింప్స్ సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించాయి. ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. పవన్ కళ్యాణ్ అభిమానులు మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా 'ఓజీ' కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారు. సామాన్య ప్రేక్షకులతో పాటు, సినీ పరిశ్రమలోని ప్రముఖులు కూడా ఇక ఈ చిత్రానికి ఎటువంటి ప్రచారం అవసరం లేదని అంటున్నారంటే.. 'ఓజీ'పై ఏ స్థాయి అంచనాలు నెలకొన్నాయో అర్థం చేసుకోవచ్చు. అభిమానుల నుండి వాణిజ్య విశ్లేషకుల వరకు, అందరూ 'ఓజీ' చిత్రాన్ని 2025లో ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారతీయ చిత్రాలలో ఒకటి అని అభివర్ణిస్తున్నారు.

దర్శకుడు సుజీత్ ఈ చిత్రాన్ని ఒక సినిమాటిక్ తుఫానుగా రూపొందిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.



పవన్ కళ్యాణ్ గంభీరగా గర్జించనున్న 'ఓజీ' చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రియాంక అరుళ్ మోహన్, అర్జున్ దాస్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి వంటి అద్భుతమైన తారాగణం ఉన్నారు.

# దుల్కర్ సల్మాన్‌తో పూజా హెగ్డే

వర్సటైల్ స్టార్ దుల్కర్ సల్మాన్ 41వ చిత్రం డిక్యూ41 ప్రస్తుతం ప్రొడక్షన్ ప్రారంభ దశలో ఉంది. ఈ చిత్రంతో రవి నెలకుదిటి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఇది వారి నిర్మాణంలో వస్తున్న 10వ చిత్రం. షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. గ్రేట్ హ్యూమన్ డ్రామాతో ప్రేమకథగా రూపొందుతున్న ఈ చిత్రం ఎమోషనల్ గా అద్భుతమైన



ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుంది. దుల్కర్ సల్మాన్ సరసన హీరోయిన్ గా మెస్మరైజింగ్ బ్యూటీ పూజా హెగ్డేను మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, పూజ షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు చూపించే స్పెషల్ వీడియోను రిలీజ్ చేశారు. ఈ వీడియోలో పూజ స్కూటీ నడుపుతూ, దుల్కర్ వెనుక కూర్చుని, వారి మ్యాజికల్ కెమిస్ట్రీని ప్రజెంట్ చేసే సన్నివేశం ఆకట్టుకుంది. ఈ చిత్రం దుల్కర్ సల్మాన్, పూజా హెగ్డే ఫస్ట్ కొలాబరేషన్ ని సూచిస్తుంది. దర్శకుడు రవి నెలకుదిటి ఒక హార్ట్ వార్మింగ్మ యూనిక్ ప్రేమకథను రెడీ చేశారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తోంది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ అనయ్ ఓం గోస్వామి డీవోపీ, జివి ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్. గ్రాండ్ పాన్-ఇండియా మూవీగా రెడీ అవుతున్న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళంలో థియేటర్లలోకి రానుంది.

# సెప్టెంబర్ 19న 'టన్నెల్' టీం..



మెగా జంట వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి బుధవారం (సెప్టెంబర్ 10) పండంటి బిడ్డకు జన్మను ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మెగా ఫ్యామిలీ, మెగా ఫ్యాన్స్ అంతా కూడా సంతోషంలో మునిగి తేలుతున్నారు. అభిమానులు, శ్రేయోభిలాషుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతుండగా.. ఈక్రమంలో లావణ్య త్రిపాఠి నటించిన 'టన్నెల్' టీం స్పెషల్ విషెస్‌ను అందించింది. తల్లిదండ్రులుగా ప్రమోట్ అయిన వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠిలకు 'టన్నెల్' మేకర్స్ కంగ్రాట్స్ తెలిపారు. రవీంద్ర మాధవ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అథర్వ మురళి, లావణ్య త్రిపాఠి జంటగా నటించారు. సెప్టెంబర్ 12న విడుదల కావాల్సి ఉండగా.. ప్రస్తుతం ఓ వారం వాయిదా వేశారు. అలా ఈ మూవీని సెప్టెంబర్ 19న గ్రాండ్‌గా థియేటర్లోకి తీసుకు వచ్చేందుకు నిర్మాత సన్నాహాలు చేస్తున్నారు. 'టన్నెల్' ఓ యాక్షన్-థ్రిల్లర్ మూవీ అని టీజర్, ట్రైలర్ చూస్తే అర్థం అవుతుంది. అడ్రినల్ రష్ ఇచ్చేలా, ఉత్కంఠ రేకెత్తించేలా సస్పెన్స్, థ్రిల్లింగ్ మూమెంట్స్ ఉన్నాయని తెలుస్తోంది. మరీ ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు అందరినీ సర్ ప్రైజ్ చేసేలా ఉన్నాయి. క్రైమ్‌లు చేస్తున్న సైకోని పోలీస్ ఆఫీసర్ ఎలా పట్టుకున్నాడు? అనే పాయింట్‌తో 'టన్నెల్' రాబోతోంది. 'టన్నెల్' టీజర్, ట్రైలర్ ఇప్పటికే ప్రేక్షకుల్లో అంచనాల్ని పెంచేశాయి. లచ్చురామ్ ప్రొడక్షన్స్ మీద 'టన్నెల్' మూవీని తెలుగులో రాజు నాయక్ గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు.

# 'తెలుసు కదా' స్టైలిష్ లవ్ డ్రామా టీజర్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'తెలుసు కదా' అక్టోబర్ 17న విడుదలకు సిద్ధమవుతోంది. ప్రముఖ స్టైలిస్ట్-ఫిల్మ్ మేకర్ నీరజ కోన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిం చిన ఈ చిత్రం దాని ప్రోమోలతో చాలా బజ్ క్రియేట్ చేసింది. ఫస్ట్ సింగిల్ మల్లికా గంధ మ్యూజిక్ చార్టులలో అగ్రస్థానంలో ఉంది. ఇప్పుడు మేకర్స్ సినిమా టీజర్‌ను రిలీజ్ చేశారు. టీజర్ ఒక ట్రైయాంగిల్ ప్రేమకథను అద్భుతంగా ప్రజెంట్ చేసింది. సిద్ధు పాత్ర రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి పాత్రలతో కాంప్లెక్స్ రిలేషన్ ఆసక్తికరంగా వుంది. "లవ్ యు2" అనే ట్యాగ్‌లైన్ మరింత క్యూరియాసిటీని పెంచింది. హ్యాపీ నెస్, లవ్, కాన్ఫ్లిక్ట్, ఎమోషనల్ మూమెంట్స్ తో టీజర్ అదిరిపోయింది. నీరజ కోన నెరటివ్ ని చాలా మెచ్యూర్ గా ప్రజెంట్ చేశారు. ఫన్, డ్రామా అద్భుతంగా వర్క్ అవుట్ అయ్యాయి. సిద్ధు జొన్నల గడ్డ డిజే టిల్లు పాత్రకు భిన్నంగా న్యూ ఛార్మింగ్ అవతార్‌లో కనిపించారు. చాలా స్టైలిష్‌గా ఆకట్టు కున్నారు. ఇద్దరు హీరోయిన్స్ తో కెమిస్ట్రీ చాలా కొత్తగా వుంది. రాశి ఖన్నా ట్రెడిషినల్ మోడరన్ లుక్స్‌లో కనిపిస్తుంది. శ్రీనిధి శెట్టి పాత్ర కూడా కట్టిపడేసింది. ఇద్దరూ సిద్ధుతో లవ్ మూమెంట్స్ షేర్ చేసుకున్నారు. సిద్ధు ఫ్రెండ్ గా వైవా హర్ష తనదైన హ్యూమర్ తో ఆకట్టుకున్నాడు, టీజర్ లో విజువల్స్ అద్భుతంగా వున్నాయి. జ్ఞాన శేఖర్ వర్సెస్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ కాపర్ ఫుల్‌గా వుంది. ఎస్ థమన్ మ్యూజిక్ న్యూ ఏజ్ లవ్ స్టోరీ మూడ్ ని సెట్ చేసింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణ విలువలు ఉన్నంతగా వున్నాయి.



# 'కిష్కింధపురి'కీ దద్దరిల్లిపోయే ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుంది- బెల్లంకొండ సాయి శ్రీనివాస్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ 'కిష్కింధపురి'. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఇప్పటికే



విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. డైరెక్టర్ అనిల్ రావిపూడి, బుచ్చిబాబు సాన, నిర్మాత సుస్మిత కొణిదెల ముఖ్య అతిథులు హాజరైన ఈ ప్రీరిలీజ్ వేడుకచాలా గ్రాండ్ గా జరిగింది. హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇక్కడికి విచ్చేసిన ప్రేక్షకులకు, మీడియాకు, నన్ను, సినిమాను ప్రేమించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. ఈ వేడుకకు అతిథులుగా వచ్చిన అనిల్ రావూడి గారికి బుచ్చిబాబు గారికి సుస్మిత గారికి ధన్యవాదాలు. వారు మా సినిమాని సపోర్ట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ తెలుగు ఆడియన్స్ కి ఒక కొత్త ఎక్స్పీరియన్స్ ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ సినిమాని చాలా హార్డ్ వర్క్ చేసి చేసాం. 'కిష్కింధపురి సెప్టెంబర్ 12న మీ ముందుకు వస్తోంది. భయపెట్టడం కూడా ఒక ఆర్ట్. ఈ సినిమాతో ఆడియన్స్ ని భయపెడతాం. ఆడియన్స్ కు ఒక మంచి విజువల్, సౌండ్ ఎక్స్పీరియన్స్ తో పాటు ఒక మంచి కథ చూశామనే శాటిస్ఫాక్షన్ ఉంటుంది.

# యాక్షన్ అడ్వెంచర్, ఫాంటసీ, ఎమోషన్, డివోషన్ మూవీ 'మిరాయ్'

సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా విజువల్ వండర్ 'మిరాయ్'. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. రితికా నాయక్ హీరోయిన్‌గా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా హీరో తేజ సజ్జా విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**హనుమాన్ కి ఇప్పటికి మీలో వచ్చిన మార్పు ఏమిటి?**

మార్పు ఏమీ లేదండి. సినిమాకి పడే కష్టంలో ఎలాంటి తేడా లేదు. ఇంతకుముందు ఎలాగైతే కొత్తరకం సినిమాలు చేయాలని అనుకున్నానో



ఇప్పుడు కూడా ఆ ప్రయత్నంలోనే ఉన్నాను. హనుమాన్ కి ఎంత ఎఫర్ట్ పెట్టానో దాని కంటే ఎక్కువ మిరాయ్ కి పెట్టాను.

**హనుమాన్ తర్వాత వస్తున్న మిరాయ్ విషయంలో ఒత్తిడి ఉందా?**

ఎలాంటి ఒత్తిడి లేదండి. నిజానికి హనుమాన్ విషయంలోనే చాలా ఒత్తిడి వుండేది. నేను సక్సెస్ ని ఆపాదించుకోను. ఒక సినిమాకి మించి ఇంకో సినిమా చేయాలనే అంచనాలు ఏమీ ఉండవు. ఏ సినిమాకి ఆ సినిమానే ప్రత్యేకము. ఒక సినిమాకి 100% ఎఫర్ట్ పెడుతున్నానా లేదా చూసుకుంటాను. ఒక్క గొప్ప వర్క్ చేయాలనే ఒత్తిడి తప్పితే హనుమాన్ వల్ల వచ్చిన ఒత్తిడి ఏమీ లేదు.

**హనుమాన్ కి గొప్ప విజయం వచ్చింది కదా.. ఆ సినిమా ఫలితాన్ని చూసి ఇందులో ఏమైనా మార్పులు చేశారా?**

లేదండి. ముందు ఈ సినిమాని ఏ స్కేల్లో అనుకున్నామో ఆ స్కేల్ లోనే తీశాం. పాన్ ఇండియన్ అని స్క్రిప్ట్ లో మార్పులు చేసేద్దాం అని ఆలోచన ఎప్పుడూ లేదు. నా మెయిన్ గ్రౌండ్ తెలుగు ఆడియన్స్. మనకోసం తీసిన సినిమా ఇది. ఇతర భాషల్లో ఆడితే ఆనందం. నేను మాత్రం తెలుగు ప్రేక్షకుల కోసమే సినిమాలు చేస్తాను.

**మిరాయ్‌లో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఒక మామూలు కుర్రాడు తన ధర్మాన్ని తెలుసుకొని, తనకి యోధులు కి ఉన్న అనుబంధాన్ని తెలుసుకుని, ఒక పెద్ద ఆపదని ఆపడానికి తను ఎంత దూరం వెళ్తాడు? తన తల్లి ఆశయం కోసం ఎంత దూరం వెళ్తాడు? ఇతిహాసాల్లో ఉన్న సమాధానం కోసం జర్నీ చేసే క్యారెక్టర్ లో కనిపిస్తాను.

**ఇందులో ఛాలెంజింగ్ అనిపించిన యాక్షన్ బ్లాక్ ఏమిటి?**

మొత్తం దాదాపు 9 యాక్షన్ బ్లాక్ ఉన్నాయి. ప్రతి యాక్షన్ సీక్వెన్స్ దేనికదే చాలెంజ్. ఎన్ని రిస్కులు ఛాలెంజ్లో తీసుకున్న సరే.. ఆడియన్స్ రిలీజ్ రోజు ఎంత థ్రిల్ అవుతారు...అదొక్కటే గుర్తొస్తుంటుంది.

**శ్రీయ, జగపతిబాబు గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

శ్రియ జగపతిబాబుతో నేను చిన్నప్పుడు కలిసి నటించాను. వాళ్ళందరితో మళ్ళీ ఇప్పుడు కలిసి పని చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. జగపతి బాబు జయరాం చాలా పెద్ద నటులు. మళ్ళీ ఇప్పుడు కొత్తగా ప్రూవ్ చేసుకోవడానికి ఏమీ లేదు. అయినప్పటికీ ఈ సినిమా మీద పాషన్ తో చాలా బిజీగా ఉన్నప్పటికీ మేమంతా కష్టపడుతుంటే వాళ్ళు అంత కష్టపడ్డారు.

# 'చాయ్ వాలా' నుంచి తొలి పాట 'సఖిరే..' విడుదల

వైవిధ్యమైన సినిమాలతో తనదైన గుర్తింపు సంపాదించుకున్న యంగ్, ప్రామిసింగ్ యాక్టర్ శివ కందుకూరి హీరోగా 'చాయ్ వాలా' అనే చిత్రాన్ని హర్షిక ప్రొడక్షన్స్ బ్యానర్ మీద రాధా విజయలక్ష్మి, వెంకట్ ఆర్. పాపుడిప్పు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రమోద్ హర్ష రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ లుక్, టీజర్‌లకు ప్రేక్షకుల నుంచి అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో మేకర్స్ గురువారం రోజున తొలి పాటను విడుదల చేశారు. 'సఖిరే..' అంటూ సాగే ఈ మెలోడీ సాంగ్ హృదయాలను హత్తుకుంటోంది. క్యాచీ ట్యూన్‌తో మ్యూజిక్ డైరెక్టర్ ప్రశాంత్ ఆర్.విహారి ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. సురేష్ బనిశెట్టి రాసిన ఈ పాటను కపిల్ కపిలన్ పాడారు. ప్రేయసిపై గుండెలనిండా స్వచ్ఛమైన ప్రేమను నింపుకున్న హీరో తన భావాలను అందంగా ఈ పాట రూపంలో వ్యక్తం చేస్తున్నారు.

హీరో శివ కందుకూరి స్టన్నింగ్ లుక్స్‌తో ఆకట్టుకుంటున్నారు. హీరోయిన్ తేజు అశ్విని బ్యూటీతో చూపులు తిప్పుకోనీయటం లేదు. ఈ మెలోడీలో రొమాంటిక్ మూమెంట్స్ విజువల్ ట్రీట్‌లా ఉంది. పాట అందరూ పాడుకునేలా ఉంది. కపిల్ కపిలన్ గొంతు నుంచి వచ్చిన ఈ పాట మరింత మాధుర్యంగా అనిపిస్తోంది. ప్రేమించేవాళ్లకు, మ్యూజిక్ లవర్స్‌కు ఈ పాట బాగా కనెక్ట్ అవుతుంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044